VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

704904

సంపుటి 26 సంచిక 212 | విజయవాడ 27—11—76 శనివారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9_20	9_80
మూడు నెలలు	27_60	29_40
ఆరు నెలలు	55_20	58_80
సంవత్సరం	110_40	117_60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

కళ్లకు రక్షణకలిగించి అందమును ఇనుమడింపజేయును
దర్బారు కాటుక [రిజిష్టర్డు]
దర్బారు కాటుక, తిలకం
తయారు చేయువారు :
రాంబీర్ & కంపెనీ, బొంబాయి-4.
ఏజెంట్లు: శ్రీ వెంకటేశ్వర ట్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ-1. ఫోన్:71462.

హెలికాప్టర్లద్వారా రైలు ప్రయాణీకులకు ఆహారం

వెంకటగిరి స్టేషన్‌లో నిలిచిపోయిన మెయిల్: నెల్లూరువరకు రైళ్ళు

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, నవంబరు 26

తుపాను కారణంగా "వెంకటగిరి" స్టేషనులో నిలిచిపోయిన మెయిల్‌లోవున్న ప్రయాణీకులకు హెలికాప్టర్ల ద్వారా ఆహారం సరఫరా చేస్తున్నట్లు యిక్కడికు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

దక్షిణ రైల్వేలో గూడూరు - మద్రాసు స్టేషన్ల మధ్యవున్న వెంకటగిరివద్ద విజయవాడనుండి ఈనెల 24 వ తేదీ రాత్రి బయలుదేరి వెళ్ళిన మెయిల్ ఆగిపోయింది.

ప్రయాణీకులకు ఆహారం సరఫరా చేయుటానికి రైల్వే అధికారులు విశ్వప్రయత్నం చేస్తున్నారు.

నెల్లూరువరకు రైళ్ళు

విజయవాడ నుండి నెల్లూరువరకు నేటి ఉదయం 11 గంటలకు ఒక ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు బయలుదేరి వెళ్ళింది.

బిట్రగుంట వరకు పాసెంజరు రైలును నడపటానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు.

రైళ్ళు రద్దు

మద్రాసునుండి విజయవాడపై బయలుదేరవలసిన అన్ని ఎక్స్‌ప్రెస్, పాసెంజర్ రైళ్ళను రద్దుచేశారు.

ఢిల్లీనుండి వస్తున్న ఎక్స్‌ప్రెస్ రైళ్ళను కాజీపేట నుండి సికింద్రాబాద్, వాడి-రాయచూర్‌ల మీదుగా మద్రాసుకునడిపిస్తున్నారు. దీనివలన 16 గంటలపాటు అదనంగా ప్రయాణించవలసివున్నది.

18 గంటలపాటు రైలులో

నిన్న ఉదయం గం. 6.30కు ఒంగోలు చేరిన తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌ను నేటి ఉదయం రెండు గంటలకు విజయవాడకు తీసుకువచ్చారు.

విజయవాడనుండి సికింద్రాబాద్, వాల్తేర్ వెళ్ళే రైళ్ళు యథావిధిగా వున్నాయి.

మద్రాసులో పొడి వాతావరణం

మద్రాసు, నవంబరు 26

గత రెండు రోజుల నుంచి కుంభవృష్టితో అవస్థలుపడిన మద్రాసు పౌరులు నేడు కాస్త ఊపిరి పీల్చుకున్నారు.

నేడు నగరంలోనూ, చుట్టుప్రక్కల బాగా ఎండకాసింది. ఆకాశంలో మబ్బులేవు.

తుపాను మూలంగా నిరాశ్రయులైన రెండు లక్షలమందికి పునరావాస కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. రైలు, విమాన యానాలను మెల్లగా పునరుద్ధరిస్తున్నారు.

సిటీ బస్సు రాక పోకలు మాత్రం ఇంకా పూర్తిగా పునరుద్ధరించబడలేదు.

నగరంలో అనేక చోట్ల రోడ్లు ఇంకా జలమయమై ఉన్నాయి. అడయార్, కూమ్ నదులు పొంగి ప్రవహిస్తున్నాయి,

మద్రాసులో మృతుల సంఖ్య 10 కి పెరుగుదల

గత 30 గంటల్లో మద్రాసు నగరం, దాని శివార్లలో భారీ వర్షాలు, వరదల మూలకంగా మృతి చెందినవారి సంఖ్య 10 కి పెరిగింది.

5 గురు వ్యక్తులు విద్యుద్ఘాతంవల్ల మరో 4 గురు గోడకూలి మృతిచెందగా, ఒక వృద్ధుడు గాల్పులకు తట్టుకోలేక మృతిచెందినట్లు పోలీసువర్గాలు తెలిపాయి.

జి. టి; జనతా రద్దు

బొంబాయి, నవంబరు 26

బొంబాయి వి. టి. - మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ - 13 ను నేడు రద్దు చేశారు.

మద్రాసువద్ద అనేకచోట్ల రైలుమార్గం నీటిలో పూర్తిగా మునిగి పోయినందువల్ల మధ్య రైల్వేమండలి అధికారులు పై చర్య తీసుకున్నారు.

ఢిల్లీనుండి నేడు, రేపు మద్రాసుకు బయలుదేర వలసిన జి. టి ఎక్స్‌ప్రెస్, తమిళనాడు ఎక్స్‌ప్రెస్ రైళ్ళను కూడా రద్దు చేశారు.

నెల్లూరు వద్ద వాయుగుండం

మద్రాసు, నవంబరు 26

నేటి ఉదయం 8-30 నిమిషాల ప్రాంతంలో నెల్లూరు పట్టణానికి ఈశాన్యంగా 60 కిలోమీటర్ల దూరంలో బంగాళాఖాతంలో వాయుగుండం కేంద్రీకృతమైవున్నదని వాతావరణ పరిశోధన కేంద్రం అధికారులు తెలిపారు. అది మెల్లగా వాయవ్య దిశగాపయనించవచ్చునని ప్రకటనలో వెల్లడించారు.

నెల్లూరుజిల్లాకు మంత్రి వెంకటరెడ్డి పయనం నేడే

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబర్ 26

నెల్లూరుజిల్లాలో గత రెండు రోజులుగా, తుపానువల్ల ఏర్పడిన పరిస్థితిని సమీక్షించేందుకు, బాధితులకు సహాయపడడానికి చిన్నతరహా నీటిపారుదలశాఖమంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి రేపు నెల్లూరు బయలుదేరి వెళుతున్నారు.

నెల్లూరుజిల్లాలో మంత్రి మూడు, నాలుగు రోజులపాటు పర్యటిస్తారు.

గత అర్ధరాత్రి నుండి ఈదురుగాలి, తుపాను ప్రమాదం తగ్గిపోయినట్లు నేడిక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తూంది.

జిల్లాలోని పలు ప్రాంతాలతో తెగిపోయిన ప్రసార సంబంధాలు యింకా పూర్తిగా పనిచేయడం ప్రారంభించలేదు. కుంటలు, చెరువులకు గండ్లుపడి నష్టపోయిన వార్తలు మాత్రం ఇంకాలేవు.

తుపానువల్ల బాగా నష్టపడిన గూడూరు ప్రాంతానికి జిల్లా కలెక్టర్, అధికారులు వెళ్ళి పరిశీలిస్తున్నట్లు సమాచారం అందింది.

ఇక్కడి వాతావరణ పరిశోధనశాలవారి అంచనా ప్రకారం వచ్చే 24 గంటల్లో కోస్తా ప్రాంతం ప్రత్యేకంగా కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీవర్షం పడే అవకాశం వున్నట్లు తెలియచేశారు.

వర్షం సన్నగిల్లినందున నెల్లూరు పట్టణంలో పౌర జీవితం యథాతథంగా ఇప్పుడు ప్రారంభమౌతున్నదని అందిన సమాచారం వల్ల తెలియ వచ్చింది.

కోస్తాజిల్లాలలో పర్యటిస్తున్న రెవెన్యూ మంత్రి శ్రీ నర్సారెడ్డి పంటల నష్టంపై ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు తెలుస్తూంది.

శ్రీ రెడ్డి రేపు నగరానికి చేరుకొంటారు.

రైలు ప్రయాణీకులకు సహాయంగా సైన్యం తరలింపు

విజయవాడ, నవంబరు 26

వెంకటగిరి వద్దనున్న మెయిల్ లోని ప్రయాణీకులను రక్షించేందుకు హైదరాబాద్‌నుండి సైన్యం బయలుదేరి వెళ్ళింది. ప్రయాణీకులను తీసుకువెళ్ళేందుకు వీలుగా పడవలను తీసుకువెళ్ళింది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక హెలికాప్టరును కూడా పంపుతున్నది.

గూడూరు స్థానిక అధికారులు ఆహార పొట్లాలను సరఫరా చేస్తున్నారు.

గూడూరులో నిలిచిపోయిన సర్కార్ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, జమ్మూ-తావి ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులకు గూడూరు సబ్‌-కలెక్టర్ ఆహార పాకెట్లను ఉచితంగా సరఫరా చేస్తున్నారు.

క్రికెట్ టెస్ట్ వాయిదా

మద్రాసు, నవంబర్ 26

భారత్-న్యూజిలాండ్ జట్లమధ్య నేడిక్కడ ప్రారంభం కావాల్సిన మూడవ, చివరి క్రికెట్ టెస్ట్ పోటీ మధ్యాహ్నం 3 గంటల వరకూ ప్రారంభం కాలేదు.

అంపైర్లు 11-30, 1-00, 2 30 3-30 గంటలకు గ్రౌండ్‌ను పరిశీలించి ఉదయం నుండి బాగా ఎండ వున్నప్పటికీ పిచ్, అవుట్ ఫీల్డ్‌లు తేమగా వుండటంతో నేడు ఆట ప్రారంభించరాదని నిర్ణయించారు. ఆట రేపు ప్రారంభంకావచ్చు.

చలన చిత్రాల బహుమతి ప్రదానోత్సవం వాయిదా

విజయవాడ, నవంబరు 26

వాతావరణ పరిస్థితులు సరిగా లేనందున ఈ నెల 28 వ తేదీన ఇక్కడ మునిసిపల్ స్టేడియంలో జరగవలసిన 1975వ సంవత్సర ఉత్తమ చలనచిత్రాల బహుమతిప్రదానోత్సవం వాయిదా పడినట్లు రాష్ట్ర సమాచార కేంద్ర అసిస్టెంట్ డైరెక్టర్ నేడొక ప్రకటనలో తెలియజేశారు. తిరిగి ఉత్సవాలు జరిగే స్థలము, తేదీ తర్వాత ప్రకటించ బడుతుందని, ఆహ్వానితులకు అసౌకర్యం కల్గించినందుకు విచారం వ్యక్తం చేస్తున్నామని ఆయన ఆ ప్రకటనలో తెలియజేశారు.

అన్నపూర్ణ థియేటర్‌లో 28వ తేదీన తలపెట్టిన జీవనజ్యోతి చిత్ర ప్రదర్శనకూడా వాయిదా వేయబడినట్లు ప్రకటన తెలిపింది.

కామన్ మార్కెట్‌చే అనధికార సంస్థ

లండన్, నవంబరు 25

రాయితీల పద్ధతి క్రింద అందచేసే అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో వర్ధమాన దేశాలకు సహకరించేందుకుగాను యూరప్ కామన్ మార్కెట్ త్వరలో ఒక అనధికార సంస్థను ఏర్పాటు చేయవచ్చునని సమాచార్ విలేకరి రాస్తున్నారు.

ఎఫ్. సి. ఐ. కొనుగోలుచేసే ధాన్యానికి నాణ్యత నిబంధన సడలింపు

కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి చేసిందని శ్రీ చొక్కారావు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 26

భారత ఆహారసంస్థ కొనుగోలు చేసే ధాన్యానికి ఈసారి నాణ్యత విషయంలో సడలింపు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

తుపాను వల్ల పెద్ద ఎత్తున ధాన్యం దెబ్బతిన్నందువల్ల ఈ సడలింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ చొక్కారావు వెల్లడించారు.

సచివాలయంలో పత్రికా విలేకరులతో శ్రీ చొక్కారావు మాట్లాడుతూ ఈవిషయాన్ని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాంకు గౌహతిలో వివరించినట్లు తిరిగి రాష్ట్ర ప్రభుత్వం లేఖద్వారా కూడా తెలియచేస్తుందని చెప్పారు.

ఇటీవల సంభవించిన తుపాన్ వల్ల గుంటూరు, నెల్లూరు, కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాలలో పంటలు బాగా దెబ్బతిన్నట్లు వెల్లడించారు. వరి పంట కోతకు వచ్చే సమయంలో తుపాను సంభవించినందున రైతాంగం చాలానష్టపడిందని చెప్పారు.

ధాన్యం నాణ్యత పడిపోయినందువల్ల ఉప్పుడు బియ్యంగా మార్చడానికి రైస్ మిల్లులు ఏర్పాటుచేయాల్సిందిగా ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు ఇద్దరు వ్యక్తులు ముందుకొచ్చినట్లు మంత్రి తెలియచేశారు.

ఉప్పుడు బియ్యంమిల్లులు ఏర్పాటుచేయడానికి ముందుకొచ్చే వ్యక్తులకు బ్యాంకుల ద్వారా ఋణసౌకర్యంతో పాటు, ప్రభుత్వం పూర్తి సహకారాన్ని ఇస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించారు.

అఖిలభారత హరిజన సేవక్ సంఘ సదస్సు

న్యూఢిల్లీ, నవంబరు 26

ఈనెల 27వ తేదీన ఇక్కడ అఖిలభారత హరిజన సేవక్ సంఘ సదస్సు ప్రారంభమవుతుంది.

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సదస్సునుప్రారంభిస్తారు. కేంద్ర హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు ప్రసంగిస్తారు. సదస్సు మూడురోజులపాటు జరుగుతుంది.

సుఖాడియా పర్యటన వ్యవధి తగ్గింపు

మద్రాసు, నవంబరు 26

తమిళనాడు గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాతనపర్యటన వ్యవధినితగ్గించుకుని ఈనెల 28 వ తేదీ నాటికే తిరిగి మద్రాసు చేరుకోబోతున్నారు. మద్రాసులో తుపాను బీభత్సం మూలంగా ఆయన తన పర్యటన కాలాన్ని తగ్గించుకున్నారు.

మొదట అనుకున్న కార్యక్రమం మేరకు ఆయన డిసెంబర్ 2 వ తేదీ వరకు రాజస్థాన్ ఢిల్లీలలో పర్యటించవలసివుంది.

తుపాన్‌వల్ల రాష్ట్రంలో మున్నెన్నడూలేని పరిస్థితి

—ముఖ్యమంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 26

తుపాను వల్ల మున్నెన్నడూ లేనంతగా పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడినట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలియజేశారు.

ఈ సాయంత్రం పత్రికా విలేకరులతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.నిన్న, మొన్నటి తుపాన్ వల్ల చిత్తూరు జిల్లాలో సత్యవేడు, కాళహస్తి, నెల్లూరుజిల్లాలో సూళ్ళూరుపేట ప్రాంతం చాలా దెబ్బతినిపోయినట్లు చెప్పారు.

గతంలో ఎన్నడూ ఇలా వరుసగా తుపాన్ సంభవించలేదని, నెల్లూరు జిల్లాకు తుపాన్ దెబ్బ అధికంగా వున్నట్లు తెలియజేశారు.

రవాణా మార్గాలు దెబ్బతిన్నందున చిత్తూరుజిల్లా కలెక్టర్ రైల్వే ట్రాక్ పైన కాళహస్తిచేరుకున్నట్లు, నెల్లూరుజిల్లాకలెక్టర్ సూళ్ళూరుపేట చేరడానికి రైల్వే ట్రాక్‌పై పయనిస్తున్నట్లు సాయంత్రం ఆరుగంటల వరకు అందిన సమాచారాన్ని ముఖ్యమంత్రి తెలిపారు.

తుపాన్‌వల్ల సంభవించిన పరిస్థితులదృష్ట్యా తాను విజయవాడ ఫిలిం అవార్డు ఉత్సవాలను రద్దు చేసి, కృష్ణా, గుంటూరు జిల్లాల పర్యటనకు బయలు దేరుతున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు.

28 వ తేదీ 29 వ తేదీ మధ్యాహ్నం వరకు కృష్ణాజిల్లాలో 29 వ తేదీసాయంత్రం గుంటూరుజిల్లా బాపట్ల, తెనాలి తాలూకాలలో పర్యటిస్తారు.

కోస్తా సర్కారు జిల్లాల్లో పర్యటిస్తున్న రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి దివి, గుడివాడ, కైకలూరుతాలూకాలనుసందర్శించి రేపు చీరాల, రేపల్లె, తెనాలి తాలూకాలకు వెళ్ళనున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో పరిస్థితులను పరిశీలించడానికి రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ సుబ్రహ్మణ్యం వెళుతున్నట్లు చెప్పారు.

తుపాన్ వల్ల ఏర్పడిన పరిస్థితులను అదుపు కోడానికి వెంటనే సహాయక చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్లందరికీ ఉత్తర్వులు జారీ చేశామని చెప్పారు.

రాయలసీమ ప్రాంతంలో కొద్దిపాటివర్షం పడినట్లు శ్రీ వెంగళరావు వెల్లడించారు.

ఈ రోజు ఉదయం ఎనిమిది గంటల వరకు నెల్లూరులో 22 సెం. మీ. వర్షం పడినట్లు రికార్డు అయింది.

నర్సాపూర్ 17 సెం. మీ. కాకినాడ 15 సెం. మీ., పెద్దాపురం 13 సెం. మీ., నిడదవోలు 12 సెం. మీ., ఏలూరు, భీమవరంలలో 11 సెం. మీ. అమలాపురం, విశాఖపట్నంలలో 13 సెం. మీ. ల వర్షం కురిసింది.

వెంకటగిరి వద్ద నిలిచిపోయిన హౌరా-మద్రాసు రైలు ఈ సాయంత్రం రేణిగుంట మార్గంగా ప్రయాణించటం ప్రారంభమైనట్లు ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలియవచ్చింది.

గత రెండు రోజులుగా వెంకటగిరివద్ద నిలిచిపోయిన ప్యాసింజరు రైల్వేప్రయాణీకులు అందరికీ భోజనం ప్యాకెట్లను అందజేస్తున్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు.

దక్కన్ పెట్రో కెమికల్స్ ఫ్యాక్టరీ శంకుస్థాపన నేడే

ముఖ్యమంత్రి చే

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబర్ 26

ఎనిమిది కోట్ల రూపాయల ఖర్చుతో హైదరాబాద్ సమీపంలోని పటం చెరువు పారిశ్రామిక ప్రాంతంలో నిర్మించనున్న మెస్సర్స్‌దక్కన్ పెట్రోకెమికల్స్‌ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి రేపు శంకుస్థాపన చేస్తారు.

గవర్నర్ శ్రీ భండారీ శంకుస్థాపనఉత్సవానికి అధ్యక్షత వహిస్తారు.

ఏ. పి. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ సహాయంతో 40 ఎకరాలలో ఈ ఫ్యాక్టరీని శ్రీ అంబికా గ్రూప్ ఆఫ్ అహ్మదాబాద్ వారు నిర్మిస్తున్నారు.

చెరకు ధరపై త్రైపాక్షిక సమావేశం వాయిదా

ఈనెల 28 నుండి 30 వ తేదీకి

హైదరాబాద్, నవంబర్ 26

నవంబర్ 28 వ తేదీన సచివాలయంలో జరగవలసిన చక్కెర ఫ్యాక్టరీలప్రతినిధులు, రాష్ట్ర చెరకు వుత్పత్తిదారుల ప్రతినిధులు ప్రభుత్వాధికారుల త్రైపాక్షిక సమావేశం ఈ నెల 30 వ తేదీకి వాయిదా పడినట్లు రాష్ట్ర చెరకు వుత్పత్తిదారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ యం. నారాయణరెడ్డి, శ్రీ భావనాచారి ఒక ప్రకటనలో తెలియ చేశారు.

ఈ సమావేశంలో గత సంవత్సరాల చెరకు ధర, తదితర విషయాలను చర్చించడం జరుగుతుందని వారు తెలిపారు.

(వి. వి.)

పంటలపై పగబట్టిన ప్రకృతి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 26

దక్షిణ కోస్తా ఆంధ్ర జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షాలు పంటలను పూర్తిగా దెబ్బతీస్తున్నాయి.

ఈ వర్షంలో వరి పూర్తిగాదెబ్బతిన్నది. పండిన ధాన్యం ఎంత మేరకు ఉపయోగపడుతుందన్నది అనుమానంగా వున్నది.

మెట్ట పైరులనుకూడా యీ వర్షాలు దెబ్బతీశాయి.

పుగ తోటపై రైతులు ఆశలు వదులుకున్నారు.

విజయవాడలో నిన్న ఉదయం 8 గంటల నుండి నేటి ఉదయం 8 గంటల వరకు 65 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. నేడు కూడా భారీవర్షం పడుతున్నది.

దక్షిణ రైల్వేలో పలుచోట్ల రైలుమార్గానికి గండ్లు

విజయవాడ, నవంబర్ 26

తుపాను మూలకంగా దక్షిణ రైల్వేలోని మద్రాసు-అరక్కోణం, అరక్కోణం - రేణిగుంట, రేణిగుంట-గూడూరు, రాయచూరు, గుంతకల్లు సెక్షన్లలో రైలు మార్గానికి గండ్లుపడి రైళ్ళరాకపోకలకు ఆటంకం ఏర్పడింది.

గూడూరు-మద్రాస్ గూడూరు-రేణిగుంట మధ్య నీరు పట్టాలపైగా ప్రవహిస్తూవుంది.

మద్రాసు నగరంలో ఎగ్మూరు - బీచి స్టేషన్లమధ్య రైలుమార్గంపై నీరు ప్రవహిస్తుండటంవల్ల విద్యుచ్ఛక్తితో నడిచే రైళ్ళు నిలిపి వేశారు.

వేరుశెనగతోసహా అన్ని పంటలకు పెద్ద నష్టం సంభవించింది. కోసిన పంటలు పడవల్లో చేర్చడం జరుగుతుంది. పంట పనికిరానందున వదలివేయడం కూడా జరుగుతూవుంది సముద్రపోటువలన తీర ప్రాంతాలలోని పంటభూములు నీట మునిగి పోయాయి.

పశుగ్రాసం బాగా దెబ్బతిన్నదని చెప్పవచ్చు. పట్టణంలోని విద్యాలయాలు అన్నీ మూసివేశారు. సాయంత్రం 6 గంటలకే దుకాణాలన్నీ కట్టివేశారు. ప్రధాన రోడ్లుతో సహా పల్లపు ప్రాంతాలన్నీ జలమయమైపోయాయి.

మొన్న ఆగిపోయిన విద్యుత్ సరఫరాను ఉదయం పునరుద్ధరించడం జరిగినా, తిరిగి పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

కోస్తాప్రాంతంలో భారీవర్షాలు

మద్రాసు, నవంబరు 26

ఆంధ్ర కోస్తా ప్రాంతంలో గత 24 గంటలలో విస్తారంగా వర్షాలు పడ్డాయని ఇక్కడి వాతావరణ పరిశోధనా కేంద్రం తెలిపింది.

నెల్లూరులో 22 సెంటిమీటర్లు, వాల్తేరులో 20 సె. మీ. కాకినాడలో 15 సె మీ. విశాఖపట్నం విమానాశ్రయంలో 13 సె.మీ. నిడదవోలులో 12 సె. మీ, కళింగపట్నం, మచిలీపట్నంలో 11 సె. మీ. వర్షం పడిందని తెలిపారు.

బందరు ప్రాంతంలో ఎడ తెరిపిలేని వర్షం

గత రాత్రినుండి బందరు పట్టణంలోను పరిసర ప్రాంతాలలోను ఎడతెరపిలేకుండా వర్షాలు పడుతున్నాయి.

మూడు వారాల్లో మూడు సార్లు తుపాను తాకిడికి ఈ ప్రాంతం గురికావడంతో

గుంటూరు జిల్లాలో

కృష్ణా పశ్చిమ డెల్టాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలవల్ల కోతకు సిద్ధంగా వున్న పంటలకు నష్టం వాటిల్లినట్లు గుంటూరులోని జిల్లా అధికారులకు వార్తలు అందాయి.

భారీ వర్షాలకు తోడు పెనుగాలులు కూడా వీచడంతో ఆకు తోటలు, అరటితోటలు రెండవసారి పడిపోయాయి.

ధాన్యం మొలకెత్తడం, గడ్డి కుళ్ళిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

కర్నూలుజిల్లాకు సాయం

కర్నూలు, నవంబరు 26

కరువు ప్రాంతాల సహాయక కార్యక్రమాల క్రింద ఇంతవరకు కర్నూలు జిల్లాలో రు. 25 లక్షలు ఖర్చుపెట్టారు.

నవంబరు నెలఆఖరునాటికి మరో రు. 10 లక్షలు ఖర్చుపెడతారు.

నాగార్జున, కాకతీయ విశ్వవిద్యాలయాల ఆవిర్భావం

-ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి హర్షం

హైదరాబాదు, నవంబరు 26

గత నెలలో ప్రారంభమైన నాగార్జున యూనివర్శిటీ, రేపు ప్రారంభించనున్న కాకతీయ యూనివర్శిటీ ఏర్పాటుపట్ల ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నేడు ఒక తీర్మానంలో హర్షం వెలిబుచ్చింది. తీర్మానంలో యింకా ఇలావుంది :

ఈ యూనివర్శిటీల ఏర్పాటును కమ్యూనిస్టుపార్టీ గత రెండు దశాబ్దాలనుండి డిమాండ్ చేస్తున్నది. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యావసరాలను తీర్చేందుకూ, వివిధ విద్యా విభాగాలు, శాఖల అభివృద్ధికి అవసరమైన ఈ యూనివర్శిటీలు చాలాకాలంగా మన రాష్ట్ర విద్యార్థులు, విద్యావేత్తలు, ప్రజలు జరిపిన పోరాటంవల్ల ఏర్పాటయ్యాయి.

ప్రస్తుతమున్న ఆరు యూనివర్శిటీలతో పాటు ఈ రెండు యూనివర్శిటీలు మన రాష్ట్ర యువకుల సృజనాత్మక శక్తిసామర్థ్యాల మెరుగుదలకూ, తెలుగు ప్రజల భావసమైక్యతాభివృద్ధికి తోడ్పడే శిక్షణా కేంద్రాలుగా విలసిల్లాలి మన రాష్ట్రాభివృద్ధికి అవసరమైన మేధావులు, పరిపాలనకు సంబంధించిన సాంకేతిక వర్గాన్ని తయారుచేయడానికే కాకుండా, అవి యువతరంలో దేశభక్తి, సోషలిజం, సెక్యులరిజం, ప్రజాస్వామ్య భావాలను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి. కాలం చెల్లిన మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడే పోరాట రంగాలుగా మన విద్యా సంస్థలు వుండాలి.

నాగార్జున, కాకతీయ యూనివర్శిటీలు దిన దినాభివృద్ధి చెందాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కోరుకుంటున్నది.

ఉప రాష్ట్రపతి పూనా రాక

పూనా, నవంబరు 26

ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి నేడు ఢిల్లీ నుంచి పూనా వచ్చారు.

కోస్తాజిల్లాల్లో పౌర జీవితం స్తంభన

హైదరాబాద్, నవంబర్ 26

ఇదే నెలలో మూడవసారి గత రెండు రోజులుగా నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలవల్ల రాష్ట్రంలోని కోస్తా జిల్లాల్లో సాధారణ జీవితం స్తంభించి పోయింది.

అన్నిటికన్నా నెల్లూరు జిల్లా తీవ్రంగా దెబ్బతిన్నది. వరద ముంపుకు గురైన వార్తలు తూర్పు గోదావరి, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, చిత్తూరు తదితరప్రాంతాల నుండి అందాయి.

ఈ తుపాన్ వల్ల పంటలకు జరిగిన నష్టం ఎంతో యిపుడే చెప్ప వీలులేకుండా వుంది

విద్యుత్ వైఫల్యం, వరదవల్ల చాలా టెలిఫోన్ ఎక్సేంజిలు పని చేయటం లేదని టెలి కమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ శ్రీ వి. కామేశ్వరరావు నేడిక్కడ సమాచార్‌కు చెప్పారు.

కోయాక్సియల్ లైన్సుకూడా దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు

గత బుధవారం నుండి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయని కడపనుండి సమాచారం అందింది. ఈ జిల్లాలో సాధారణ జీవితం స్తంభించి పోయింది.

నేటి ఉదయం 8_30 గంటలకు అంతమైన 24 గంటల్లో మచిలీపట్నంలో 88.2 మిల్లీమీటర్లు, అవనిగడ్డలో 94 మి. మీ. వర్షం కురిసింది.

తూర్పుగోదావరిజిల్లాలోని అమలాపురం, ముమ్మిడివరంలలో 215 మి. మీ. వర్షం రికార్డు అయింది. రామచంద్రపురం, కాకినాడలలో నేటి ఉదయం 11_30 వరకు రికార్డు అయిన వర్షం వరుసగా 163 మి.మీ మరియు 154, మి. మీ

డెల్టాలోనూ, మెట్ట ప్రాంతాలలో కోసిన వరిపైరు నీట మునిగిపోయినట్టు సమాచారం అందింది.

విగ్రహాల పట్టివేత

బారాబంకి, నవంబరు 26

ఇటీవల దొంగిలింపబడిన రామ, లక్ష్మణ, సీతా, కృష్ణుల విగ్రహాలను గత సాయంత్రం యిక్కడ పోలీసులు స్వాధీన పరచుకున్నారు.

ఈ సందర్భంగా యిద్దరు వ్యక్తులను నిర్బంధించారు.

పేదలకు న్యాయ సహాయంపైఉన్నతాధికార కమిటీ తాత్కాలిక నివేదిక

డిసెంబరు ఆఖరుకు

న్యూఢిల్లీ, నవంబరు 26

పేదలకు న్యాయ సహాయంపై ఉన్నతాధికారకమిటీ డిసెంబరు చివరినాటికి ప్రభుత్వానికి ఒక తాత్కాలిక నివేదికను సమర్పించగలదని జస్టిస్ పి. యన్. భగవతి నేడిక్కడ చెప్పారు.

10 మంది సభ్యులుగల కమిటీ అధ్యక్షులయిన శ్రీ భగవతి పత్రికల వారితో మాట్లాడుతూ ఏప్రిల్ ఆఖరుకు నూతన సామాజిక ఆర్థిక చర్యలను విజయవంతంగా అమలు జరపడానికి తోడ్పడే సమగ్రమయిన న్యాయ సహాయ పథకాన్ని కమిటీ రూపొందించ గలదన్న ఆశాభావాన్ని వ్యక్త పరిచారు.

సామాన్య ప్రజలకు అందుబాటులో వుండాలన్నదే ఈ పథకంలో మొత్తం సారాంశమని శ్రీ భగవతి, శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్‌లు చెప్పారు.

ఆనందమార్గ్ అధినేత మరి నలుగురు అనుచరులకు శిక్షలు

పాట్నా అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి తీర్పు

పాట్నా, నవంబర్ 26

1970 జులై - ఆగస్టులలో ఆరుగురు ఆనంద మార్గ్ ఫిరాయింపుదారులను కుట్రచేసి హత్య చేసినందుకు ప్రస్తుతం నిషేధించబడిన ఆనంద మార్గ్ అధిపతి ఆనందమూర్తిగా పిలువబడే ప్రభాత్ రంజన్ సర్కార్, మరి నలుగురు అతని అనుచరులకు నేడు అడిషనల్‌డిస్ట్రిక్టు సెషన్స్ జడ్జి శ్రీ రాధా బల్లావ్ సింగ్ శిక్షలు విధించారు.

సర్కార్, అతని నలుగురు సహ ముద్దాయిలు 1202 బి/02, భారత శిక్షాస్మృతిలోని 302,149 సెక్షన్‌ల క్రింద, సర్కార్ కు 201,109 ఐ. పి. సి. క్రింద న్యాయమూర్తి శిక్షలు విధించారు.

క్యూలో నిలబడని 160 మంది అరెస్టు

బొంబాయి, నవంబర్ 26

బస్‌స్టాప్‌లవద్ద క్యూలను చెడగొట్టిన 160 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసు కొత్త నిబంధనక్రింద క్యూలను చెడగొట్టేవారు శిక్షకు పాత్రులవుతారు.

కారులు పార్కింగ్ ప్రదేశంలో కాకుండా పార్కింగ్‌లేనిచోట్ల కారులను నిలిపిన 15 కారుల యజమానులనుండి నగదు డిపాజిట్లు తీసుకొని కార్లను విముదలచేశారు.

ఔరంగజేబు కాలం నాటి వెండి నాణేలు లభ్యం

మెదక్ జిల్లా గ్రామంలో

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 26

మొగల్ చక్రవర్తి ఔరంగజేబు కాలం నాటి తొమ్మిది వెండి నాణేలను ప్రభుత్వం యిటీవల స్వాధీన పరచుకుంది.

మెదక్ జిల్లా కొత్తూరు గ్రామంలో ఈ ప్రాచీన నాణేలు బయట పడ్డాయి. దాదాపు వంద సంవత్సరాలకు పూర్వం వీటిని భూగర్భంలో నిక్షేపం చేసి వుండవచ్చునని భావిస్తున్నారు.

ఆ గ్రామంలో ఉప్పరి నాగయ్య మరో ఇద్దరు వ్యక్తులు ఈనిక్షేపాన్ని కొంతకాలం క్రితం కనుగొన్నారు. అయితే వారీ విషయం పోలీసులకు తెలపలేదు. తెలియజేయని నేరానికి పోలీసులు వారిపై కేసు పెట్టారు.

నాగయ్యకు రు. 100 జరిమానా విధిస్తూ మున్సిఫ్ మేజిస్ట్రేట్ తీర్పు చెప్పారు. మిగతా ఇద్దరినీ విడుదలచేశారు.

రైల్వేమంత్రిచే అవార్డుల బహూకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 26

మృతిచెందిన ప్రాంతీయ సైన్యానికి చెందిన ముగ్గురు రైల్వే ఇంజనీర్లకు రు. 500 నగదు అవార్డులు, విశిష్ట సేవలు చేసినవారికి 11ట్రాఫీలు నేడు రైల్వేశాఖస్టేట్ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీఖురేషి బహూకరించారు

రైళ్లు సమర్థవంతంగా నిర్వహించడం వలన ప్రయాణీకులకుసదుపాయాలు కలగడం మాత్రమే గాకుండా దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతో సహాయంపడిందని అన్నారు.

విశాలాంధ్ర

1976 నవంబరు 27 శనివారం

ఫరక్కా సమస్యపై ఐ.రా.స. కమిటీ సముచిత నిర్ణయం

ఫరక్కా బ్యారేజ్ నుండి గంగానది జలాల మళ్ళింపు సమస్యపై దురదృష్టవశాత్తు ఏర్పడిన వివాదాన్ని భారత-బంగ్లాదేశ్‌లు ద్వైపక్ష సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలని ప్రారంభంనుండీ భారతదేశం విజ్ఞప్తి చేస్తూ వస్తున్నది. మూడవ పక్షం లేదా ఐక్యరాజ్య సమితివంటి అంతర్జాతీయ వేదికల జోక్యం అనవసరమని కూడా భారత ప్రభుత్వం అభిప్రాయ పడింది. ఈనాటికీ అదే అభిప్రాయంతో వుండి రెండు దేశాల ప్రయోజనాలను తీర్చే పద్ధతిలో, యిచ్చి పుచ్చుకొనే విధంగా వివాదాన్ని తేల్చుకోవాలని స్పష్టీకరించింది.

కాని బంగ్లాదేశ్ తన మొండివైఖరిని విడనాడక ఫరక్కా జలాల పంపిణీ అంశాన్ని ఐ.రా.స. జనరల్ అసెంబ్లీ ప్రత్యేక రాజకీయ కమిటీ సమావేశం వరకు లాక్కువచ్చింది. అక్కడ బంగ్లాదేశ్ ప్రతినిధి యం. హెచ్. ఖాన్ భారతదేశంపై నానా రకాల ఆరోపణలు చేస్తూ వాస్తవాలకు మసిపూసి మారేడు కాయ చేయడానికి ప్రయత్నించాడు. విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా భారతదేశ సముచిత, నిర్మాణాత్మక వైఖరిని వివరించి యీ సమస్య పరిష్కారానికి ద్వైపక్ష సంప్రదింపుల ఆవశ్యకత ఎంతవున్నదో వివరించారు. భారతదేశ వైఖరిని అర్థం చేసుకొన్న అనేక దేశాలు యీ వివాదాన్ని రెండు దేశాలు స్నేహసహకారాల ప్రాతిపదికగా చర్చించి ఉభయులకు ప్రయోజనకరమైన పద్ధతులలో పరిష్కరించుకోవాలని సూచించాయి ఈ సూచనలే భారతదేశ సముచిత వైఖరికి రుజువులు.

తర్వాత శ్రీలంక, సిరియా, అల్జీరియా, గుయానాకు చెందిన ప్రతినిధులు భారత, బంగ్లాదేశ్ ప్రతినిధివర్గాలతో కూలంకషంగా చర్చలు జరిపారు. వీరిలో అత్యధిక సంఖ్యాకులు ద్వైపక్ష సంప్రదింపుల ప్రాధాన్యతను గుర్తించారు. ఫలితంగానే ఐ. రా. స. ప్రత్యేక రాజకీయ కమిటీ ఏకాభిప్రాయ ప్రకటనను ఆమోదించింది. ఫరక్కా సమస్యకు శీఘ్రగతిన, న్యాయమైన పరిష్కారాన్ని కనుగొనడానికి భారత్-బంగ్లాదేశ్‌లు ఢాకాలో సమావేశమై సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ కమిటీ నిర్ణయం దృష్ట్యా బంగ్లాదేశ్ యిదివరకు ప్రతిపాదించిన తన తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నది. అంటే ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ ఎజెండా నుండి కూడా గంగాజలాల సమస్య మినహాయించబడింది.

ఏమైనా ఫరక్కా సమస్య అంతర్జాతీయ వేదికల్లోనే తేలాలి అంటూ యిన్నాళ్ళు కాలహరణానికి అనవసర ప్రయాసలకు పాల్పడిన బంగ్లాదేశ్ పాలకులు యీ నాడు సభ్య ప్రపంచ సలహా మేరకు రాజకీయ విజ్ఞతను ప్రదర్శించి ద్వైపక్ష సంప్రదింపులకు అంగీకరించడం హర్షణీయమైన అంశం. భారతదేశంలోని తూర్పు ప్రాంతంలో దాదాపు 13 రాష్ట్రాలకే గాక యిరుగు పొరుగు దేశాలైన నేపాల్, భూటాన్‌లకు నౌకాయానాన్ని జరిపేందుకు వీలుగా కలకత్తా రేవుకు గంగా జలాలను మళ్ళించడానికి నిర్మింపబడిన ఫరక్కా బ్యారేజ్‌పై తలెత్తిన వివాదాన్ని ఉభయదేశాలు మైత్రీ పూర్వకంగా చర్చలు జరిపి ఉభయ దేశాలకు ప్రయోజనకరంగా పరిష్కరించుకోవడం ఉచితం.

వలసల అనుమతిపై గట్టి నిఘా

బ్రిటన్ ప్రధాని వెల్లడి

లండన్, నవంబరు 26

బ్రిటన్‌లోకి వలసలను అనుమతించటంపై గట్టి నిఘా వుంచటం జరుగుతుందని, [illegible] మోసాన్ని అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోబడతాయని ప్రధాని జేమ్స్ కాలగాన్ ప్రకటించారు.

[illegible] అర్హులైనవారికి దేశంలో ప్రవేశించే హక్కును ప్రశ్నించటంగా భావించరాదని ఇక్కడి భారత దినపత్రిక "గార్వి గుజరాత్"కు పంపిన సందేశంలో ఆయన పై విధంగా పేర్కొన్నారు.

పాస్‌పోర్టులు కలిగివున్న వారు, ప్రత్యేకంగా తూర్పు ఆఫ్రికానుండి వచ్చేవారు బ్రిటన్‌లో ప్రవేశించటానికి సంబంధించి ఇచ్చిన హామీలకు ప్రభుత్వం కట్టుబడి వుంటుంది.

ఇందుకు సంబంధించి లార్డ్ ఫ్రాంక్స్ అధ్యక్షతన గల పార్లమెంటరీ గ్రూపు నివేదికను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించుతుందని, ఈ నివేదికను త్వరలో ప్రభుత్వానికి ఆ గ్రూపు సమర్పించనున్నదని ఆయన తెలిపారు.

ధరల స్థితి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 26

పట్టణంలో నేడు రిటెయిలుగా అక్కడక్కడ బియ్యం కిలో 1.75 పైసలు. మసూరీ 2.10 పైసలు అమ్ముతున్నాయి.

ధాన్యం అక్కడక్కడ బస్తా రు. 77, మసూరీ బస్తా రు 97 అమ్ముతున్నది. సెప్టెంబరు 27వ తేదీన అక్కడక్కడ బియ్యం కిలో 1.55 పైసలు, మసూరి బియ్యం 1 90 పైసలు అమ్మాయి.

ఆఫ్ఘనిస్థాన్‌లో ఫిలిం డివిజన్ చిత్ర నిర్మాణం

న్యూఢిల్లీ, నవంబరు 26

ఫిలిం డివిజన్ ప్రప్రథమంగా విదేశంలో చిత్ర నిర్మాణం చేయనుంది

ఫిలిం డివిజన్ ప్రధాన నిర్మాత ముషీర్ అహ్మద్ దీనికై మొన్న కాబూల్ (ఆఫ్ఘనిస్థాన్) వెళ్ళారు.

అక్కడ కాల్క్ వద్ద 15వ శతాబ్దంనాటి ఖ్వాజాపర్సా (మసీద్ ఇ.పార్స)ను భారత పురాతత్వ పరిశోధకశాఖ ఇటీవల మరమ్మతు చేసింది. ప్రఖ్యాతిచెందిన ఈ స్థూపాన్ని, భారత పురాతత్వశాఖ విజయాన్ని రంగుల డాక్యుమెంటరీగా నిర్మించాలని సమాచార ప్రచార శాఖ నిర్ణయించింది. ముషీర్ అహమద్ ఈ చిత్రం దర్శకుడు. కెమెరామన్-డి. ఎస్. చందేకర్.

15 రోజుల్లో రైల్వే శాఖలో 13,669 ఆపరేషన్లు

న్యూఢిల్లీ, నవంబరు 26

ఇటీవల చేపట్టిన ప్రత్యేక కుటుంబనియంత్రణ కార్యక్రమంలో నవంబరు 1వ తేదీ నుండి 15 వరకు రైల్వే శాఖలో 13,669 సంతాన నిరోధక శస్త్రచికిత్సలు జరిగాయి 1,079,428 నిరోధ్‌లను పంపిణీ చేశారు

అనేక చర్యలు చేపట్టడంవల్ల ఈ ఫలితాన్ని సాధించగలిగారు. 54,412 కుటుంబాలను కలుసుకోవడం జరిగింది. రైల్వే ఉద్యోగులకు, వారి కుటుంబాలకు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.

జబల్‌పూర్ యూనివర్శిటీ డీన్‌కు 4 నెలల జైలు శిక్ష

జబల్‌పూర్, నవంబరు 26

జబల్‌పూరు విశ్వవిద్యాలయ విద్యార్థి సంక్షేమశాఖ డీన్, జూనియర్ ఎంప్లాయిమెంటు అధికారితోసహా మొత్తం ఆరుగురికి జబల్‌పూర్ అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ నాలుగు నెలల జైలుశిక్ష వందరూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండునెలలు జైలుశిక్ష అనుభవించాలి.

విశ్వ విద్యాలయాన్ని మోసం చేశారన్న నేరంపై వీరికి శిక్ష విధించారు.

అయితే జడ్జి తీర్పు చెప్పేటప్పుడు మొదటి నేరం క్రింద పరిగణించి రెండు వేల రూపాయల సెక్యూరిటీలో వారిని వదలి పెట్టనున్నట్లు తెలిపారు.

రెండు సంవత్సరాలపాటు మంచి నడత కలిగి వుండేది గమనించాలని కూడా చెప్పారు.

డిటెన్యూ బతుకే హాయి

బొంబాయి, నవంబరు 26

బొంబాయి కోర్టులో హాజరు కావలసివున్న డిటెన్యూ ప్యారేలాల్ సూద్ మద్యం త్రాగడానికి, సెంట్రల్ బొంబాయిలో ఖరీదయిన హోటల్లో విలాసంగా గడపడానికి గస్తీదళం అవకాశమిచ్చింది

అవినీతి నిరోధక బ్యూరో ఆ దళాన్ని పట్టుకుంది. ఈ బ్యూరో అధికారులు వెళ్ళేసరికి డిటెన్యూ ఆ హోటల్లో మద్యం సేవిస్తున్నాడు.

అతని భార్యతో కలిసి వుండేందుకు వెంటవున్న గస్తీదళం అనుమతించింది పైగా వారిద్దరున్న గదిపక్కనే మరో గదిలో యీ దళం మకాం వేసింది.

కోర్టుకు హాజరు కావలసినడిటెన్యూకు అవసరమైన సౌకర్యాలన్నీ కల్పిస్తున్నారని అవినీతి నిరోధక శాఖకు సమాచారం అందింది. గతసాయంత్రం అతనుసతారా నుండి ఆర్. టి. సి. బస్‌లో వచ్చినప్పటి నుండి నిఘా వేశారు. డిఫెన్స్ వారు సెంట్రల్ బొంబాయి కాలాచౌక్‌లోని ఖరీదైన హోటల్లో రెండు గదులు తీసుకున్నారని వెల్లడయింది.

అవినీతి నిరోధకశాఖ ఈ విషయమై దర్యాప్తు సాగిస్తోంది.

అగ్నిప్రమాదంలో కుటుంబ సభ్యుల సజీవ దహనం

బరోడాలో

బరోడా, నవంబరు 26

బరోడా, నిజాంపురం ప్రాంతంలోని ఒక గృహంలో సంభవించిన అగ్నిప్రమాదంలో అతిథితో సహా కుటుంబ సభ్యులంతా మృతి చెందారని నిన్న పోలీసులు తెలిపారు.

గ్యాస్ పైపులైనుండి గ్యాసు లీకు కావడంవల్ల అగ్నిప్రమాదం ఏర్పడిందని పోలీసులు తెలిపారు.

మృతిచెందినవారు భార్య, భర్త, ఇద్దరు యువతులు వున్నారు. భార్య ఆసుపత్రిలో చేర్చిన అనంతరం మృతిచెందింది. తక్కిన వారు గత రాత్రి అక్కడే మృతి చెందారు.

ఇంటిలోని గ్యాస్ స్టౌ అంటుకొని యీ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

పైపులైనుండి గ్యాస్ లీకేజీ వుండి ఇంటిలో ప్రవేశించిందని గ్యాస్ ప్రాజెక్టు ఇంజనీర్ శ్రీ దాస్‌గుప్తా తెలిపారు. దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

నాల్గవ తరగతి ఉద్యోగులకు రుణాలు మంజూరు

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చే

హైదరాబాద్, నవంబరు 26

తమకున్న అప్పులను తీర్చుకొనేందుకు 43 మంది నాల్గవ తరగతి ఉద్యోగులకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసరు శ్రీ నరేంద్ర లూథర్ రు. 21 వేల రుణాన్ని మంజూరు చేశారు.

మురికి వాడల అభివృద్ధి కార్యక్రమంలో విశిష్టమైన సేవ చేసిన 40మంది ఉద్యోగులకు అడ్వాన్సు ఇంక్రిమెంటు రూపంలో ప్రోత్సాహక అవార్డులను కూడా మంజూరు చేశారు.

మురికివాడలను అభివృద్ధి పరచేందుకు వివిధ ప్రచార పద్ధతులద్వారా ఉద్యమాన్ని కార్పొరేషన్ నిర్వహించిన విషయం పాఠకులకు విదితమే. దీనివల్ల 100 మురికివాడల్లో నివసిస్తున్న లక్షమంది ప్రజలకు పౌర సౌకర్యాలు లభించాయి.

300 పబ్లిక్ కుళాయిలు, 400వీధి దీపాలు కార్పొరేషన్ మంజూరు చేసింది. మురికివాడల్లో నివసించే 13600 మందికి ఇళ్ళ స్థలాలకు పట్టాలు ఇవ్వబడ్డాయి. 12 వందల మంది ఇళ్ళుకట్టుకొనడానికి రుణాలు పొందగలిగారు మహిళలకు 400 కుట్టు మిషన్‌లు పంపిణీ చేయబడ్డాయి. వివిధ బ్యాంకులు మంజూరు చేసిన సొమ్ముతో 70 రిక్షాల కొనుగోలుకుగాను రుణాలుగా ఇవ్వటం జరిగింది. కృష్ణనగర్, అశోక్ నగర్, సాంబమూర్తినగర్‌లలో కమ్యూనిటీ హాల్సు నిర్మించబడ్డాయి.

ఈ కమ్యూనిటీ హాల్స్‌లో మున్సిపల్ కార్పొరేషన్ ఉచిత పఠనాలయాలను ఏర్పాటు చేసింది. నెలవారీ లక్ష్యంగా నిర్ణయించిన 370 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లుకూడా సాధించబడింది.

అత్యంత సంక్లిష్టమైన రాజకీయ పరిస్థితిలో పార్టీ శాఖల కర్తవ్యాలు

శ్రీ చండ్ర రాజేశ్వరరావు

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి

44వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించడం, రాజ్యాంగ సవరణ బిల్లుకు తూటుపొడవాలని రాజ్యాంగనిర్ణాయక సభ మొదలైన పద్ధతుల ద్వారా అధ్యక్ష తరహా పాలన ప్రవేశ పెట్టాలన్న అధికార పార్టీ లోని కుట్ర మురా పథకాలను ఓడించడం, గౌహతిలో జరిగిన ఎ. ఐ. సి. సి, యువజన కాంగ్రెస్ సమావేశాలు మొదలైన ముఖ్య రాజకీయ పరిణామాలతో దేశ రాజకీయ రంగంలో ఒక నూతన దశ ఏర్పడింది.

• యువజన కాంగ్రెసు తీర్మానాలు దాదాపు కాంగ్రెస్ తీర్మానాలకు ప్రతిబింబాలే. మాతృసంస్థ అయిన కాంగ్రెస్ ఆశయాలు విధానాల కంటే యువజన కాంగ్రెస్‌కు వేరే ఆశయాలు విధానాలు ఏమీ లేవని స్పష్టంగా ప్రకటించడం జరిగింది. మాతృసంస్థ నుండి ఎటువంటి సహాయం లేకుండా యువజన కాంగ్రెస్ బ్లాక్‌స్థాయి నుండి అఖిల భారత స్థాయివరకూ తనంతటదే బలమైన సంస్థగానిర్మింపబడిందని చెప్పుకోవడం జరిగింది. మరోవైపు యువజనకాంగ్రెస్‌మార్గంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు అవరోధాలు కల్పిస్తున్నారని, వాటిని తొలగించడానికి యువజన కాంగ్రెస్ ఏది ఏమైనా కృతనిశ్చయంతో వుందని చెప్పడం జరిగింది. అందరి దృష్టి యువజన కాంగ్రెస్, దాని నాయకునిపై పడింది. ఎ.ఐ.సి.సి. సమావేశం ముందు యువజన కాంగ్రెసు సమావేశం జరపడం, ముఖ్యమంత్రులు, యితర కాంగ్రెస్‌నాయకులుయువజననాయకునిపొగడ్తలతో ముంచెత్తడంవల్ల దీనికి దేశ పత్రికలలో విపరీతమైన ప్రచారంలభించింది. వారు అందరి మన్ననలను పొందారని ప్రధాన మంత్రి స్వయంగా చెప్పారు.

ఎ.ఐ.సి.సి. ప్రాముఖ్యత

దీనితో పోలిస్తే కాంగ్రెసు సమావేశం ప్రాముఖ్యత ప్రభావం చాలా తక్కువ. కాంగ్రెసు వాదులు ప్రజలలోకి వెళ్ళాలని, వారితో సజీవ సంబంధాలను కలిగివుండి ప్రజల సమస్యలను పరిష్కరించాలనిప్రధాన మంత్రి కోరారు. కాంగ్రెసు సంస్థ సుసంఘటితమైన సంస్థకాదు. అది ఒక ఉద్యమం అని ప్రధాని అన్న మాట గమనార్హం. యువజన కాంగ్రెసు సుసంఘటితమైన సంస్థ అంటే కాంగ్రెసు కాదు అనేగదా ఈమాటల అర్థం.

44 వ రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించినతర్వాత ప్రజలకు ఉపశమనం కల్గించే ప్రగతిశీల చర్యలను అమలు జరిపే అధికారం కాంగ్రెసుకు లేదని కాంగ్రెసు వాదులు యిక ఫిర్యాదుచేసే అవకాశంలేదని కాంగ్రెసు అధ్యక్షుడు దేవకాంత బారువా చేసిన హెచ్చరిక సకాలంలో చేసింది. 20 అంశాల కార్యక్రమం, యితర ప్రగతిశీల చట్టాలను అమలు జరపడంద్వారా బారువా చెప్పినమాటల ఆచరణపట్ల శ్రద్ధగలదని అధికార పార్టీ రుజువు చేసుకోవాలి

44 వ రాజ్యాంగ సవరణబిల్లును పార్లమెంట్ ఆమోదించడం అధికార పార్టీలోని కుట్ర మురా నీచమైన పథకాలకు పెద్ద రాజకీయ ఓటమి. వారు రాజకీయంగా ఎంతగా వేరుపడిపోయారంటే రాజ్యాంగ నిర్ణాయక సభ డిమాండ్‌ను వదులుకున్నామని బహిరంగంగా ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది ఈ కుట్ర మురా సభ్యులు కాంగ్రెస్ సిద్ధాంతం, ప్రకటిత విధానాలను లాంఛనంగా బలపరుస్తారు. కాని ఎవరైనా వారి మాటలనుబట్టి గాకుండా వారి ఆచరణనుబట్టి నిర్ణయించాలి. దీని అర్థం కేంద్రంలో, రాష్ట్రాలలో అధికారాలలో కొనసాగుతున్న వారి పథకాలనువదులుకున్నారని మాత్రం కాదు. ప్రజాతంత్ర పద్ధతిలో చేస్తున్నారని అనిపించేలా దీనిని వారు అత్యంత నేర్పుగా చేస్తున్నారు.

ప్రగతిశీల శక్తుల ఐక్యత

ప్రస్తుతం దేశం రాజకీయంగా ఆర్థికంగా యితర విధాలా తీవ్రమైన క్లిష్ట పరిస్థితిలో వుందనేది నిస్సందేహం. కాని అధికార పార్టీలో దేశభక్తియుత, ప్రజాతంత్ర శక్తులు అధికంగానే వున్నాయి, లేనట్లయితే 44 వ రాజ్యాంగ సవరణ బిల్లును తూట్లు పొడవాలన్న కుట్ర మురా ప్రయత్నాలను విఫలం చేయడం సాధ్యపడి వుండేదికాదు. అభివృద్ధి నిరోధకుల సామ్రాజ్యవాదుల కుట్రలను ఓడించడానికి, 20 అంశాల కార్యక్రమం యితర ప్రగతిశీల చర్యలు అమలు జరిపేలా చూడడానికి దేశాన్ని జాతీయ ప్రజాస్వామిక మార్గంలో ముందుకు తీసుకుపోవడానికి ప్రగతిశీలశక్తుల ఐక్యతను నిర్మించడమే సమస్య.

సహజంగానే అభివృద్ధినిరోధకుల కోపమంతా మన పార్టీ మీదకు మళ్ళింది. ఎందుకంటే మన పార్టీ మితవాద అభివృద్ధినిరోధకుల కుట్రలపట్ల సకాలంలో దేశాన్ని హెచ్చరిస్తూంది, అధికారపార్టీ లోపలా, బయటా వున్న దేశభక్తియుత ప్రగతిశీల శక్తుల ఐక్యతకు సహాయం చేస్తోంది గనుక.

ప్రజా, దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై సూత్రబద్ధమైన వైఖరి తీసుకునేది దృఢంగా ప్రజలపక్షాన నిలిచేది మన పార్టీయే. ఉదాహరణకు బోనస్ సమస్య, రైతులకు గిట్టుబాటు ధరల కోసం బలవంతంగా స్టెరిలైజేషన్‌లు చేయించడానికి వ్యతిరేకంగా మన పార్టీ తీసుకున్న వైఖరి. అందువల్ల పార్టీ పెరుగుదలను నిరోధించడానికి, పార్టీపై దాడి చేయడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అభివృద్ధి నిరోధకుల పై పునుండి రెచ్చగొట్టే చర్యలు కూడా జరగవచ్చు.

మనపార్టీ భుజస్కంధాలపై ఒకపెద్ద బాధ్యతవుంది. కాలపరీక్షలకు నిలిచిన మన "ఐక్యతా-పోరాటం"విధానాన్నిఅవలంబిస్తాం దాన్ని అత్యంత ఓర్పుతో కొనసాగిస్తాం. మనదేశం, మన ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై ఎటువంటి భయం, పక్షపాతం లేకుండా సూత్రబద్ధమైన వైఖరిని తీసుకోవడాన్ని కొనసాగిస్తాం.

శ్రమజీవుల పార్టీగా ప్రజల కష్టనష్టాలతో వారి పక్షాన నిలబడతాం.

కాని మనం రెచ్చగొట్టే చర్యలకు బలికాకూడదు, తొందరపాటుగా వ్యవహరించకూడదు. ఎందుకంటే అది అసలు వుద్దేశ్యాన్నే దెబ్బతీస్తుంది. ఎక్కువ సర్క్యులేషన్‌గల గుత్తపెట్టుబడిదారీ పత్రికలు తరచుగా మన వైఖరిని వక్రీకరిస్తాయి. కనుక మన సహేతుకమైన వైఖరులను ఎక్కువగా కార్యాచరణద్వారానే ప్రజలు అవగాహన చేసుకునేలా ప్రయత్నించాలి.

సంక్లిష్టమైన, జటిలమైన దేశ పరిస్థితిలో కాలపరీక్షకు నిలిచిన మన విధానాల అమలుకు ప్రస్తుత పరిస్థితిలో మన పార్టీ శాఖలకు ఓర్పు, నేర్పు, క్రమశిక్షణ, గట్టి కృషి అవసరం. (సి. ఎస్. ఎస్.)

విశాఖకు 10 లక్షల గ్యాలన్ల తాటిపూడి రిజర్వాయర్ నీరు

మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ అనిల్‌కుమార్ వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, నవంబరు 26

తాటిపూడి రిజర్వాయర్‌నుండి విశాఖపట్నానికి మరో పది లక్షల గ్యాలన్ల నీరు సరఫరా అవుతుందని మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ అనిల్‌కుమార్ శర్మ తెలియజేశారు.

మరో ఆరు వారాలలో పట్టణ అవసరాలకుగాను నీరు సరఫరా అవుతుందని తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ఒక నెల రోజులలో మరో 100 మంది కార్మికులను నియమిస్తున్నట్లు ఆయన అన్నారు.

పట్టణాభివృద్ధికి తీసుకుంటున్న వివిధ చర్యలను వివరిస్తూ స్యూయేట్ పారం చుట్టూ శాశ్వత దుకాణాలతో ఒక మార్కెట్ ఏర్పాటు చేసే తలంపు వున్నదని తెలిపారు.

అనుమతించిన కొన్ని ప్రాంతాలలో మాత్రమే ఫుట్‌పాత్‌లపై చిన్న వ్యాపారస్తులు వ్యాపారం చేసుకొనేందుకు అనుమతించడం జరుగుతుందని, మెయిన్‌రోడ్లపై అక్రమ వ్యాపారాన్ని అనుమతించడం జరగదని తెలిపారు.

రామకృష్ణా బీచ్‌లో వున్న క్వాలిటీనుండి సన్-ఎన్-స్కీ వరకు గల సముద్రం ఒడ్డున పార్కు నిర్మించడం జరుగుతుందనిపార్కుల నిర్వహణపై విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకుగాను జాతీయ రహదారిలోగల గాజువాక, ముప్పనిపాలెం ప్రాంతంలో భూములను స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది.

మురికివాడల అభివృద్ధి విషయంలో పట్టుదలగా, అన్ని రకాల నిధులను సమీకరించి కృషి చేయడం జరుగుతుందని అన్నారు

మొజాంబిక్‌పై రొడీషియా విమాన దాడి

మాపుటో (మొజాంబిక్) నవంబర్ 26

యుద్ధ విమానాలు, సాయుధ శకటాల సాయంతో రొడీషియా సేనలు తనదేశంపై మళ్ళీ దాడి జరిపాయని మొజాంబిక్ వార్తా సంస్థ నిన్న తెలిపింది.

మానికా రాష్ట్రంలో విలామానికాపై సోమవారం దాడి మొదలయింది. నిన్నటి వరకూ పోరాటం కొనసాగింది.

మొజాంబిక్‌పై దాడిలో ప్రప్రథమంగా విమానాలు వుపయోగించామని రొడీషియా నిన్న ఒప్పుకుంది.

పోరాటం అనంతరం ప్రస్తుతం సరిహద్దు పట్నాల్లో ప్రశాంతత ఏర్పడిందని మాపుటో రేడియో పేర్కొంది.

రాజోలు ప్రభుత్వ కాలేజీలో లెక్చరర్లు లేని పరిస్థితి

రాజోలు, నవంబర్ 26

రాజోలు ప్రభుత్వ కళాశాల నిర్వహణ అస్తవ్యస్తంగా వుంది.

కళాశాలలో అవసరమైన లెక్చరర్లను నియమించడం జరగలేదు అర్థసంవత్సరం గడిచిపోయినా, పరీక్షలు ఇంకా మూడు నెలల్లో జరగనున్నా ఒకటి, రెండు పాఠాలు మాత్రమే పూర్తి చేయబడ్డాయి.

10 మంది లెక్చరర్లను, ప్రిన్సిపాల్‌ను నియమించవలసి వుంది. ప్రస్తుతం రెండు లేక మూడు పీరియడ్స్ మాత్రమే పని జరుగుతూంది.

తాలూకా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ బూసతి అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వం వెంటనే కాలేజీకి అవసరమైన లెక్చరర్లను నియమించి, విద్యార్థుల విద్యకు ఆటంకం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్.టి.సి. జాయింట్ జనరల్ మేనేజరుకు మెమోరాండం

అమలాపురం, నవంబరు 25

జిల్లాలో జాతీయం చేయబడిన బస్‌రూట్లలోకి జిల్లాకు చెందిన వారినే తీసుకోవలసింది గానూ, జిల్లాలో సెలెక్టుఅయి ఉద్యోగాలులేక ఇబ్బందులకుగురౌతున్న500మందికితక్షణమే ఉపాధి కల్పించ వలసిందిగానూ కోరుతూ ఈనెల 18న ఇక్కడకు వచ్చిన ఆర్.టి.సి. జాయింట్ జనరల్ మేనేజర్ శ్రీ అనంతకు జిల్లా మోటారు అండ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఒక మెమొరాండం సమర్పించారు.

డ్రైవర్లకు 5'-4'' ఎత్తు, కండక్టర్లకు 3 వ ఫారం చదువు కావాలనే నిబంధనలను సడలించవలసిందిగానూ, ఈ డివిజన్ నుండి 1975 లో ఇతర డివిజన్‌లకు తీసుకోబడిన ఎక్స్‌ప్రెస్ సర్వీసులను తిరిగి ఈ డివిజన్‌కు అప్పగించవలసిందిగానూ బస్‌ల సంఖ్యను పెంపుచేసి ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించ వలసిందిగానూ మెమోరాండంలో కోరారు.

మెమొరాండంలోని అంశాలను సావధానంగా విని, త్వరలో డిపోలవారీగా వెయిటింగ్ లిస్టులు ప్రకటించి వరుసక్రమంలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని, సంబంధపడవలసిందే విషయాన్ని పరిశీలిస్తామని శ్రీ అనంత హామీ ఇచ్చారు.

శ్రీ అనంత్‌ను కలుసుకున్న ప్రతినిధి వర్గంలో యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. వి. రాఘవులు, కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి వున్నారు.

పారిశ్రామిక, వ్యవసాయిక పశుసంపద ప్రదర్శన

—అనంతపురంలో

అనంతపురం, నవంబరు 22

పారిశ్రామిక, వ్యవసాయిక, పశు సంవర్థకశాఖలవారు ఏర్పాటు చేసినఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యశర్మ అధ్యక్షతన ఆయన సతీమణి శ్రీమతి అన్నపూర్ణాదేవి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ కె. రాఘవరెడ్డి స్వాగతం చెప్పారు.

పశు ప్రదర్శనలో ప్రత్యేకమైన 250 ఎద్దులు, ఆవులు, బర్రెలు, గొర్రెలు, కోళ్లు, ప్రదర్శించారు.

జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రైతులు, ఇతర ప్రజలు జిల్లాలో ఉత్పత్తి అవుతున్న మేలురకం వస్తువులను, పశు సంపదను చూసి నేర్చుకొని అభివృద్ధి చెందుటకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేయబడిందన్నారు.

మేలి పశువులకు జిల్లా కలెక్టరు బహుమతులు పంచి పెట్టారు. ప్రదర్శనకు తోడ్పడిన కమిటీచైర్మన్ శ్రీ జి. డి. శాలయ్యను పారిశ్రామిక వ్యవసాయక పశు సంవర్థక శాఖ వారిని అభినందించారు. (వి. వి)

వరికోతలద్వారా పార్టీనిధి సేకరణ

కాట్లంపూడి గ్రామంలో

ఏలూరు, నవంబరు 26

ఏలూరు తాలూకాలోని కాట్లంపూడి గ్రామ కమ్యూనిస్టుపార్టీశాఖ నాయకత్వాన 110 మంది 7½ ఎకరాల వరికోత కోయగా వచ్చిన రు. 300 ను పార్టీనిధికి సమర్పించారు.

ఉత్సాహపూరితమైన వాతావరణంలో జండాలతో నినాదాలతో ఊరేగింపుగా సాగి వెళ్ళి జరిపిన యీ కార్యక్రమానికి సెంటరు పార్టీ కార్యదర్శి శ్రీ అంగులూరి కాశయ్య, వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీ నంబూరి సల్లెంకయ్య, శ్రీ నంబూరి సహదేవుడు, శ్రీ కొండ్రు ఆంజనేయులు, శ్రీ బొర్రారపు వీచ్చయ్య, శ్రీ నంబూరి వీరయ్యలు నాయకత్వం వహించారు.

భద్రాచలం డివిజన్‌లో మార్క్సిస్టు పార్టీకి 100 మంది రాజీనామా

భద్రాచలం, నవంబర్ 26

ఖమ్మంజిల్లా భద్రాచలం డివిజన్‌లో మార్క్సిస్టుపార్టీ తప్పుడు రాజకీయాలకు నిరసనగా 100 మంది రాజీనామా యిచ్చారు.

తమకు తిరిగి మాతృసంస్థ అయిన భారత కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వ మివ్వాలని కోరుతూ వీరు దరఖాస్తు పెట్టుకున్నారు.

రాజీనామాచేసిన మార్క్సిస్టుపార్టీసభ్యులు శ్రీ మీరాయిగూడెం, బొజ్జికుప్ప, రామచంద్రంపేట, కోయచర్లాపురం, కొత్తపల్లి చెరుకుపల్లి గ్రామంకు చెందినవారు.

శ్రీయుతులు రేసు కృష్ణయ్య, రేసు వీరయ్య, కల్లూరి రాజులు, పొడి బాబూరావు, తెల్లం వీరయ్య, కోరసాముయ్య, ముర్రం లక్ష్మయ్య, తెల్లం ముత్తయ్య, పేనోడి లక్ష్మణరావు, కోసబోయిన రాఘవులు, మున్న వీరయ్య ముత్తయ్య, కురసం వెంకయ్యల నాయకత్వాన వీరు మార్క్సిస్టు పార్టీకి రాజీనామా చేశారు.

ఈనెల 24వ తేదీన చెరుకుపల్లిలో శ్రీ పాకల పాటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మీరాయగూడెం ఏరియా కమ్యూనిస్టు పార్టీ జనరల్ బాడీ సమావేశంలో వీరు పాల్గొని తమ రాజీనామా కారణాలను తెలియచేయటంతో పాటు భారత కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం కొరకు దరఖాస్తులు అందచేశారు.

దివాకోరు తప్పుడు రాజకీయాలకుతోడుగా మార్క్సిస్టు పార్టీ నాయకులు అవినీతికరమైన పద్ధతులు అనుసరిస్తున్నారని అందుకు నిరసనగా తాము రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

మీరాయగూడెంలోమార్క్సిస్టుపార్టీ నాయకత్వాన గల సేవా సహకార పరపతిసంఘం డబ్బును దుర్వినియోగం చేసినట్లు వారు తెలిపారు.

ఈ సమావేశంలో డివిజన్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వై. శ్రీనివాసరావు, రైతుసంఘ కార్యదర్శి శ్రీ యం. ఎ. జయరామిరెడ్డి విద్యార్థి సమాఖ్య కార్యదర్శి శ్రీ మీసాల బాలకృష్ణలు హాజరయ్యారు.

శ్రీనివాసరావు సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుత దేశ రాజకీయ పరిస్థితులను వివరించారు. డివిజన్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై శ్రీ జయరామిరెడ్డి నివేదికిచ్చారు.

తర్వాత సమావేశం శ్రీ పాకలపాటి సత్యనారాయణ కార్యదర్శిగా మరో 11 మందితో మీరాయగూడెం ఏరియా పార్టీ కమిటీని ఎన్నుకున్నది చెరుకుపల్లి గ్రామంలో కొత్తగా సేవా సహకార పరపతి సంఘాన్ని నెలకొల్పాలని నిర్ణయించారు.

మార్కాపురంలో సాహిత్యం అమ్మకం

మార్కాపురం, నవంబరు 26

మార్కాపురంలో సాహిత్య వారోత్సవం సందర్భంగా తెచ్చిన దాదాపు 16 వందల రూపాయల విలువగల సాహిత్యంలో 14 వందల రూపాయల విలువగలసాహిత్యం 2 రోజులలో అమ్మడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్రరైతుసంఘం కార్యదర్శి పూల సుబ్బయ్య, తాలూకా కార్యదర్శి ఆర్. చంద్రయ్య, పట్టణ కార్యదర్శి మర్రి సుబ్బారాయుడు, సహాయ కార్యదర్శి బి. వెంకటేశ్వర్లు, తాలూకా యువజన సంఘ కార్యదర్శి ఎ. నాసరయ్య, పట్టణ కమిటీ సభ్యులు ఆర్. నాగయ్య, విద్యార్థి నాయకులు మర్రి శ్రీనివాసులు, ఆర్. రవీంద్రనాథ్‌లు, ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో శనగపంట విస్తీర్ణం పెరుగుదల

హైదరాబాదు, నవంబరు 26

1975-76 సంవత్సరం రాష్ట్రంలో శనగ పంట 73,300 హెక్టార్లలో వేసినట్లు గత సంవత్సరం 68,200 హెక్టార్లలో మాత్రమే పండించినట్లు రాష్ట్రంలో శనగ విస్తీర్ణంపై తుది నివేదిక తెలిపింది.

రాష్ట్రంలో శనగలు ముఖ్యంగా రాబీ పంట గుంటూరు, కర్నూలు, అనంతపూర్ జిల్లాలు, తెలంగాణాలో నల్గొండ, వరంగల్, ఖమ్మం మినహా అన్ని జిల్లాలలోను యిది ముఖ్యమైన పంట.

గత సంవత్సరం కంటే శనగ పంట విస్తీర్ణం ఈ సంవత్సరం కృష్ణా, హైదరాబాదు, నిజామాబాదు, కర్నూలు జిల్లాలలో పెరిగింది. గుంటూరు మెదక్ జిల్లాలలో తగ్గింది.

సక్రమంగా జనన, మరణాల రిజిస్ట్రేషన్

హైదరాబాదు, నవంబరు 25

జనన, మరణాల రిజిస్ట్రేషన్‌ను సక్రమంగా జరపాలని వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టర్ ఒక లేఖలో కోరారు.

వయస్సును గురించిగాని లేక వారసత్వానికి సంబంధించిన సర్టిఫికెట్లు జారీ చేయడానికి ఇది ఎంతైనా అవసరమని తెలియచేశారు.

అలా రిజిస్ట్రేషన్ జరపకపోవడం అనేది చట్టరీత్యా నేరం కాగలదని కూడా ఆయన తెలియచేశారు.

12 గంటల కాలంలో 278 ఆపరేషన్లు

సంగారెడ్డి, నవంబరు 24

సిద్ధిపేట ప్రభుత్వ హాస్పిటల్లో మెడికల్ ఆఫీసరు డా॥ బాలరాజ్ గత గురువారం ఉదయం 10 గంటలనుండి రాత్రి 10 గంటలలోపల 12 గంటల కాలంలో 278 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు.

శ్రీ రంధి పరమేశ్వరరావు అస్తమయం

సాలూరు, నవంబరు 26

శ్రీకాకుళం జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు అయిన శ్రీ రంధి పరమేశ్వరరావు ఈనెల 22న మరణించారు.

శ్రీ పరమేశ్వరరావు నిరుపేద కుటుంబంలో జన్మించారు. 15 సంవత్సరాలక్రితం కమ్యూనిస్టుపార్టీలో చేరి సాలూరు తాలూకా గిరిజనులలోను, వ్యవసాయ కార్మికసంఘంలోనూ చురుకుగా పని చేశారు

ఇటీవల విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల మహాసభలో పాల్గొని సాలూరు తిరిగివచ్చి స్వగ్రామం కూడా తిరిగివెళ్ళకుండాపార్టీ కార్యక్రమాలలో నిమగ్నులై వుండగా హఠాత్తుగా జబ్బుచేసి ఈనెల 22 న మరణించారు.

పార్టీ నాయకులు, ప్రజలు వూరేగింపుగా ఆయన భౌతికకాయాన్ని స్మశానవాటికకు తీసుకువెళ్ళి అంత్యక్రియలు జరిపారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బొర్రా చిన్నా, జిల్లా వ్యవసాయ కార్మికసంఘం తరఫున శ్రీ గోవిందరాజులు శ్రీ పరమేశ్వరరావు భౌతిక కాయంపై అరుణ పతాకాన్ని కప్పారు.

శ్రీ పరమేశ్వరరావు ఆకస్మిక మరణం పట్ల జిల్లా, తాలూకా కమ్యూనిస్టు సమితులు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించాయి

సత్యనారాయణరెడ్డి భవన్ ప్రారంభోత్సవం

27 న శ్రీ ఎన్. కె. కృష్ణన్ చే

హైదరాబాద్, నవంబర్ 26

ఎ. పి. టి. యు. సి రాష్ట్ర కార్యాలయం "సత్యనారాయణరెడ్డి భవన్"ను ఎ. ఐ. టి. యు. సి. ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. కె. కృష్ణన్ ఈనెల 27వ తేదీ సాయంత్రం యిక్కడ ప్రారంభోత్సవం చేస్తారు

ఎ. పి. టి. యు. సి మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ ట్రేడ్‌యూనియన్ నాయకుడు కీ॥ శే॥ ఎన్. సత్యనారాయణరెడ్డి పేరుతో హిమాయత్‌నగర్‌లోని ప్రస్తుతం ఎ పి టి. యు. సి. కార్యాలయం వున్న భవనాన్ని ఖరీదుచేసి నూతన మరమ్మత్తులు చేశారు.

ప్రారంభోత్సవ సభకు కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ప్రధాన అతిథిగా హాజరౌతారు. వి. వి)

పుష్కరాల పేటలో సంక్షేమ చర్యలు

మున్సిపల్ కమీషనర్ వాగ్దానం

రాజమండ్రి, నవంబరు 26

స్థానిక పుష్కరాలపేటలో నీటిఇబ్బందిని తొలగించడానికి ఆరు బోరింగు పంపులు, అలాగే లైటింగు ఏర్పాట్లు చేయిస్తామని, త్వరలోనే పాఠశాల స్థాపన కూడా చేయిస్తామని రాజమండ్రి మునిసిపల్ కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు శ్రీ వి. సుబ్బారావు పుష్కరాలపేట పాకలసంఘం ప్రతినిధులకు చెప్పారు.

పుష్కరాలపేట ప్రజల తరపున ఆ పేట పాకల సంఘం గౌరవాధ్యక్షులు శ్రీ వరదా బ్రహ్మానందం, కార్యదర్శి శ్రీ తనుబుద్ది భోగేశ్వరరావు పుష్కరాలపేట ప్రజలచేత సంతకాలు చేయించి ఇచ్చిన మెమొరాండాన్ని పురస్కరించుకొని మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎ. సుబ్బారావు, ఇంజనీర్ శ్రీ జి. వి. నారాయణరావు నేటి ఉదయం తమ సిబ్బందితో పుష్కరాలపేటకు వచ్చి పేట పరిస్థితిని స్వయంగా పరిశీలించి పై విధంగా చెప్పారు.

ఈ విషయంలో త్వరలో కార్యరూపం ధరించే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచిని నిన్న పేపర్ మిల్స్ కార్యదర్శి శ్రీ ఆర్ వి. మహేశ్వరి అధ్యక్షతను జరిగిన సభలో లాంఛనంగా ప్రారంభించారు.

శ్రీయుతులు చల్లా అప్పారావు, మెట్లూరి సత్యనారాయణ బ్యాంకి అభివృద్ధిని కాంక్షిస్తూ మాట్లాడారు.

శ్రీ ఆనంరెడ్డి బ్యాంకిని ప్రారంభించారు.

బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఎ.ఎస్. మధుర స్వాగతంచెప్పి వివిధ రంగాలలో బ్యాంక్ చేసిన సేవలను వివరించారు.

బ్రాంచి మేనేజర్ శ్రీ సాగి విశ్వపతి వందనసమర్పణ చేశారు.

విజయవాడనుంచి మరో మాస పత్రిక

విజయవాడ, నవంబర్ 26

డాక్టర్ శ్రీ పింగళి సోమశేఖర్ సంపాదకత్వాన త్వరలో విజయవాడలో "కళాసేవక్" అనే మాసపత్రిక వెలువడబోతోంది.

'చీలికలు తెచ్చే దుష్టశక్తులకు కార్మికవర్గ ప్రతిఘటన తప్పదు'

ఖమ్మం డిపో ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ సభలో మహేంద్ర హెచ్చరిక

[విశాలాంధ్ర విలేకరి]

ఖమ్మం, నవంబరు 25

కార్మిక వర్గంలో చీలికలు కలిగించి సంఘాలను దెబ్బతీయాలని పూనుకుంటున్న విచ్ఛిన్నకర శక్తులను ఎదుర్కొంటూ ఐక్యతా శక్తితో ముందుకుసాగాలని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి, శాసనమండలి సభ్యులు శ్రీ కె. యల్. మహేంద్ర కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం డిపో ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన యీ నెల 21 తేదీన డిపో వద్ద జరిగిన సభలో ఆయన ప్రసంగించారు

వరంగల్ డివిజనల్ ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఆర్. గోపాల్ అధ్యక్షత వహించారు.

తొలుత డిపో యూనియన్ నాయకులు శ్రీ యస్. డి. ఇబ్రాయిల్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. అప్పటనే ఏర్పాటు చేసిన యూనియన్ ఆఫీసును శ్రీ కె. యల్. మహేంద్ర ప్రారంభించారు. సభలో పట్టణంలో వున్న మెడికల్, ట్రానాయిల్, బ్యాంక్, ముఠా కార్మికులు, హోస్టల్, యూనియన్‌తోపాటుగా సిటీ ట్రేడ్ యూనియన్ నాయకులు, రాష్ట్ర ఆర్. టి. సి. ఎంప్లాయీస్ నాయకులు, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు, యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ టి. సి. చౌదరి, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

డిపో యూనియన్ తరపున శ్రీ ఖాన్ మహమ్మద్ నాయకులను నివేదిక పైకి ఆహ్వానించారు.

తొలుత ఏ. పి. యస్. ఆర్. టి సి. ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ హరిహరరావు ప్రసంగిస్తూ ఎంప్లాయీస్ యూనియన్ పుట్టుక, అది నడపిన పోరాటాలు, సాధించిన విజయాలు వివరించారు. ప్రస్తుత మజ్దూర్ సంఘం పేరుతో డిస్ మిస్ చేయబడిన కండక్టర్ రామమోహనరావు గావిస్తున్న విచ్ఛిన్నకర కార్యక్రమాలను విమర్శించారు.

యూనియన్ కార్యదర్శి పి. యాంగ్రో జోసెఫ్ మాట్లాడుతూ ఎంప్లాయీస్ యూనియన్ మేనేజ్‌మెంటుతో జరుపుతున్న సంప్రదింపులను వివరించారు. ఇటీవల కాలంలో మజ్దూర్ యూనియన్ బయలుదేరి తమకు బలములేక పోయినప్పటికి వెరిఫికేషన్ కోరిందని ఆరాటంగా తెరుస్తున్న ఆఫీసు అన్ని వెరిఫికేషన్ తరువాత మూతపడేవి మాత్రమేనని ఇలాంటి విచ్ఛిన్నకారులను ప్రోత్సహించడం సరికాదని, ఇలాంటి కార్మిక సంఘ వ్యతిరేక శక్తుల కుతంత్రాలను కార్మికవర్గం వమ్ముచేసి తీరుతుందని హెచ్చరించారు.

శ్రీ కె. యల్. మహేంద్ర ప్రసంగిస్తూ వెరిఫికేషన్ అనేది ఒక ఆర్. టి. సి. లో మాత్రమేకాదని, భారతదేశ వ్యాపితంగా ట్రేడ్‌యూనియన్‌లలో ఇది ప్రవేశపెట్టారని ఇంతమాత్రాన అనేక సంవత్సరాలుగా కార్మికుల హక్కులకోసం పోరాడుతూ జైళ్ళకు వెళ్ళి లాఠీఛార్జిలకు, తుపాకి గుండ్లకెదురై అజేయమైన చరిత్ర గలిగిన ఎ.ఐ.టి.యు.సి. వెనచిపోవడంలేదని, అత్యవసర పరిస్థితి ప్రకటించిన తరువాత దాన్ని బలపర్చి ఉత్పత్తిని పెంచిన కార్మిక వర్గానికి రాయితీ కలిగించకుండా పెట్టుబడి దార్లకు అనేక రాయితీలు కలిగించబడ్డాయని, ఇటీవల కాలంలోనే యువజనులు కొంతమంది అభివృద్ధి నిరోధకులు పోగై కార్మికవర్గంలో చీలికలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని రాజకీయాలన్నా, కార్మిక వర్గమన్నా తెలియని ఇలాంటి వ్యక్తుల వన్నాగాలకు ఎనలేని త్యాగాలు చేసిన కార్మికవర్గం ఏమాత్రం మోసపోదని, ఐక్యతతో వాటిని తిప్పికొడుతుందని స్పష్టం చేశారు.

కార్మికవర్గంలో చీలికలు కలిగించే వారందరిని ఒక కంట కనిపెడుతూ వుండాలని శ్రీ మహేంద్ర కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ బి. సుధాకర్, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు, యువజన సమాఖ్య నాయకులు శ్రీ టి. వి. చౌదరి, తూర్పు గోదావరి జిల్లా ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ రాఘవులు, వరంగల్ డివిజన్ యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఆర్. సర్వయ్యలు గారలు తమ సంఘీభావ సందేశాలిచ్చారు.

చివరిలో డిపో యూనియన్ కార్యదర్శి శ్రీ యం. లక్ష్మయ్య మాట్లాడుతూ యీ డిపోలో ఎంప్లాయీస్ యూనియన్‌కు వ్యతిరేకంగా వున్న కొద్దిమందికార్మికులు హక్కుల సాధనకోసం కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

యీ సభ జరుపుకునేందుకు డిపో కార్మికులు ఎంతో ఉత్సాహంగా బస్సు డిపో రోడ్స్ యావత్తూ యర్ర తోరణాలతోను, ఆఫీసు యావత్తూ విద్యుద్దీపాలతోనూ శోభాయమానంగా అలంకరించారు.

కార్మిక హక్కుల వారోత్సవం

ఎ.ఐ.టి.యు.సి. పిలుపు నందుకొని ఖమ్మం సిటీ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యాన యీ నెల 15 న కార్మికుల హక్కుల వారోత్సవం జరిగింది యీ సందర్భంలో ఖమ్మం గ్రెయిన్‌మార్కెట్ వద్ద జరిగిన సభకు ఒట్టపోత హమాలీ యూనియన్ అధ్యక్షులు శ్రీ కలిమెల వీరమల్లయ్య అధ్యక్షత వహించారు. పట్టణంలో వున్న బ్యాంకు ఎంప్లాయీస్ ఆర్ టి సి, మెడికల్ ట్రానాయిల్, సినిమా, సామిల్, మెటల్, మరియు మార్కెట్‌లో పనిచేస్తున్న అన్ని వర్గాల కార్మికులు పాల్గొన్నారు.

సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సుధాకర్ ఎ ఐ టి. యు సి. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం యిచ్చిన పిలుపును వివరిస్తూ కార్మికులంతా ఐక్యంగా నిలిచి తమ హక్కులను కాపాడుకోవాలని. ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాలను కచ్చితంగా అమలు ఎర్పేందుకు అధికార్లపైన వత్తిడి తేవాలన్నారు. మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ వెంకటాచారి, ఆర్.టి.సి.యూనియన్ ఖమ్మం డిపో కార్యదర్శి శ్రీ యం. లక్ష్మయ్య, దడవాయి సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ యర్రా వెంకయ్య, శ్రీ కనకా సత్యం ఒట్టపోత కార్మిక నాయకులు శ్రీ యం. జగన్నాథం, ఖమ్మం పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. సంగయ్యలు ప్రసంగించారు.

రాజమండ్రిలో

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 30 వ మహాసభ యిచ్చిన పిలుపు మేరకు "కార్మికుల హక్కుల వారం" సౌత్ సెంట్రల్ రైల్వే వర్కర్సు యూనియన్ రాజమండ్రి బ్రాంచి ఆధ్వర్యాన యీనెల 21 వ తేదీన సాయంత్రం యూనియన్ ఆఫీసు ఆవరణలో జరుపబడింది.

సభకు బ్రాంచి యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎం మంగరాజు అధ్యక్షతవహించారు.

ఎ. ఐ. టి. యు. సి. జనరల్ కౌన్సిల్ సభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకర్ చౌదరి, సౌత్ సెంట్రల్ రైల్వే వర్కర్సు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ వి. ప. రమణయ్య మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల అనంతరం కార్మికవర్గంపై పని భారాన్ని పెంచటాన్ని, అధికార దుర్వినియోగాలను ఖండించారు. అతి ముఖ్యమైన యీ రైల్వే పరిశ్రమ మేనేజిమెంటులో కార్మిక భాగస్వామ్యం ఆవశ్యకత ఎంతో అవసరమని, వెంటనే అందుకు పూనుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తరువాత బ్రాంచి యూనియన్ కార్యదర్శి సహాయ కార్యదర్శులు శ్రీయుతులు పి. అప్పారావు, జి. మోజెస్ కూడా మాట్లాడారు.

అమలాపురంలో

ఎ. ఐ. టి. యు. సి. 30 వ మహాసభ పిలుపు ననుసరించి అమలాపురంలో కార్మికుల హక్కుల దినోత్సవం యీనెల 20వ తేదీన శ్రీ కె. వి. రాఘవులు అధ్యక్షతన జరిగింది. ఆయన ఎ.ఐ.టి.యు.సిమహాసభనిర్ణయాలు తెలుపుతూ హక్కుల సాధనకై కార్మికులు సమైక్యంగా పోరాడవలసిన అవసరాన్ని వివరించారు.

శ్రీయుతులు కె.వి. సుబ్రహ్మణ్యం టి. తులసీరావు, చింతపల్లి కృష్ణమూర్తి, కార్మికుల హక్కులు, దేశ రాజకీయ పరిస్థితులు అభివృద్ధినిరోధకశక్తుల కుట్రల గురించి వివరించారు.

మోటారు వర్కర్సు, రిక్షా ప్రెస్ ఆర్.టి.సి, తదితర కార్మిక సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

బస్సురూట్లు జాతీయం చేయబడిన సందర్భంగా బస్సులపై పనిచేసేసిబ్బంది ఇంకనూ యీ జిల్లాలో వెయిటింగు లిస్టులో మెడికల్ అయివున్న 600మందిని వెంటనే ఆర్.టి.సి లోనికి తీసుకొని వుద్యోగాలు కల్పించవలసిందిగా కార్పొరేషన్‌ను కోరుతూ సమావేశంలో తీర్మానం ఆమోదించింది.

డిసెంబరు నెలలో అమలాపురంలో అన్ని కార్మిక సంఘాలతో కలిసి ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ఏర్పాచాలని కె. వి. రాఘవులు, కన్వీనర్‌గా సి. హెచ్. కృష్ణమూర్తి, కె. వి, సుబ్రహ్మణ్యంతో కమిటీని ఏర్పాటు చేశారు.

పొన్నూరులో

పొన్నూరు మున్సిపల్, ఆర్. టి. సి. ఎంప్లాయీస్" యూనియన్ ఆధ్వర్యాన ఈనెల 19 న కార్మికుల హక్కుల వారోత్సవం జరిగింది.

100 మంది పూరేగింపుగా వెళ్ళి మున్సిపల్ కమీషనర్‌కు కోర్కెల పత్రాన్ని సమర్పించారు.

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఉప్పల సత్యనారాయణ, సహాయ కార్యదర్శి శ్రీ అబిదాలి సయ్యద్, మున్సిపల్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ దిలావర్‌ఖాను నాయకత్వం వహించారు.

గూండాల దాడివల్ల అసువులు బాసిన దేవరకొండ తాలూకా టి. గౌరారం కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి బాదు నారాయణరావు స్మారక స్థూపంవద్ద ఎర్రజెండా ఎగరవేస్తున్న ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ.

వరంగల్‌లో స్టేట్ బ్యాంకుచే రు. 2 లక్షల రుణాల పంపిణీ

రాష్ట్రంలో పలుచోట్ల మహిళా దినోత్సవాలు, గ్రంథాలయ వారోత్సవాలు

వరంగల్, నవంబరు 25

బలహీనవర్గాలకు రుణ సహాయ పథకం క్రింద, వరంగల్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు యీనెల 19 వ తేదీన 150 మందికి రు. 220 లక్షల మేరకు రుణాలను పంపిణీ చేసింది.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి జన్మదినోత్సవాన్ని బలహీనవర్గాల దినంగా పాటించి యీ రుణాలను పంపిణీ చేయటం జరిగింది.

ఈ సందర్భంగా బ్యాంకు ఆవరణలో జరిగిన సభకు పురప్రముఖులు, స్థానిక శాసనసభ్యులు తదితరులు హాజరయ్యారు. సభకు జిల్లా కలెక్టర్ శ్రీ యస్. రే అధ్యక్షత వహించారు.

అతిథులకు బ్యాంక్ మేనేజర్ శ్రీ యస్. రామేశమ్ స్వాగతం చెప్పారు.

శాసన సభ్యులు శ్రీ టి. పురుషోత్తమరావు ప్రసంగిస్తూ బ్యాంకు చేపట్టిన లక్ష్యాలను ప్రశంసించారు.

వరంగల్‌జిల్లా సహకార మార్కెటింగు సొసైటి అధ్యక్షులు శ్రీ.పి. జనార్దనరెడ్డి మాట్లాడుతూ జాతీయ ఆర్థిక పరిస్థితి అభివృద్ధికి బ్యాంక్ ఉద్యోగులుచేసిన కృషినికొనియాడారు. బ్యాంక్ వుద్యోగులుచేసిన తీవ్రమయిన కృషి మంచి ఫలితాల నిస్తున్నదని, డిపాజిట్ల సమీకరణకు కూడా యిది తోడ్పడుతున్నదని చెప్పారు.

వాణిజ్యమండలిఅధ్యక్షులుశ్రీఆర్.మృత్యుంజయ ప్రసంగిస్తూబ్యాంకుల జాతీయకరణ సమయంలో బ్యాంక్ ఉద్యోగులు నిర్వహించిన పాత్రను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హౌసింగ్, వ్యవసాయ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. ధర్మారెడ్డి రుణాలను పంపిణీ చేశారు. తిరిగి డబ్బు చెల్లింపులో జాగ్రత్త వహించవలసిందిగా రుణ గ్రహీతలను కోరారు. గ్రామీణ పేదలకు సహాయం చేసేందుకు ఏర్పడుతున్న గ్రామీణ బ్యాంకుల పాత్రను వివరిస్తూ కేవలం సహకార రంగంపైనే ఆధారపడక 20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద సహాయం చేసేందుకు ముందుకు వస్తున్న జాతీయబ్యాంకుల వనరులను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు.

రక్తదానం

ఈ సందర్భంగానే 15 మంది స్థానిక బ్యాంకు ఉద్యోగులు రక్తదానం చేశారు. స్టాఫ్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు.

బ్యాంక్ వినియోగదార్ల సంఘం వూరేగింపు

వరంగల్ పట్టణ బ్యాంక్ వినియోగదార్ల సంఘం ఆధ్వర్యాన యీ నెల 20వ తేదీన పట్టణంలో పెద్ద వూరేగింపు జరిగింది.

పోచమ్మ మైదానంనుండి ప్రారంభమైన వూరేగింపు వరంగల్ చౌరాస్తాకు చేరుకున్న తర్వాత సంఘంఅధ్యక్షులు శ్రీ యం. వీరస్వామి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. రవీందర్ ప్రారంభంలో సభ ఉద్దేశాన్ని వివరిస్తూ సభికులకు స్వాగతం చెప్పారు.

సభలో పాల్గొన్న వారిలో కెనరాబ్యాంక్ మేనేజర్ శ్రీ బి. డి. మాల్యా, కలెక్టర్ శ్రీ ఎస్. రే, బ్యాంక్ వినియోగదార్లసంఘం ఉపాధ్యక్షులు శ్రీ యం కాళిదాసు, శ్రీ ముచెర్ల సత్యనారాయణ ప్రభృతులున్నారు.

ఈ సభలో కెనరా బ్యాంకు కేటాయించిన రు. 40 వేల రుణాలను హౌసింగ్ శాఖమంత్రి శ్రీ ధర్మారెడ్డి 101 మందికి పంపిణీచేశారు. బలహీన వర్గాలకు సహాయం చేయడంలో బ్యాంక్ వినియోగదార్ల సంఘం చేసినకృషిని ప్రశంసిస్తూ ప్రతి తాలూకా స్థాయిలో ఇటువంటి సంఘం వుండాలని సూచించారు. వ్యవసాయం మొదలైన రంగాలకు సహాయం చేసేందుకు గాను జాతీయబ్యాంకులు తమ బ్రాంచీలను గ్రామాలకు కూడా విస్తరించగలవనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

బలహీన వర్గాలకు సహాయం చేయటంలో తన సంతృప్తిని కెనరాబ్యాంకు మేనేజర్ శ్రీ బి డి. మాల్యా వ్యక్తం చేశారు ఇప్పటి వరకు బ్యాంక్ బలహీనవర్గాలకు రు. 8.20 లక్షల రుణాలను పంపిణీ చేసిందని వివరించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ దినం పాటింపు

గుంతకల్, నవంబర్ 22

గుంతకల్ పట్టణ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు కమిటీ ఆధ్వర్యాన ప్రధాని శ్రీమతి గాంధి జన్మదినోత్సవ సందర్భాన యీ నెల 19 న ప్రజాస్వామ్య పరిరక్షణ దినాన్ని పాటించటం జరిగింది.

ఈ సందర్భంగా శ్రీ జి. యస్. రాము అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో డి.సి సి ఉపాధ్యక్షులు శ్రీ బి. గోపాలకృష్ణ, యస్. యఫ్ ఐ ఆర్. నాయకులు శ్రీ కె.జయరాం, ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ జె టి. సురేష్‌లు ప్రజాస్వామ్య విశిష్టతను, ఆర్థిక కార్యక్రమం అమలు తీరును వివరిస్తూ ప్రసంగించారు.

ఇండ్లస్థలాల పంపిణీపై పట్టణంలో సదస్సును నిర్వహించాలని కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.యస్. మహబూబ్ సూచించారు,

గోదావరి ఖనిలో యువజనులచే సామ్రాజ్యవాద వ్యతిరేక దినం

గోదావరిఖని, నవంబరు 25

రాష్ట్ర యువజన సమాఖ్య పిలుపుమేరకు గోదావరి ఖనిలో ఈ నెల 16 న సామ్రాజ్యవాద వ్యతిరేక దినోత్సవం పాటించబడింది.

ఈ సందర్భంగా అశోక్‌టాకీస్‌లో జరిగిన సమావేశానికి శ్రీ యం. రాజనర్సు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎం. నారాయణ, డి. లోకనాథం ప్రసంగిస్తూ, సామ్రాజ్యవాదుల కుట్రలనట్ల యువకులు అప్రమత్తంగా వుండాలని కోరారు. డిగోగార్షియాలో అమెరికా నౌకా స్థావరంవల్ల ఏర్పడనున్న ప్రమాదాన్ని వివరించారు.

శ్రీ యం. భాస్కరరావు, శ్రీ వర్సు రాజలింగయ్య సందేశాలిచ్చారు.

విద్యార్థి ఫెడరేషన్ సమావేశం

గోదావరిఖని విద్యార్థి ఫెడరేషన్ శాఖ ఆధ్వర్యాన ఈనెల 17 న జరిగిన సమావేశానికి మహమ్మద్ జహంగీరు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ రాం నర్సింహారావు ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థుల కర్తవ్యాలను, ప్రస్తుత విద్యా విధానాన్ని సవరించవలసిన ఆవశ్యకతను వివరించారు.

విద్యార్థి సమస్యల పరిష్కారానికి గట్టి కృషి సల్పేందుకు ఫెడరేషన్ సభ్యత్వాన్ని పెంపుచేసి పటిష్టవంతం చేయవలసిందిగా కోరారు.

శ్రీ ఎ. జగన్‌మోహన్, శ్రీ ఎ. లక్ష్మీనారాయణ విద్యార్థుల సమస్యలపై ప్రసంగించారు,

అనంతరం పట్టణ శాఖ అధ్యక్షులుగా శ్రీ ఎ. జగన్‌మోహన్, ఉపాధ్యక్షులుగా శ్రీ పి అర్జున్, కార్యదర్శిగా శ్రీ జహంగీర్ సహాయ కార్యదర్శిగా శ్రీ యం. లక్ష్మీనారాయణలను సమావేశం ఎన్నుకొంది,

గన్నవరం తహశీల్దార్‌కు విద్యార్థి ఫెడరేషన్ మెమోరాండం

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్‌పిలుపుమేరకు పాఠ్యగ్రంథాలలో ప్రజాస్వామ్య, సోషలిస్టు వ్యతిరేక అంశాలను తొలగించాలని పాఠ్యగ్రంథాల నిర్ణాయక కమిటీలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలని పాఠ్యగ్రంథాలను సులభశైలిలో అనువదించాలనికోరుతూ గన్నవరం విద్యార్థి ఫెడరేషన్ శాఖ తహశీల్దార్‌కు సమర్పించిన ఒక మెమోరాండంలో విజ్ఞప్తి చేసింది.

తహశీల్దార్‌ను కలుసుకున్నవారిలో శ్రీయుతులు రాజేంద్రప్రసాద్, శేషుకుమార్, టి. ప్రసాద్, దేవిప్రసాద్, విక్టర్‌బాబు, సూర్యనారాయణ వున్నారు.

విజయవాడ సబ్‌కలెక్టర్‌కు మెమోరాండం

గ్రంథాలలోగల సోషలిస్టు, ప్రజాస్వామ్య వ్యతిరేక అంశాలను తొలగించాల్సిందిగా కోరుతూ విజయవాడ సబ్‌కలెక్టర్‌కు విద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధివర్గం మెమోరాండం సమర్పించింది.

పాఠ్యగ్రంథాల నిర్ణాయక కమిటీలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలని సులభశైలిలో అనువాదాలు చేయాలనికూడా ఆ మెమోరాండంలో కోరారు.

సబ్ కలెక్టర్‌ను కలుసుకున్న వారిలో శ్రీయుతులు కె. సుబ్బరాజు డి.సుందరయ్య రూప్‌కుమార్, డి. రామలింగరాజు, గోపీనాథ్, నాగమల్లేశ్వరరావు, అజయ్‌కుమార్, కుమారి వనజ వున్నారు.

చిత్రకళా ప్రదర్శన

వెల్లటూరు, నవంబర్ 22

వచ్చే సంవత్సరం ఏప్రిల్‌లో అఖిల భారత బాలల చిత్రకళా ప్రదర్శనను, ఔత్సాహిక చిత్రకళా ప్రదర్శనను నిర్వహించాలని ఇటీవల జరిగిన నవరంగ్ చిత్ర కళానికేతన సప్తమ సర్వసభ్యసమావేశం నిర్ణయించింది.

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో శ్రీ మోటూరు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన యీ సమావేశం వచ్చే 3 సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

పొట్టి శ్రీరాములు విగ్రహ ప్రతిష్ట

పెద్దాపురం, నవంబరు 22

వత్తిపాడు తాలూకా లింగంపర్తి గ్రామంలో ఈ నెల 17 న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఏలేశ్వరం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు శ్రీవాగు వీర్రాజు విగ్రహాన్ని ప్రతిష్టించారు.

సర్పంచ్ శ్రీ పరుపుల అప్పలరాజు దంపతులు యీ కార్యక్రమం జరిపించారు. ఈ సందర్భంగా రామాలయం వద్ద వెయ్యి మందికి నాగవంశ సంఘంవారు పేదలకు అన్నదానం చేయించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నీటి పారుదల విద్యుచ్ఛక్తిశాఖ సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము
ఇరిగేషన్ సర్కిలు గుంటూరు

టెండరు నోటీసు

No/SE/DB / D6/71 13/76.77 2375M Dt17.11.76

1 ఈ దిగువ నుదహరించిన పనికి లంప్సము ఫారములలో సీల్డు టెండర్లు రిజిష్టర్డు సివిల్ కంట్రాక్టర్ల నుండి పేర్కొంది ఫరములు నుండి దిగువ సంతకదారుచే 9.12 76 సాయంత్రము 3.00 గంటల వరకు తీసుకొని అదేరోజు సాయంత్రము4.00 గంటలకు గుంటూరు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తెరువబడును.

వరుస నెంబరు	పని పేరు	టెండరు పెట్టుటకు అర్హతగల కంట్రాక్టరు	దరావత్తు సొమ్ము	బ్యాంకు గ్యారంటీ ఇవ్వవలసినదబ్బు	పని పూర్తి చేయవలసిన కాలము	అమ్మకపు పన్నుతో సహా టెండరు షెడ్యూలు ఖరీదు వాపసు చేయ్యబడదు
1.	ప్రకాశంజిల్లా మార్కాపురం తాలూకా పెద బొమ్మలాపురం వద్దనున్న రాళ్ళవాగు మీద రిజర్వాయరు నిర్మించుట. సబ్‌వర్కు: మెయిన్ చానల్ ఎడమ భాగము త్రవ్వుట. లైనింగు చేయుట. క్రాస్ మాజనరీక్రాస్ డ్రైనేజి పనులను నిర్మించుట మరియు తంబలంపల్లి హైలెవెల్ బ్రాంచ్ ఛానల్ మీ. 0.00 నుండి 27.00 మీ. త్రవ్వుట, లైనింగు చేయుట. క్రాస్ మాజనరీ క్రాస్‌డ్రైనేజిపనులనునిర్మించుట.	II క్లాసు మరియు ఆ పైన	రు. 10,530/-	రు. 7020/-	9 నెలలు	రు. 62.43

2. టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు ఈ కార్యాలయములో 30.11.76 వరకు ఆఫీసు పనిచేయు దినములలో ఉదయం 10.30 గంటలనుండి సాయంత్రము 5 గంటలవరకు తీసుకొన బడును. వదరుతేదీ తర్వాతచేరు దరఖాస్తులు అంగీకరించబడవు. దరఖాస్తుదారులు నదరు దరఖాస్తునకు తాము రిజిష్టరు కంట్రాక్టరు అయిన విషయము తెలుపుకొను నకలు జతపరచవలెను. లేదా టెండరు షెడ్యూలు తీసుకొను లోపల ఇవ్వవలెను. లేనిఎడల టెండరు షెడ్యూల్సు ఇవ్వబడవు. సరిఅయిన చలానా లేకుండా ఇచ్చు దరఖాస్తులు అంగీకరించ బడవు.

3 టెండరు షెడ్యూల్సు సూపరింటెండింగు ఇంజనీరు గుంటూరు వారి కార్యాలయమునందు 1.12.76 నుండి 4.12.76 వరకు ఆఫీసు పనిచేయు దినములలో ఉదయము 10.30 గంటలనుండి సాయంత్రము 5 గంటల వరకు అమ్మబడును.

4, టెండరు షెడ్యూల్సు ఖరీదు 882 క్యాష్ రెమిటెన్స్ పి. డబ్ల్యు. డి. రెమిటెన్స్ iii అదరురెమిటెన్సెస్ టు ది క్రెడిట్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్పెషల్ డివిజను మార్కాపురం వారిపేర సబ్ ట్రెజరీలో చెల్లించి సదరు చలానాను టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొను దరఖాస్తునకు జతపరచ వలెను. టెండరు షెడ్యూలు స్వయముగా గాని అధికారము పొందిన ఏజంట్లద్వారాగాని పొందవచ్చును. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు. టెండరు షెడ్యూల్సు పోస్టుద్వారా పంపబడవు.

5. ఎట్టి కారణము తెలుపకుండా ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లనైనను ఏ దశయందైనా నిరాకరించుటకు గుంటూరు ఇరిగేషన్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వార్కి సంపూర్ణాధికారము కలదు.

6 ఇతర వివరములను సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయమునందు ఆఫీసు పనిచేయు దినములలో తెలుసు కొనవచ్చును.

(సం) ఎ. కె. రాజు
సూపరింటెండింగు ఇంజనీరు
ఇరిగేషన్ సర్కిలు, గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు శాఖ (ఇరిగేషన్ బ్రాంచి)

చిట్ టెండరునోటీసు

నెం. 40/1976-77

ఈ క్రింద తెలియజేయబడిన పనులకు సీలువేసిన టెండర్లు పి.డబ్ల్యు.డి. రిజిష్టర్డు కాంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధిచెందిన సంస్థలనుండి కోరబడుచున్నవి.

వరుస నెంబరు	పని పేరు	కాంట్రాక్టు మొత్తం (లక్షలరూపాయలలో)	కాంట్రాక్టు పద్ధతి	ఎర్నెస్టుమనీ డిపాజిట్: 1½% చలానా లేక డి. డి.రూపంలో	ఎర్నెస్టుమనీ డిపాజిట్: ఎగ్రిమెంటుసమయంలో 1% కొవ్వున బ్యాంకు గ్యారంటీ రూపంలో	సేల్సుటాక్సుతో కలుపుకొని టెండరు షెడ్యూళ్ళ ఖరీదు దరఖాస్తు సమయంలో దాఖలు చేయాలి	పని పూర్తిచేయవలసిన కాలం	అభ్యర్థనకు చివరి తేదీ	టెండరు డాక్యుమెంట్లు సప్లయి చేయు తేదీ	టెండర్లు స్వీకరించు తేదీ	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు చెల్లించవలసిన ఇ. ఇ.	టెండరు పెట్టుటకు అర్హతగల తరగతి కాంట్రాక్టర్లు
1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)	(13)
1.	వరంగల్ జిల్లా ములుగు తాలూకా గంగరగూడెం గ్రామం వద్ద బొజ్జెర వాగుకు అడ్డంగా చెరువు నిర్మాణం	5.60	ఎల్. ఎస్.	రు. 8,400/-	రు. 5,600/-	రు. పై. 52.20	ఒక సంవత్సర కాలం	1.12.76	3.12.76 మరియు 4.12.76	1.12.76	ఇ. ఇ. బి. బి. డివిజన్ వరంగల్	II క్లాసు ఆపైన
2.	వరంగల్ జిల్లా, ములుగు తాలూకా కన్నాయి గూడెం గ్రామం పాడేరు చేరువు పడిన పెద్ద గండిని పూడ్చుట.	5.72	ఎల్. ఎస్.	8,580/-	5.720/-	52-20	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
3.	వరంగల్ జిల్లా ములుగు తాలూకా ఏటూరు గ్రామం ఏటూరు వాగుకు అడ్డంగా చెరువు నిర్మాణం.	3. 3	ఎల్. ఎస్.	5,445/-	3,630/-	52.20	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	III క్లాసు ఆపైన

1. టెండర్లు పైన కాలం నెంబరు 11 లో తెలియజేయబడిన తేదీన సాయంత్రం 3 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 3.30 గంటలకు తెరువబడును.

2. పైన కాలం నెంబరు 11 లో తెలియజేయబడిన టెండర్లు స్వీకరించు చివరి తేదీ ప్రభుత్వ శెలవురోజు అయినట్లయితే టెండర్లు ఆ తరువాత పనిరోజున తీసుకొన బడును.

3. టెండరు డాక్యుమెంట్లు పైన కాలం నెంబరు 10 లో తెలియజేయబడిన తేదీలలో ఆఫీసు పనివేళలలో కాలం నెంబరు 7 లో తెలియజేయబడిన టెండరు షెడ్యూళ్ళ ఖరీదు బ్యాంకు చెక్ ట్రెజరీ చలాను రూపంలో చెల్లించి పొందవచ్చును. ఎట్టి పరిస్థితిలోనూ ఈ మొత్తం తిరిగి ఇవ్వబడదు. టెండరు డాక్యుమెంట్ల సప్లయి కొరకు చలానులో పూర్తి చేయవలసిన అకౌంటు హెడ్ ఈ క్రింద నీయబడినది:

మేజర్ హెడ్ :- 882 క్యాష్ రెమిటెన్స్ అడ్జెస్టుమెంట్ బిట్విన్ ఆఫీసెస్ రెండరింగ్ అకౌంట్ టు సేమ్ ఎ. జి. ఎ. పి. | అండ్ ఎ.జి. ఎ. పి. ||.
మైనర్ హెడ్ :- (బి) పి. డబ్ల్యుడి. రెమిటెన్సెస్ ఇన్ ఫేవర్ ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (నోటీసుకోని కాలంనెంబరు 12 లో తెలిపిన విధంగా) టువర్డ్సు ది కాస్ట్ ఆఫ్ టెండరు డాక్యుమెంట్స్ పర్ ది వర్క్సు ఆఫ్ (పైన కాలం నెంబరు 2 లో తెలిపిన విధంగా)
(III అదర్ రెమిటెన్సెస్ (బి) అయిటమ్స్ అడ్జెస్టబుల్ బై ది పి. డబ్ల్యు. డి. ఆఫీసర్స్).

4. అభిలాషగల టెండరుదారు రిజిస్ట్రేషన్ ఆరర్సు కాపీని అభ్యర్థనకు జతపరచి పంపాలి.

5. అభ్యర్థనకు గతంలో ఇరిగేషన్ పనిలో అనుభవానికి సంబంధించిన స్పష్టమైన ధృవ పత్రాన్ని జతపరచి పంపాలి. తగ అనుభవంలేని కాంట్రాక్టర్లు దరఖాస్తు చేయరాదు.

(సం.) జీవన్‌సింగ్
సూపరింటెండింగ్ ఇంజనీర్
పి. డబ్ల్యు. డి. ఇరిగేషన్ సర్కిల్, వరంగల్

Dipr 1941/76

విజయవాడ పట్టణ మహిళా సమాఖ్య మహాసభలో ప్రసంగిస్తున్న ప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జుల సరళాదేవి

తుపానువల్ల మద్రాసులో రెండు లక్షల మంది నిర్వాసితులు

మద్రాసు, నవంబరు 25

ఈ తుఫానువల్ల 2 లక్షల మంది నిర్వాసితులయ్యారని తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కార్తికేయన్ నేటి రాత్రి పత్రికల వారికి చెప్పారు.

ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలిసి తాను నిర్వహించిన సహాయ కార్యక్రమాలను సమీక్షిస్తూ నగరానికి తుపాను ప్రమాదం తప్పిందన్నారు.

నాలుగు పెద్ద కాలనీల్లో పైన, కొట్టువుపురం, కొరట్టూర్ సంపమ్, పాత చైదాపేట లలో రక్షణ కార్యక్రమాలను చేపట్టామని దాదాపు 50 కి పైగా యాంత్రిక పడవలను సిటీలో చిక్కుకున్నవారి రక్షణార్థం ప్రవేశ పెట్టామని ఆయన అన్నారు. రక్షణ శాఖకు చెందిన పడవలను కూడా పనిలో పెట్టామన్నారు.

భారీవర్షాలకు మురికివాడ లలో నివసించే రెండు లక్షల మంది గురయ్యారని అన్నారు. మద్రాసు రేవులోగల ప్రమాద హెచ్చరికను దించివేశారు. అడయారునది పొంగినందువల్ల కొత్తూరుపురం కాలనీ వరదపాలైందని ఆయన అన్నారు.

నందనం, కొత్తూరుపురం, అన్నా నగర్ లో బహు అంతస్తుల భవనాల్లోని క్రింది అంతస్తుల్లో నివసిస్తున్నవారు వరద నీటికి గురికాకుండా పై అంతస్తులకు వెళ్ళిపోయారని శ్రీ కార్తికేయన్ తెలిపారు.

వివిధచోట్ల రైళ్ళను నిలిపివేసిన వివరాలు

హైదరాబాద్, నవంబర్ 25

తుఫాన్ ఫలితంగా ఆయా స్టేషన్లలో నిలిపివేసిన రైలు ప్రయాణీకులకు సౌకర్యాల నిమిత్తం సీనియర్ రైల్వే అధికార్లను నియమించినట్లు దక్షిణ మధ్య రైల్వే నేడు ప్రకటించింది

నిన్న మద్రాసు నుండి బయలుదేరిన మద్రాసు - హైదరాబాద్, మద్రాసు - న్యూఢిల్లీ గ్రాండ్ ట్రంకు ఎక్స్ ప్రెస్, మద్రాసు బీచ్-కాకినాడ ఎక్స్ ప్రెస్ రైళ్ళను తిరిగి మద్రాసు స్టేషన్ కు మరలించారు.

నిన్న బయలుదేర వలసిన మద్రాసు హౌరా మెయిల్ ను రద్దు చేశారు. తిరుపతి ఎక్స్ ప్రెస్ ను గూడూరులో నిలుపు చేశారు. హైదరాబాద్ - మద్రాసు ఎక్స్ ప్రెస్, న్యూఢిల్లీ - మద్రాసు ఎక్స్ ప్రెస్ లను నెల్లూరులో నిలిపివేశారు.

తమిళనాడు ఎక్స్ ప్రెస్ ను ఒంగోలులోను, బొకారో ఎక్స్ ప్రెస్ ను చిత్రగుంటలోను ఆపివేశారు.

పూరి-రేణిగుంట ఎక్స్ ప్రెస్ బాపట్లవద్ద, హజరత్ నిజాముద్దీన్ - మద్రాసు లింక్ ఎక్స్ ప్రెస్, హౌరా - మద్రాసు జనతా ఎక్స్ ప్రెస్ లను తెనాలి స్టేషన్లో ఆపు చేశారు

కాకినాడ - మద్రాసు బీచ్ ఎక్స్ ప్రెస్ ను విజయవాడ - కాకినాడల మధ్య మాత్రమే నడుపుతారు అమరావతి మీటర్ గేజ్ ఎక్స్ ప్రెస్ ను రద్దు చేశారు.

బొంబాయి-మద్రాసు మెయిళ్ళను, ఎక్స్ ప్రెస్ లను గుంతకల్ లో నిలిపివేశారు తెగిపోయిన రైల్వేలైన్ల రిపేరీ చేయించడానికి సీనియర్ అధికారులు వెళ్ళారు

35 శాతం ఎన్.సి.సి. యూనిట్ల తగ్గింపు

కేంద్రప్రభుత్వ నిర్ణయం

గుంటూరు, నవంబరు 25

యన్. సి. సి. విభాగాలలో దేశవ్యాపితంగా 35 శాతం తగ్గించుటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ తగ్గింపు 1977 ప్రారంభంనుంచి అమలు జరుగుతుందని ఎయిర్ కమెడోర్ యన్. సి. సి. డైరెక్టర్ శ్రీ ఆర్. సి. సుచ్ హంతి నిన్న గుంటూరులో ప్రాతికేయుల సమావేశంలో తెలియజేశారు.

వారితో గుంటూరు యన్.సి.సి.కమాండర్ లెఫ్టినెంట్ కల్నల్ శ్రీ ముక్తార్ సింగ్ షైఖా, ఇతర ఆఫీసర్లు వున్నారు,

రాష్ట్రంలో వున్న 71 యన్. సి. సి. యూనిట్లలో 30 యూనిట్లు రద్దు చేయనున్నట్లు పేర్కొని, ముఖ్యంగా డ్రైవర్లు, అన్కర్లు, అటెండర్లు మినిస్టీరియల్ గుమస్తాల్ని తగ్గించబడతారని అన్నారు.

దేశవ్యాపితంగా యన్. సి. సి కేడెట్ల నిర్వహణకు 66 కోట్ల రూపాయలు ఖర్చగుతున్నవని అంధ్రప్రదేశ్ లో 27 కోట్ల రూపాయలు సాలీనా ఖర్చగుతున్నవని శ్రీ సుచ్ హంతి తెలియాచేశారు,

యన్. సి. సి ఆదర్శాలు, ఆశయాలు, ప్రయోజనాలు పునర్నిర్మించాలన్న మహాజన్ కమిటీ నివేదికననుసరించి యన్. సి. సి యూనిట్ల తగ్గింపుకై కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

ముఖ్యంగా ఆర్టిలరీ, ఇంజనీరింగ్, సిగ్నలింగ్, ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్, మెడికల్ యూనిట్ల రద్దుకు నిర్ణయించినట్లు శ్రీ సుచ్ హంతి వివరించారు

యన్. సి. సి. నుంచి రిట్రెంచి అయిన వుద్యోగులకు తర్వాత ప్రభుత్వ రంగాలలో వచ్చు ఖాళీలలో ప్రాధాన్యమివ్వనున్నట్లు చెప్పారు.

గుంటూరు జిల్లాలో 25,212 సంతాన నిరోధక ఆపరేషన్లు

గుంటూరు, నవంబరు 26

గుంటూరుజిల్లా కలెక్టర్, జిల్లా కుటుంబ నియంత్రణ కమిటీ అధ్యక్షులు శ్రీ ఆర్. కుప్పురావు జిల్లాలో కుటుంబ నియంత్రణ కార్యక్రమ అభివృద్ధిని ఈనెల 23వ తేదీన జరిగిన సమావేశంలో సమీక్షిస్తూ 1976 ఏప్రిల్ 1 వ తేదీనుంచి నవంబరు 20 వరకు 25 212 స్టెరిలైజేషన్ ఆపరేషనులు జరిగాయనిపేర్కొన్నారు.

ఈ నెలాఖరుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన 26000 ఆపరేషన్లు పూర్తి అవుతాయని జిల్లా కలెక్టరు తెలిపారు.

ప్రారంభంలో అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి సోమసుందరం బ్లాకుల స్థాయిలో జరిగిన కుటుంబ నియంత్రణ కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ 21 పంచాయితీ సమితులలో 13 సమితులు 970 అక్టోబరు మాసాంతమునకు నిర్ణయించిన కోటాను నూటికి నూరు శాతం పూర్తి చేసి అధిగమించినవని అన్నారు

తాడికొండ సమితి 128 శాతం, మంగళగిరి 121 శాతం, తెనాలి 122 శాతం పూర్తి చేసి జిల్లాలో మూడు ప్రథమ స్థానాలను ఆక్రమించాయి

నూతక్కి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొదటి 7 నెలలో 1292 స్టెరిలైజేషను ఆపరేషను పూర్తి చేసి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆదర్శప్రాయమైనదని శ్రీ సోమసుందరం అభినందించారు. (వి. వి.)

కోస్తా అంతటా భారీ వర్షాలు

రేవులలో ప్రమాద హెచ్చరికలు

విశాఖపట్నం, నవంబరు 25

విశాఖపట్నంలో నేటి మధ్యాహ్నంనుండి కురిసిన భారీ వర్షం ఫలితంగా జనజీవనం స్తంభించిపోయింది. ఆంధ్రలోని అన్ని ఓడరేవుల్లో ప్రమాద హెచ్చరికలు చేశారు.

పట్టణంలో అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి, రాష్ట్రంలోని కోస్తా జిల్లాలన్నింటిలో భారీవర్షాలు కురిశాయి

టెలిఫోన్, టెలికమ్యూనికేషన్స్ సౌకర్యాలకు కూడా విఘాతం కలిగింది. రానున్న 24 గంటల్లో ఆంధ్ర తీరప్రాంతాల్లో చెదురు మదురుగా వర్షాలు కురిసే సూచనలున్నాయి.

నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో విస్తృతంగా కొద్దిపాటి మొదలుకొని భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి మిగతా కోస్తా ఆంధ్రలోనూ, రాయలసీమలోనూ విస్తృతంగానూ అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

వచ్చే 24 గంటల్లో ఋతుపవనం బలహీన పడనున్నట్లు తుఫాన్, వాతావరణ పరిశోధనా సంస్థలు తెలిపాయి మచిలీపట్నంలో 2 సెం. మీ ఒంగోలు, కాకినాడల్లో 1 సెం మీ. చొప్పున వర్షపాతం రికార్డు అయింది.

తిరుపతిలో గోడ కూలి ఇద్దరు మృతి

హైదరాబాదు నవంబరు 25

భారీ వర్షాలమూలంగా చిత్తూరుజిల్లా, తిరుపతి సబ్-జైలు గోడకూలిన ఫలితంగా ఒక స్త్రీ, బాలుడు మృతిచెందారు. మరో ఐదుగురు గాయపడ్డారని నేడిక్కడి పోలీసులు తెలిపారు.

గోడకు ఆనుకొని నాలుగు గుడిసెలున్నాయని, గోడకూలినపుడు తప్పించుకొనేందుకు ప్రయత్నించే సమయంలోనే ఈ ఘటన జరిగినట్లు పోలీసు రిపోర్టుతెలిపింది. ముగ్గురు పురుషులను, యిద్దరు మహిళలను వెలికితీసి ఆసుపత్రితో చేర్చారు. మృతుల కళేబరాలను ఇంకా వెలికితీయవలసివుంది.

గుంటూరుజిల్లాలో శ్రీ నరసారెడ్డి పర్యటన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, నవంబరు 25

కృష్ణా పశ్చిమ జిల్లాలలో ఇటీవల వర్షాల వలన పంటలు ఏ విధంగా వున్నదీ గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ కుప్పురావుద్వారా ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి తెలుసుకున్నారు

మంత్రి రేపు ఉదయంనుండి తెనాలి, రేపల్లె, బాపట్ల తాలూకాల్లోను అవసరమయితే ఇతర ప్రాంతాల్లోను పర్యటించి దెబ్బతిన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించనున్నారు

ప్రభుత్వానికి అందచేసే నివేదికను సిద్ధపరచామని పంటలు పూర్తిగా దెబ్బతిన్న ప్రదేశాల్లో నూరు శాతం శిస్తు రెమిషన్, తక్కినచోట్ల అనుగుణమైన రెమిషన్ సిఫారసు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

నష్టపడినవారికి సహాయ కార్యక్రమాలు సిద్ధపరుస్తున్నామూ, అదీ విషయం హైదరాబాదులో నిర్ణయం జరగవలసి వుంటుందని కలెక్టర్ తెలిపారు.

గుంటూరులో వర్ణాంతర వివాహం

గుంటూరు, నవంబరు 25

ఇందిరా నవసమాజ నిర్మాణ సమితి ఆధ్వర్యాన శ్రీ వరహాభట్ల సత్యనారాయణ మూర్తికి, కుమారి దంపు వెంకాయమ్మలకు నిన్న గుంటూరులో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వర్ణాంతర వివాహం జరిగింది. వరుడు బ్రాహ్మణ కులస్థుడు, వధువు కమ్మ కులస్థురాలు.

వధూవరులను అభినందిస్తూ సర్వశ్రీ యల్. ఈశ్వరరావు, అక్కరాజు సూర్యనారాయణ శర్మ, చదలవాడ జయరాంబాబు, బత్తుల వెంకటరత్నం, గుడివాడ వెంకట గోపాలకృష్ణమూర్తి, యస్.యస్ బి యు. నాయుడు, గిందం కృష్ణ లు ప్రసంగించారు

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. బి. పి. నాయర్, డి. వై యస్ పి శ్రీ టి యస్. శ్రీనివాసులు, సోషల్ వెల్ ఫేర్ ఆఫీసర్ శ్రీ బి. కృష్ణమూర్తి, టి. జె. పి యస్. కళాశాల అధ్యాపకులు శ్రీ టి ఉమామహేశ్వరరావులు వధూవరులను అభినందించి ఆశీర్వదించారు (వి. వి.)

'మృదంగ బోధిని' ఆవిష్కరణ

విజయవాడ, నవంబరు 24

సంగీత విద్వాంసులు మహదేవ రాధాకృష్ణరాజు రచించిద "మృదంగ బోధిని" పుస్తకాన్ని పద్మశ్రీ బాలమురళీకృష్ణ నేడిక్కడ ఆవిష్కరించారు.

లక్ష్య, లక్షణాలతో అపారమైన అనుభవంగల శ్రీ రాధాకృష్ణరాజురచించిన యీ పుస్తకం సంగీతంపట్ల ఆసక్తిగలవారికి ఎంతగానో ఉపకరించ గలదని ఆవిష్కరణ సభలో ప్రసంగించిన వక్తలు అభిప్రాయపడ్డారు.

నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ వి. బాలయ్య ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహించారు ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ద్వారం భావనారాయణ, శ్రీ యస్. సిహెచ్. కృష్ణమాచార్యులు, శ్రీ ఎండమూడి రామమోహన రావు శ్రీ అన్నవరపు రామస్వామి పుస్తక విశిష్టతను వివరించారు. శ్రీ రాధాకృష్ణ రాజును అభినందించారు.

పునరావాసశాఖలో హిందీ సలహా కమిటీ

న్యూఢిల్లీ, నవంబరు 25

కేంద్ర పౌర సరఫరా, పునరావాసశాఖలో హిందీ సలహా కమిటీని ఏర్పాటు చేశారు

పునరావాస శాఖమంత్రి శ్రీరామ్ నివాస్ మీర్ధా ఈ కమిటీకి అధ్యక్షులుగా వుంటారు.

ప్రభుత్వం హిందీలో జరిపే కార్యకలాపాలకు ఈ కమిటీ సలహాలిస్తుంది.

అలీన ఐక్య వార్తా సంస్థకు విస్తృతమైన పునాది : యూనస్ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 24

భారత్ కూ, అలీన దేశాలకూ మరిన్ని వార్తలు వచ్చే "పెద్దపునాదిని సృష్టించేందుకు యత్నిస్తున్నాం' అని ప్రధాని ప్రత్యేక దూత మహమ్మద్ యూనస్ నేడిక్కడ అన్నారు.

ప్రస్తుతమున్న పశ్చిమ వార్తా సంస్థలను తొలగించడం మా ఉద్దేశం కాదు. ఆసంస్థల "స్వార్థ ప్రయోజనాలు" వాటికున్నాయి ప్రజలకు మరిన్ని వార్తలు తెలిసే కొత్త వనరులు కల్పించడం తమ లక్ష్యమన్నారు

అలీన ఐక్యవార్తాసంస్థ సమన్వయకమిటీ అధ్యక్షుడయిన శ్రీ యూనస్ ఢిల్లీ రోటరీ క్లబ్ లో నేడు ప్రసంగించారు.

సమీకృత జాతీయ వార్తా సంస్థగా సమాచార్ ను రూపొందించేందుకు తమ చర్యలను వివరించారు. వచ్చే ఏడాది మార్చి మాసాంతానికి ప్రపంచంలో అనేక ప్రాంతాలకు 20 మందిని (విలేకరులను) ఈ సంస్థ పంపుతుంది.

1977 ముగిసే నాటికి విదేశాలలో 50 కార్యాలయాలు స్థాపించాలని సమాచార్ ఆశిస్తోంది ఇందులో 15 ఆసియాలో, 15 ఆఫ్రికాలో 10 లాటిన్ అమెరికాలో, 10 యూరప్ లో ఉంటాయన్నారు.

అలీన వార్తాసంస్థ గురించి వివాదాలు సందేహాలు అలీన ప్రపంచంలో రాక వెలుపల వచ్చాయి మనకు మొత్తంగానే వార్త లండన్ లోనో పారిస్ లోనో మరో ఇతరచోట్లనో మార్పుపొందిరావడానికిబదులు ఇతర అలీన దేశాలకు నేరుగా వెళ్ళాలనీ వారి వార్తలు మనకు నేరుగారావాలని సహజంగా న్యాయంగా అనిపించింది" అన్నారు.

పశ్చిమ దేశాలు అందించే వార్తలలో లోటును ప్రస్తావిస్తూ 30 ఏళ్ళ క్రితం భారత్-పాకిస్తాన్ బంగ్లాదేశ్ లు ఒకే దేశమయినప్పటికీ ఈ దేశాల కవులు, రచయితలు, రాజకీయవేత్తల గురించి ఈ దేశాల ప్రజలకు చాల తక్కువ తెలుసునన్నారు.

మనకు ప్రజలకు మరింతగా తెలియజేయడానికే మేం యత్నిస్తున్నాం. ఇప్పుడున్న వనరుల నుండి, కొత్త వనరులనుండి వచ్చేదంతా వారు చదవ గలరు.

ఏ వార్తలు మంచివో, ఆసక్తికరంగా ఉంటాయో, ఏవి విశ్వాసనీయమైనవో వారు నిర్ణయించుకోగలరు".

"వార్తలు చెడ్డగా ఉండే, సంచలనాత్మకంగానో, నిందావ్యాఖ్యంగానో ఉండే మనదృష్టిని ఆకర్షిస్తాయని ఎవరి ఆరోగ్యం గురించో, ఎవరి మంచి పనుల గురించో రాసే వార్తలు ఎప్పుడే నచ్చవనీ గొప్ప పత్రికలవారూ పార్లమెంట్లవారూ చెప్పగా దానికి అనుగుణంగా మన మనస్సులు మారి ఉన్నాయి" అన్నారు.

ఫరక్కా సమస్యపై భారత్ వైఖరిని రుజువు చేసిన ఐ.రా.స. కమిటీ

న్యూఢిల్లీ, నవంబరు 25

ఫరక్కా సమస్యను ద్వైపక్షంగానే పరిష్కరించాలన్న భారత్ వైఖరిని ఐ రా స ప్రత్యేక రాజకీయ కమిటీ ప్రకటన రుజువు చేసింది

కమిటీలో ఈ సమస్య పరిష్కారానికి ఒక మార్గం వెదికేందుకు వారం రోజుల క్రితమే చర్చలు ప్రారంభమయ్యాయి.

సమస్య పట్ల తన వైఖరి గురించి భారత్ ఎలాంటి అస్పష్టత లేకుండా చర్చల పొడుగునా ఒకే ధోరణి చేపటింది ఈ సమస్యలో ఐ రా స గాని మరే మూడవ పక్షం గాని జోక్యం చేసుకుంటే ఎటిపరిస్థితుల్లో అంగీకరించ బోమని విస్పష్టంగా వెల్లడించిందని ఇక్కడి అధికార సమాచారం.

కమిటీ ప్రకటనలో తలపెట్టిన ఢాకా సమావేశం వివరాలన్నీ జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఈ సమస్యను తేల్చిన తర్వాతనే ప్రకటిస్తారు.

జనరల్ అసెంబ్లీ ప్లీనరీ సమావేశంలో రాజకీయ కమిటీ అధ్యక్షుడు ప్రకటన చదివిన తర్వాత సమస్య ముగిసినట్లు పరిగణించడం జనరల్ అసెంబ్లీసాంప్రదాయం ఈ అంశం పరిగణన ముగిసిందని అధ్యక్షుడుప్రకటించిన తర్వాతనే ఐ రా.స ఎజెండానుండితొలగించినట్లవుతుంది త్వరలో అధ్యక్ష ప్రకటన రాగలదను కుంటున్నారు.

ఒక అంశం పరిశీలన ప్లీనరీ సమావేశం ముగిసిన తర్వాత ప్రస్తుత జనరల్ అసెంబ్లీ సమావేశం పరిశీలనకు అది మళ్ళీ రాబోదు.

జనరల్ అసెంబ్లీ 32 వ సమావేశంలో కూడా ఈ సమస్యను తిరిగి చేపట్టే అవకాశం ప్రస్తుత ప్రకటనలో ఉండదు. వచ్చే సమావేశంలో ఇరుపక్షాలూ చర్చల పురోగతిని తెలిపే అవకాశం ఉంచుకుంది.

ఈ అంశంమీద చర్చకు ప్రత్యేక రాజకీయ కమిటీలో పెద్ద ఉత్సాహం కనిపించలేదని ఇక్కడికి అందిన అధికార సమాచారం తెలిపింది.

ఒక దశలో వక్తల జాబితాలో ఎవ్వరి పేరూ లేదు.

భారత్ సంప్రదించిన ప్రతినిధి వర్గాలూ, ప్రభుత్వాలన్నీ ఫరక్కా సమస్య ద్వైపక్షమయినదని అంగీకరించాయి. అలీన దేశాలు చేయూతనిచ్చిన ధోరణికి ఇక్కడి అధికార్లు కృతజ్ఞత తెలిపారు

అలీన కుటుంబంలోనే ఈ సమస్య పరిష్కారం కావాలని, రెండు సోదర దేశాలు అంగీకారానికి రావడంపట్ల ఐరాసలో అలీన బృందం అధ్యక్షుడు నెవిల్ కనకరత్నె (శ్రీలంక) హర్షం ప్రకటించారు.

విదేశాంగ మంత్రి చావన్ ఐరాసను సందర్శించినపుడు వివిధ దేశాల విదేశాంగ మంత్రులు, ఐరాస ప్రధాన కార్యదర్శితో చర్చించారు

శ్రీ శుక్లాతో ఇసాక్ గుల్బయేవ్

న్యూఢిల్లీ, నవంబరు 25

"సోవియట్ నారి"సంపాదకుడు,సోవియట్-భారత సాంస్కృతిక సంఘ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇసాక్ గుల్బయేవ్ భారత కేంద్ర సమాచార, రేడియోశాఖ మంత్రి వి. సి. శుక్లాను కలుసుకున్నారు

శ్రీ పార్థసారధికి యునెస్కో సత్కారం

న్యూఢిల్లీ, నవంబర్ 25

యునెస్కో కార్యవర్గ సభ్యత్వం నుండి రిటైర్ అవుతున్న భారత విదేశాంగ శాఖ విధాన నిర్ణాయక కమిటీ అధ్యక్షుడు శ్రీ జి. పార్థసారధికి యునెస్కో డైరెక్టర్ జనరల్ ఒక పతకం, పత్రం బహూకరించారని నైరోబీ వార్త.

రిటైర్ అయినసభ్యులకు వీడ్కోలిచ్చి,కొత్త సభ్యులకు స్వాగతం పలికే పెద్ద ఉత్సవంలో ఈ బహుమతులిచ్చారు.

జర్నలిస్టుగా, దౌత్య వ్యవహర్తగా, వైస్ ఛాన్సలర్ గా పార్థసారధి ప్రతిభావంతమైన పాత్ర నిర్వహించారని డైరెక్టర్ జనరల్ ప్రశంసించారు. "అత్యంత సంకీర్ణమయిన సమస్యలు ఎదురయినప్పటికీ కార్యవర్గ సభ్యులందరినీ కూడగట్టి పరిష్కారం సాధించే కృతనిశ్చయం, సమ్రతగలవారని చెప్పారు.

ఆమ్లాన్ని తట్టుకొనే కొత్తరకం సిమెంట్

న్యూఢిల్లీ, నవంబరు 25

ఆమ్లాన్ని తట్టుకొనే సిమెంట్ తయారు చేసే కొత్త సూత్రాన్ని కేంద్ర భవన నిర్మాణ పరిశోధక సంస్థ రూర్కీ రూపొందించింది ఇది సోడియం సిలికేట్ తో రూపొందిస్తారు.

రసాయన ఎరువులు, దానికి సంబంధించిన పరిశ్రమల అభివృద్ధివల్ల రకరకాల రసాయనాలను తట్టుకునే భవన నిర్మాణానికి డిమాండ్ పెరుగుతోంది. సోడియం సిలికేట్ ఉత్పత్తులు ఇప్పటికే వినియోగంలో ఉన్నాయి కొత్త సూత్రం ప్రకారం నిర్మాణ వ్యయం టన్నుకు రు. 850 అవుతుంది.

తేలికగా ఉండే మట్టి ఇటుకలు, ప్లాంటలను ఈ సంస్థ తయారు చేసింది సాంప్రదాయమైన ఇటుకలు, పెంకులు బాలా బరువు కావటంవల్ల ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయి.

శ్రీ మాలవీయతో సోవియట్ భూగర్భ శాఖ మంత్రి భేటీ

న్యూఢిల్లీ, నవంబరు 25

దేశంలో సముద్ర గర్భంలోను, తీర ప్రాంతంలోను నూనె నిక్షేపాలు లభించే అవకాశాలు ఎక్కువగా వున్నాయని ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న సోవియట్ భూగర్భశాఖ మంత్రి డాక్టర్ ఏల్. ఐ. రొవిన్ కు కేంద్ర పెట్రోలియంశాఖమంత్రి శ్రీ కె. డి. మాలవీయ తెలిపారు.

సోవియట్ మంత్రి శ్రీ మాలవీయాతో 30 నిమిషాలు చర్చించారు.

నూనె రంగంలో జరిగే అన్వేషణ, ఉత్పత్తిని గూర్చి సోవియట్ మంత్రికి తెలిపారు అస్సాం, గుజరాత్, సబ్-హిమాలయ ప్రాంతాల్లోను అన్వేషణ కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రభుత్వం తలపెట్టినట్లు వివరించారు.

దేశంలో 0.5 శాతం ధరల పెరుగుదల

న్యూఢిల్లీ నవంబరు 25

దేశంలో ధరలు గత వారంతో పోలిస్తే 0 5 శాతం పెరిగాయి.

ప్రధానంగా కాయగూరలు, పీచు, నూనెగింజలు, ఖాద్యతైలాల ధరల పెరుగుదల వల్ల గత వారం ధరల స్థాయిలో మార్పు వచ్చిందని సమాచార కథనం.

అధికార ధరల సూచి (ఆరంభం 1961-62 = 100) నవంబరు 13 వారాంతానికి 311 7 (తాత్కాలికం)వుంది. అంతకు ముందు వారం 310.2 (తాత్కాలికం)గత ఏడాది ఇదే వారంలో 302.8 ఉన్నదని అధికార ప్రకటన తెలిపింది.

యునెస్కో నిర్వహణ పెట్టుబడి

నైరోబి, నవంబరు 25

1977 - 78 సంవత్సరానికి నిర్వహణ పెట్టుబడిగా ఒకకోటి 68లక్షల డాలర్లు అవసరమని యునెస్కో 19వ సాధారణ సమావేశం నిర్ణయించింది.

ఇందుకు డబ్బు సమకూర్చే దేశాలలో ఎక్కువ మొత్తాలు చెల్లించే నాలుగు దేశాలు వ్యతిరేకించాయి. అవి · అమెరికా, పశ్చిమ జర్మనీ, కెనడా, జపాన్ లు 74 దేశాలు అనుకూలంగా ఓటుచేశాయి. 21 దేశాలు ఓటింగులో పాల్గొనలేదు.

పెకింగ్ లో మావో మాసోలియంకు హువా శంకుస్థాపన

టోక్యో, నవంబరు 25

చైనా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ హువా కో-ఫెంగ్ ప్రప్రథమంగా బహిరంగంగా "నలుగురి ముఠా"ను ఖండిస్తూ వారికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

పెకింగ్ తీన్ అమిన్ స్క్వేర్ లో కీ॥శే॥ చైర్మన్ మావో మాసోలియంకు నిన్నశంకుస్థాపనచేస్తూ ఆయన ప్రసంగించారని న్యూచైనా వార్తాసంస్థ నేడు తెలిపింది.

"వాంగ్-చాంగ్-యావోల పార్టీ వ్యతిరేక ముఠాకు వ్యతిరేకంగా తుదికంటా పోరాటం కొనసాగించండి" అని ఆయన పిలుపిచ్చారు "కష్టభరితమైన కర్తవ్యాలు" ముందున్నా యన్నారు.

అక్టోబరు 17 న "షాంఘై ముఠా" అరెస్టు అనంతరం ఆయన బహిరంగంగా ప్రసంగించడం యిదే ప్రథమం.

ప్రజల విశ్వాసానికై చైనాపార్టీ విజ్ఞప్తి

టోక్యో, నవంబర్ 25

తమ నూతన విప్లవాధికారానికి ప్రజాపీఠం పూర్తిగా కట్టుబడి విశ్వాసంతో ఉండాలని చైనా నాయకత్వం కోరింది.

విముక్తిసేన దినపత్రిక వ్యాసంలో ఈ పిలుపిచ్చారు. సిన్హువా వార్తా సంస్థ నేడీ వార్త ప్రసారం చేసింది. నూతన విప్లవాధికారం ప్రతిష్టించడానికై చైర్మన్ హువా కోఫెంగ్ నాయకత్వాన ఉన్నపార్టీ కేంద్ర కమిటీకి ప్రజలంతా సమ్రతతో వుండాలని తెలిపింది

రెండు పన్నుల విధానం రద్దుకు ఇథియోపియాతో భారత్ ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబరు 26

అంతర్జాతీయ రవాణా ఎయిర్ క్రాఫ్టు పరిశ్రమల్లో రెండు దేశాల్లో పన్నులువేసే విధానాన్ని తొలగించేందుకు ఇథియోపియా ప్రభుత్వం, భారత దేశం ఒప్పందం కుదుర్చుకున్నవి

భారత్ తరఫున బ్యాంకింగ్ రెవిన్యూ మంత్రి శ్రీ ప్రణాబ్ కుమార్ ముఖర్జీ ఇథియోపియా తరఫున బెర్హాన్, ఎస్. ఎ దినెకెలు ఒప్పందంపై సంతకాలు చేశారు.

కింగ్ స్టన్, నవంబర్ 26

హింసాయుత ఘటనల్లో పాల్గొన్నందుకు చట్ట విరుద్ధంగా ఆయుధాలు కలిగి వున్నందుకు 40 మంది వ్యక్తులను జమైకా భద్రతా దళాలు అరెస్టు చేశాయి.

దేవరకొండ తాలూకాలో 10 వేల ఎకరాల్లో వరిపంటకు తీవ్రనష్టం; చెర్వులకు గండ్లు

రక్షణ సహాయ చర్యలకై శాసనసభ్యులు శ్రీ రామశర్మ విజ్ఞప్తి

దేవరకొండ, నవంబరు 21

నల్గొండజిల్లా దేవరకొండ తాలూకాలో యీ నెల 16 న ప్రారంభమైన తుపాను, వర్షం 21 వ తేదీదాకా ఎడతెరిపి లేకుండా కురిసిన ఫలితంగా కోసిన, కోతకు సిద్ధంగా వున్న వరిపైర్లు 10 వేల ఎకరాల్లో తీవ్రంగా నష్టపోయాయి.

డెండి ప్రాజెక్టు క్రింద సాగయిన 15 వేల ఎకరాలలో 17 గ్రామాలలో మసూరి వరి ధాన్యం, దుబ్బులుకోతకొని నేలమీదితడుస్తూ వున్నాయి.

సుమారు 3 వేల ఎకరాల్లో కోసినపైరు కొట్టుకొనిపోయింది. సుమారు 2 వేల ఎకరాలలో పైరు వరిగి ధాన్యం నీళ్ళలో మునిగి మొక్కలెత్తాయి. పెండ్లిపాక, భీమన్ పల్లి చెర్వుల క్రింద, తాలూకాలో యితర గ్రామాలలో బావులక్రింద వరిపంట నష్టపోయింది.

అనావృష్టివల్ల జొన్నపంట పూర్తిగా పోయి, వ్యాపార పంట ఆముదాలు, మిర్చి తెగుళ్లు తగిలి బాగాదెబ్బతింటే,కొద్దో గొప్పో బావులక్రింద చెరువుల క్రింద వేసుకున్న వరిపైరు చేతికందకుండాపోయి రైతులు నిస్పృహ చెందుతున్నారు. పన్నూరు, పేదలాపురం తదితర చెరువులు గండ్లుపడి నీరు పొంగి రోడ్లు దెబ్బతిన్నాయి.

కనుక ప్రభుత్వం వెంటనేరెవిన్యూ ఉన్నతాధికారులను పంపి, జరిగిన నష్టాలను సక్రమంగా అంచనావేసి రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా శాసనసభ్యులు శ్రీ బి. రామశర్మ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

లెవీ, శిస్తు మాఫీ యివ్వాలని ప్రభుత్వ తక్కావీ బకాయిల వసూళ్లు వాయిదా వేయాలని ఆయన కోరారు.

శ్రీ పంతం పద్మనాభం విజ్ఞప్తి

ఈనెల మొదటి, మూడవ వారాలలో సంభవించిన తుపాను, భారీ వర్షాల వల్ల తూర్పు గోదావరి జిల్లాలో యేలేరు ప్రాంతంలో వేలాది ఎకరాలలో వరిపంట చేతికందే సమయంలో నాశనమైపోయిందని, శాసనసభ్యులు శ్రీ పంతం పద్మనాభం ఒక ప్రకటనలో పేర్కొన్నారు,

శిస్తు రెమిషన్, లెవీ మినహాయింపు, బ్యాంకు, యితర రుణాల వసూళ్ళ వాయిదా లాంటి సహాయక చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మత్స్య పారిశ్రామికులకు సత్వర సాయానికై విజ్ఞప్తి

ఇటీవల తుపానువల్ల కష్ట, నష్టాలకు గురైన మత్స్య పారిశ్రామికులకు సత్వరం సహాయం అందించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి సి. గోపాలరాజు ఒక ప్రకటన చేశారు.

ఇళ్లు కూలిపోయి, వృత్తి పరికరాలు నాశనమైపోయిన, మత్స్యకారులకు సహాయం యివ్వించాలని, మృతి చెందిన వారి కుటుంబాలకు రు. 20 వేలు చొప్పున పరిహారం యివ్వించాలని హైదరాబాద్ లో మంత్రులను కలుసుకొని సంఘం తరఫున కోరామని తెలుపుతూ యీ సహాయం సత్వరం జరిగేందుకు ఫిషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీలు, తదితర సంస్థలు మంత్రులకు, అధికారులకు తీర్మానాలు, మెమొరాండాలు పంపాలని ఆయన తన ప్రకటనలో కోరారు.

మహబూబ్ నగర్ జిల్లాలో సహాయచర్యలకై జిల్లా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి

మహబూబ్ నగర్, నవంబరు 26

మహబూబ్ నగర్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి, తక్షణమే సహాయచర్యలు ప్రారంభించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం తీర్మానించింది.

ఈ నెల 19 20 తేదీలలో పెద్ద కార్వాముల గ్రామంలో శ్రీ జె లక్ష్మయ్య, శ్రీ చంద్రమౌళి అధ్యక్షతన యీ సమావేశం జరిగింది.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎన్. గిరిప్రసాద్, శ్రీ ఎస్. సుధాకరరెడ్డి జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను, రాష్ట్ర పార్టీ నిర్మాణ మహాసభ నిర్ణయాలను వివరించారు.

అనంతరం జిల్లా పార్టీ కార్యదర్శి ప్రవేశ పెట్టినరాజకీయ నిర్మాణ నివేదిక చర్చించి ఆమోదించారు.

ప్రజా సంఘాల నిర్మాణ, కార్యక్రమాలను సమీక్షించి డిసెంబరులోగా 10 వేల యువజనసమాఖ్య సభ్యత్వం, 3 వేల రైతు సంఘ సభ్యత్వం, 1976-77 లో 2,500 పార్టీ సభ్యత్వం చేర్పించాలని, 10 పార్టీ శాఖలను నిర్మించాలని పార్టీ పత్రికలకు చందాదార్లను చేర్పించాలని నిర్ణయాలు గైకొన్నారు.

జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు మరో 2 కొత్త తాలూకాలకు విస్తరింపజేయటానికి కార్యక్రమం తీసుకున్నారు అందుకై మరో 5 గురు పూర్తి కాలం పనిచేసే యువ కార్యకర్తలను నియమించాలని నిర్ణయించారు.

బోధ్ తాలూకా రైతు సదస్సు విజ్ఞప్తి

బోధ్ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి, భూమిశిస్తు, వాణిజ్య పంటల పన్నులు రద్దు చేయాలని, రుణాల బకాయిల వసూళ్ళను ఆపాలనికోరుతూ తాలూకా రైతుసంఘ కార్యకర్తల సదస్సు తీర్మానించింది.

ఈనెల 10 న జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ గుండేరావు అధ్యక్షతన జరిగిన యీ సమావేశంలో 25 గ్రామాలనుండి 500 మంది రైతులు, యువజన సమాఖ్య, వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ పి. రాజిరెడ్డి యీనాడు రైతు లెదుర్కొంటున్న పరిస్థితి, వ్యవసాయ కార్మికులపై దాని ప్రభావం వివరించి రైతు వ్యవసాయ కార్మికులంతా కలిసి సమస్యల పరిష్కారానికి పోరాడాలన్నారు.

జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు బాపురెడ్డి రైతాంగం సమస్యల పరిష్కారానికి యువకులు ముందుండి కృషి చేయాలన్నారు.

జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ సి. శంకరరావు మాట్లాడుతూ శిస్తు వాణిజ్య పన్ను రద్దుచేసి,అప్పుల వసూళ్ళ ఆపుకొని, రుణ సౌకర్యాలు విస్తృతంగా కలుగజేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నర్సారెడ్డి మాట్లాడుతూ తాలూకా నీటిపారుదల సౌకర్యం కల్పించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అమలు చేయాలని సూచించారు

ప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు ప్రకృతి వైపరీత్యాలనుండి రైతాంగాన్ని ఆదుకోవాలని, ప్రభుత్వం, చెరువులు, ఆనకట్టలు ఇరిగేషన్ తదితర పథకాలను చేపట్టాలని అన్నారు.

తాలూకాలోని అన్ని గ్రామాలలో రైతు సంఘ సభ్యత్వం చేర్పించాలని, ప్రస్తుతం తాలూకాలో 4 వేల సభ్యత్వం పూర్తిచేయాలని నిర్ణయించారు

సాయంత్రం శ్రీ గుండేరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు రాజారెడ్డి, నర్సారెడ్డి తదితరులు ప్రసంగించారు. శ్రీ జి. పి. దాస వందనసమర్పణ చేశారు.

శాఖా కార్యదర్శుల రాజకీయ శిక్షణా శిబిరాలు

వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాల్లో

వరంగల్, నవంబరు 26

వరంగల్ జిల్లాలోని కమ్యూనిస్టుపార్టీ శాఖా కార్యదర్శుల, సహాయ కార్యదర్శుల నాలుగు రోజుల రాజకీయ పాఠశాలలు వివిధచోట్ల అక్టోబరు 25 నుండి ప్రారంభమై యీనెల 23 తో ముగిశాయి.

మహబూబాబాద్, ములుగు, ఘనపురం, పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట, హన్మకొండ వరంగల్ సిటీతోసహా 8 పాఠశాలలు జరిగాయి. మొత్తం 110 మంది 168 శాఖల నుండి పాల్గొన్నారు. శ్రీయుతులు ఎల్.వెంకట్రామయ్య, ఎన్. మోహన్ రావు, ఎం. కృష్ణమూర్తి, ఎం. వెంకటమల్లు అధ్యాపకులుగా పాల్గొన్నారు.

పెద్దకార్వాములలో

ఈ నెల, 17 నుండి 20 వ తేదీవరకు కొల్లాపూర్ తాలూకా పెద్దకార్వాముల గ్రామంలో జిల్లా కమ్యూనిస్టుపార్టీ శాఖా కార్యదర్శుల శిక్షణా శిబిరం జరిగింది యీ శిబిరానికి అధ్యాపకులుగా శ్రీయుతులు పి. నాగేశ్వరరావు, ఎస్. సుధాకరరెడ్డి, ప్రభాకరరావు, ఎన్. గిరిప్రసాద్ పాల్గొన్నారు.

17 వ తేదీన శిక్షణా శిబిరానికి ముందు శ్రీ సుధాకరరెడ్డి (రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు) పతాకావిష్కరణ గావించారు. జిల్లా కమ్యూనిస్టు సమితికార్యదర్శి శ్రీ ఎం. లింగారెడ్డి, శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. 30 మంది శాఖా కార్యదర్శులు, 16 మంది సహాయ కార్యదర్శులతోసహా 109 మంది విద్యార్థులు పాల్గొన్నారు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఎన్. గిరిప్రసాద్ శిబిరాన్ని ముగించారు శ్రీ కె. గోపాలరావు ప్రిన్సిపాల్ గా, శ్రీ ఎ. చంద్రమౌళి వైస్ ప్రిన్సిపాల్ గా, శ్రీ ఇ. నర్సింహ కార్యదర్శిగా వ్యవహరించారు.

1.15 లక్షలమంది పిల్లలకు సూదిమందు

డాక్టర్ సి. వి. రమణి వెల్లడి

హైదరాబాద్, నవంబరు 26

రాష్ట్రావతరణ ద్విదశాబ్ద్యుత్సవాల సందర్భంగా పోలియో, కోరింత దగ్గు, ధనుర్వాతం తదితర వంటి పిల్లల జబ్బుల నివారణకు చర్యలు తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా దాదాపు 1.15 లక్షల మంది పిల్లలకు సంబంధించి ఈ చర్యలు తీసుకోవడం జరిగింది

వైద్య, ఆరోగ్య సర్వీసుల అదనపు డైరెక్టర్ డాక్టర్ సి. వి. రమణి పత్రికా గోష్టిలో పై వివరాలు తెలిపారు.

మెడికల్ డైరెక్టరేట్, మెడికల్ కాలేజీలు, మునిసిపాలిటీల సహకారంతో రాష్ట్రంలో ఈ సామూహిక నివారణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు.

వచ్చే మాసాల్లో వాటినివారణకు మరిన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.

క్రీడావని

హాంకాంగ్ వాలీబాల్ పోటీల్లో భారత్ కు కాంస్య పతకం

న్యూఢిల్లీ, నవంబరు 25

హాంకాంగ్ లో నేడు ముగిసిన ప్రీ-వరల్డ్ వాలీబాల్ ఆటల పోటీల్లో భారతదేశం కాంస్య పతకాన్ని పొందింది.

ఈ పోటీలు నవంబరు 15 న ప్రారంభమయ్యాయి. దక్షిణ కొరియాకు బంగారం, చైనాకు వెండి పతకాలు లభ్యమైనట్లు తెలుస్తోంది

హైదరాబాద్ లో అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలకు కర్నాటక జట్టు

బెంగుళూరు, నవంబరు 24

1976 డిశంబరు 9వ తేదీన హైదరాబాద్ లో ప్రారంభమయ్యే దక్షిణ మండలి ఇంటర్ స్టేట్ పాఠశాలల క్రికెట్ టోర్నమెంట్సులో పాల్గొనే కర్నాటక జట్టుకు శ్రీ రఘురామ్ నాయకత్వం వహిస్తారు. ఈ జట్టు హైదరాబాద్ జట్టుతో ఆడుతుంది. శ్రీ ఎం. ఎస్. భాస్కర్ వైస్ కెప్టెన్ గా వుంటారు. ఈ జట్టు డిసెంబరు 7వ తేదీ హైదరాబాద్ బయలు దేరుతుంది. జట్టులో 14 మంది వుంటారు.

కుక్క పెంచిన పులి పిల్లలు

రాయ్ పూర్, నవంబరు 25

కుక్కపాలిచ్చి పెంచిన భిలాయిలోని మైత్రిబాగ్ లోగల రెండు పులి పిల్లలు అందరిని ఆకర్షిస్తున్నాయి.

వాని వయసు సంవత్సరం లోపు వుంటుంది. 10 నెలల క్రితం వానిని మైత్రిబాగ్ కు తెచ్చారు. వాటి తల్లి బహుశా వేటగాని తూటాకుబలై నట్టుంది.

దిక్కులేని ఆ పిల్లలను భోపాల్ లో ఒక ముఖ్యునికి ఒకరు నజరానాగా యిచ్చారు.

భిలాయ్ ఇస్పాట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కృషివల్ల అవి మైత్రిబాగ్ కు అందజేయ బడ్డాయి. కాని వానికి తల్లిపాలు ఎలా అనే సమస్య మైత్రిబాగ్ అధికారులకుఎదురైంది తుదకు కుక్కతో పాలిప్పిచ్చాలని నిర్ణయించుకొని ఈ కృషిలో వారు సఫలమయ్యారు. అడవి నుండి తెచ్చినపుడు ఒక్కొక్కటి ఒక కిలో ఏడు వందల గ్రాములున్న ఈ పులి పిల్లలు యిపుడు ఒక్కొక్కటి 40 కిలోల బరువున్నాయి. 24 రోజులపాటు పాలిచ్చిన కుక్క, బరువు కోల్పోయి యిప్పుడు వాటిని సమీపించేందుకు కూడా భయపడుతున్నది.

ప్రభుత్వ సర్వీసులకు ప్రజాసేవ ప్రధానం

—ఛటోపాధ్యాయ

న్యూఢిల్లీ, నవంబరు 20

ప్రభుత్వ సర్వీసులకు "ప్రజాసేవ" లక్ష్యం కావాలనీ "వ్యక్తిగత లాభం" ఉద్దేశం కారాదనీ వాణిజ్య మంత్రి శ్రీఛటోపాధ్యాయ అన్నారు.

వాణిజ్యశాఖలో వివిధసంస్థలు, కౌన్సిళ్లు బోర్డులు, కార్పొరేషన్ ప్రతినిధులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా అప్రమత్తత, అవినీతి నిరోధక యత్నాలను ఎక్కువ చేయాలన్నారు.

ప్రభుత్వ సర్వీసుల్లో ఆత్మ విమర్శవల్ల అనేక లోపాలు లేకుండానూ, ప్రజల విమర్శలు రాకుండానూ చేయవచ్చునన్నారు. నిర్ణయాలలో జాప్యం నివారించాలన్నారు.

రాష్ట్ర ఆహారధాన్యాల డీలర్ల లైసెన్సింగ్ ఆర్డరు సవరణ

హైదరాబాదు, నవంబరు 26

1964, ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల డీలర్ల లైసెన్సింగ్ ఆర్డర్ ను సవరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

ఈ సవరణవల్ల చిల్లర వ్యాపారులకు సంబంధించి లైసెన్సు జారీచేసే అధికారిగా డిప్యూటీ తహశీల్ దారును నియమించడానికి వీలవుతుంది. స్వతంత్ర సబ్-తాలూకాకు ఆయన బాధ్యత వహిస్తారు.

ఖమ్మం వైద్యోద్యోగుల కోర్కెల దినం

ఖమ్మం, నవంబరు 26

మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కోర్కెల దినోత్సవం సందర్భంలో ఈనెల 22 వ తేదీన ఖమ్మం ఆస్పత్రి ముందు ప్రభుత్వ మెడికల్ ఉద్యోగులు జరిపిన సమావేశంలో ట్రేడ్ యూనియన్ హక్కులను మెడికల్ ఉద్యోగులకు కలిగించాలని, పెండింగ్ లో వున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, లేబర్ వెల్ ఫేర్ సెక్షన్ సక్రమంగా తన బాధ్యతలను నిర్వర్తించాలనే మొదలైన డిమాండ్లు చేశారు.

మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కోర్కెలను బలపరుస్తూ వారికి సంఘీభావాన్ని తెలుపుతూ సిటీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ బి. వి. రుక్మారావు, కార్యదర్శి శ్రీ బి. సుధాకర్, ఆర్ టి. సి. యూనియన్ ఖమ్మం డిపో కార్యదర్శి శ్రీ యం లక్ష్మయ్య- శ్రీ జాన్ మహమ్మద్ లు ప్రసంగించారు.

బాపట్ల తా॥లో 30వేల ఎకరాలలో నీటమునిగివున్న వరిపైర్లు

బాపట్ల, నవంబరు 23

ఇటీవల సంభవించిన తుపాను, భారీ వర్షాలవల్ల బాపట్ల తాలూకాలో 30 వేల ఎకరాలలో వరి పైరు ధ్వంసమై రైతాంగం సుమారు కోటిన్నర రూపాయల పైగా నష్టాలకు గురయింది.

అధిక వర్షాలతో పాటు వరద నీరుకూడా ఎక్కువయింది. తాలూకా అంతా నానా బీభత్సంగా వుంది.

కంకటపాలెం, నరసాయపాలెం, జమ్ములపాలెం, మురుకొండపాడు, బేతపూడి, వెదుళ్ళపల్లి, చెరుకూరు, రమణాయపాలెం, కాకుమాను, అప్పాపురం, కొండపాటూరు, పెదనందిపాడు, నాగులపాడు, పొన్నూరు ఫిర్కాలలోని గ్రామాలు విపరీత నష్టాలకు గురయ్యాయి.

కొన్నిచోట్ల కోసిన వరి పైరు వరదకు కొట్టుకుపోతే, కొన్నిచోట్ల కుప్పలమీద నీరు పారింది. తాలూకామొత్తంమీదకోయని వరిపైరు వారంరోజులకుపైగా నీట మునిగి మొక్క మొలుస్తున్నది.

కొమ్మమూరు కాలువలో ఎఫ్.ఎస్. లెవెల్ కంటే ఎక్కువగా నీరు ప్రవహిస్తున్నది. పొన్నూరు - బాపట్ల రోడ్డుకు కుడివైపున గల ఆయకట్టు పదివేల ఎకరాలలో వరి పైరు అంతా నీట మునిగిపోయి వుంది.

అప్పాపురం ఛానల్ క్రింద వున్న ఆయకట్టులో 4 అడుగుల లోతు నీరు పైర్ల మీద ప్రవహిస్తువుంది. తూర్పు ముగురు కాల్వ, కొమ్మమూరు కాల్వమధ్య బాపట్ల, పెదనందిపాడు రోడ్డు కిరువైపులా గల 3 వేల ఎకరాలలో కూడా అదే పరిస్థితి.

బాపట్ల ఛానల్, బాపట్ల టాంకు తూర్పు బ్రాంచి, పడమర బ్రాంచి, మూలపాలెం ఛానల్, అర్. పి. స్కీము. మురుకొండ బ్రాంచి కాల్వక్రింద 10 వేల ఎకరాల వరి పైరు పూర్తిగా దెబ్బతిన్నది. ఈనాటికీనీరు తగ్గలేదు.

ఇక బాపట్ల తాలూకాలో మెట్ట ప్రాంతాలలో పత్తి తదితర పైర్లపై మూడు అడుగుల లోతు నీరు ప్రవహిస్తున్నది.

విజయవాడ నీటిపారుదల సూపరింటెండింగు ఇంజనీర్ శ్రీ సి. ఆర్. ఎం. పట్నాయక్, తెనాలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పి. హెచ్. సత్యనారాయణమూర్తి, బాపట్ల, వేటపాలెం సబ్ డివిజన్‌ల అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీయుతులు శ్రీనివాసరావు. శ్రీనివాసరెడ్డి వరద ప్రాంతాన్ని సందర్శించడానికి వెళ్ళి, వరద నీటి తీవ్రతవల్ల అతి ప్రయాసతో కొద్ది ప్రాంతాన్నే సందర్శించారు.

తహశీల్దారు. పి. డబ్ల్యు. డి. అధికారుల వద్దకు వివిధ గ్రామాల రైతులు వచ్చి తమ దైన్యావస్థను వివరించారు 23 వ తేదీన గుంటూరు జిల్లాకలెక్టరును వివిధ గ్రామాల రైతులు, తాలూకా రైతుసంఘం, నరసాయపాలెం గ్రామాభ్యుదయ సంఘంవారు బాపట్లలో కలుసుకొని మెమోరాండాలిచ్చారు.

రైతుసంఘ నాయకుని విజ్ఞప్తి

తాలూకాలోని రైతాంగానికి యీనష్టాన్ని పూడ్చుకోవటం యిప్పట్లో సాధ్యంకాదని, ధాన్యం ఉత్పత్తి బాగా దెబ్బతిన్నదని, వెంటనే ప్రభుత్వ శిస్తు, లెవీ రద్దు చేసి తక్కావీ రుణాలు మంజూరుచేసి అధికార యంత్రాంగాన్ని కదిలించి రైతాంగాన్ని ఆదుకోవాలని జిల్లా రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ వై. గోపాల మస్తాన్‌రావు ఒక ప్రకటనతో విజ్ఞప్తి చేశారు.

గిద్దలూరు తాలూకా

గిద్దలూరు తాలూకా కంభం ప్రాంతంలో సుమారు 50 ఎకరాల అరటితోటలు నేలమట్టమయి పోయాయి. తాలూకాలో వందల ఎకరాల పొగాకు పంట నష్టపడింది.

ఈనెల 23న రాష్ట్రమంత్రి శ్రీ రంగారెడ్డి స్వయంగా పర్యటించి,ప్రభుత్వంద్వారా తగిన సహాయానికై ప్రయత్నించగలనని రైతులకు చెప్పారు.

మంత్రివెంట బేస్తవారిపేట బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చప్పిడి వెంగయ్య, మార్కాపురం వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎస్.పి. ఇబ్రహీం, ఆర్. డి. ఓ. శ్రీ ఎం. ఎ. అజీజ్, తహశీల్దారు శ్రీ బి. సత్యమూర్తి వున్నారు.

సంజయ్‌గాంధీ వివరణ

యువజన కాంగ్రెస్ సదస్సుపై

న్యూఢిల్లీ, నవంబరు 25

దేశ ప్రగతికి ఆర్థిక కార్యక్రమం. 5 అంశాల కార్యక్రమం రెండూ అవసరమేనని శ్రీ సంజయ్‌గాంధీ పేర్కొన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, దేశ పురోగమనానికి ఆరెండూ పరస్పర సహాయకరమైనవని ఆయన పేర్కొన్నారు.

ఎ. ఐ. సి. సి. కమిటీ సమావేశానికి ముందుగా యువజన కాంగ్రెస్ సదస్సు ఎందుకు జరిగిందన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, ఎ ఐ సి.సి సమావేశానికి ఏర్పాట్లను వినియోగించుకొని, తద్వారా, అదే విధమైన ఏర్పాట్లు, సౌకర్యాల నిమిత్తం రెండుసార్లు వ్యయం కాకుండా పొదుపు చేసేందుకే అలా చేయడం జరిగిందని తెలిపారు.

యువకులు స్వతహాగానే సమస్యలను అధిగమించడానికి ప్రయత్నించాలని ఆయన కోరారు.

ప్రజల్లో జాగృతిని కలుగజేయడమే యువజన కాంగ్రెస్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ఆయన ఢిల్లీ దూరదర్శనకు ఇంటర్వ్యూ యిచ్చారు.

నవంబర్ 28న ఎస్.బి.చావన్ నాగపూర్‌రాక

నాగపూర్, నవంబర్ 25

ఇక్కడ మూడు వారాలపాటు జరిగే రాష్ట్ర శాసనసభ సమావేశానికి హాజరయ్యేందుకు మహారాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎస్. బి. చావన్ నవంబరు 28 న యిక్కడకు రానున్నారు.

ఉదయం ఇక్కడకు రాగానే ప్రైమరీ శిక్షణాసంఘ కార్యక్రమంలో పాల్గొంటారు. ఎన్. సి. సి. దినోత్సవాల్లో ప్రధాన అతిథిగా పాల్గొంటారు.

శాసనసభ సమావేశం సందర్భంగా ప్రతిపక్ష నాయకులను కలుసుకొంటారు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో పాల్గొంటారు.

ఐ. యల్. ఒ. నిర్ణయంపై శ్రీఅహూ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 25

వర్ధమాన దేశాలలో ఉద్యోగాలకల్పనతో సహా వివిధ దేశాలలోని అన్ని సామాజిక అంశాలకు సంబంధించిన సూత్రాల ప్రకటన తయారు చేయడానికి అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ. యల్. ఓ.) ప్రాధాన్యత ఇస్తుంది.

ఇటీవల ముగిసిన ఐ. యల్. ఓ. గవర్నింగ్ బాడీ సమావేశంలో పై మేరకు నిర్ణయించబడింది. సమావేశంలో ప్రభుత్వ ప్రతినిధిగా పాల్గొన్న కార్మిక మంత్రిత్వశాఖ కార్యదర్శి డాక్టర్ యన్. ఎ. అహూ నిన్న యిక్కడ అధికార ప్రకటనలో వెల్లడించారు.

వచ్చే సంవత్సరం వారం రోజుల పాటు జరిగే 3 సమావేశాలలో ప్రభుత్వ, యజమానుల, కార్మికుల ప్రతినిధు లున్న 12మంది సభ్యులు గల బృందం ఒక ముసాయిదా ప్రకటనను తయారు చేస్తుందని అన్నారు.

భారత్‌లో అంతర్జాతీయ భాండాగార ప్రాంతీయ బ్రాంచి

న్యూఢిల్లీ, నవంబరు 26

పురాతత్వ గ్రంథాలకు సంబంధించిన ప్రాంతీయ బ్రాంచి కార్యాలయాన్ని భారత దేశంలో అంతర్జాతీయ మండలి (ప్యారిస్) నెలకొల్ప నున్నది. దక్షిణ, పశ్చిమాసియాలకు ఇది ఉపయోగిస్తుంది. ఎనిమిది దేశాల మధ్య సహకారాన్ని పెంపొందింప చేస్తుందని అధికారయుతంగా తెలిపారు.

"స్వార్బికా"లో నున్న నిర్మాణ కార్యాలయం భారతదేశం, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, శ్రీలంకలను కలుపుతుంది. పాకిస్తాన్, భూటాన్‌లను కూడా ఆహ్వానించడం జరిగిందని ఆ దేశాల అంగీకారం తెలియవలసివుంది.

కార్యాలయాల్లో హాజరీ మెరుగుదల

న్యూఢిల్లీ, నవంబరు 26

ఈనెల 20 న రాజధానిలోనివివిధప్రభుత్వ కార్యాలయాలలో ఒకేసారి అకస్మికంగా తనిఖీ జరిపి సకాలంలో ఆఫీసుకు ఉద్యోగుల రాకను పరిశీలించారు.

సకాలంలో రానివారి సంఖ్య 7 శాతం మాత్రమేనని ప్రకటించబడింది. గత ఫిబ్రవరిలో తనిఖీ చేసినపుడు సకాలంలో రానివారి సంఖ్య 7.8 శాతం తేలింది.

కర్నాటకలోని అనావృష్టి ప్రాంతాల్లో ఇరిగేషన్ పనులు

బెంగుళూరు, నవంబర్ 24

కర్ణాటకలోని 15 జిల్లాల్లో అనావృష్టి పరిస్థితి ఒక విధంగాచూస్తే మేజర్, మీడియం ప్రాజెక్టులకు మేలుచేసినట్లు చెప్పవచ్చు.

సహాయ కార్యక్రమాలకు ఎక్కువగా నిధులను విడుదల చేయడంతో మేజర్, మీడియం ప్రాజెక్టుల పని ఊపు అందుకొని ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు లభించాయని ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ సుభాష్ అస్తూరి పత్రికలవారికి తెలిపారు.

ఉత్తర కర్నాటకలోని మలప్రభ ప్రాజెక్టు క్రిందనే 4 పెద్ద సొరంగాల పని చురుకుగా సాగుతున్నదని తెలిపారు.

మల ప్రభ, ఘటప్రభ డాం పని ఇదివరకే పూర్తికాగా కాల్వల పని ఇప్పుడు జరుగుతుందని తెలిపారు.

అనావృష్టి తీవ్రంగా వున్న దక్షిణ కర్నాటక్‌లో కావేరి బేసిన్‌లో హైమావతి, హరంగి ప్రాజెక్టుల కాల్వల పని త్వరితం చేయబడినట్లు మైసూరు జిల్లాలోని నల్లు రమ్మనకేరి. గుండాల్ ప్రాజెక్టులాంటి మీడియం ఇరిగేషన్‌ల పనులు కూడా చేపట్టడం జరిగిందని తెలిపారు.

కొంతకాలం క్రింద గండ్లు పడిన బిక్‌హోర్ డాం, పునర్నిర్మాణం ఇప్పుడు కొనసాగించబడుతున్నదని కూడా తెలిపారు.

అనావృష్టి ప్రాంతాలలో మేజర్, మీడియం ఇరిగేషన్‌పనులకు ప్రభుత్వం అదనంగా రు. 2 కోట్లు ఖర్చు పెట్టడానికి నిర్ణయించిందని శ్రీ అస్తూరే తెలియచేశారు.

కరీంనగర్ గ్రంథాలయానికి నిధులు మంత్రి శ్రీ ధర్మారెడ్డిహామీ

కరీంనగర్, నవంబరు 25

కరీంనగర్‌జిల్లా కేంద్ర గ్రంథాలయభవన నిర్మాణమునకు స్వచ్ఛంద విరాళాలను సేకరించుటలో శక్తి మేరకు తోడ్పడగలనని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖమంత్రి శ్రీ పి. ధర్మారెడ్డి హామీ ఇచ్చారు.

9 వ జాతీయ గ్రంథాలయసప్తాహ సందర్భంగా జిల్లాపరిషత్ కమిటీ హాలులో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

సమావేశానికి శ్రీమతి హేమలతాదేవి అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ జి. పి. రావు ప్రసంగిస్తూ ప్రజలకు విజ్ఞానాన్ని పెంపొందించే సాధనాలుగా గ్రంథాలయాలను అభివర్ణించారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి విరాళ మిప్పించేందుకు కృషి సల్పగలనన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ బి. వెంకట రామారావు స్వాగతం పలికారు.

20 రోజులలో 5 హత్యలు

మిడ్నపూర్ జిల్లా ఝూడుగ్రా ప్రాంతంలో

ఖరగ్‌పూర్, నవంబరు 25

మిడ్నపూర్ జిల్లాలో ఝూడు గ్రాం ప్రాంతంలో గత 20 రోజుల్లో 5 హత్యలు జరిగాయని సబ్ డివిజనల్ కార్యాలయం నుండి అందిన సమాచారం తెలుపుతున్నది.

వీరిలో ముగ్గురిని ఒక వ్యక్తి కత్తితో పొడిచి హత్య చేశాడు. ఒక వ్యక్తి నాటకం చూచి ఇంటికి తిరిగి వెళుతుండగా హత్య చేయబడ్డాడు. ఒకరు ఆత్మహత్య చేసుకున్నాడు.

నెహ్రూ జన్మదినోత్సవాలు

కీర్తిశేషులు జవహరులాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా ఇక్కడి ఆగ్నేయ రైల్వే మెన్స్ కాంగ్రెస్ వర్క్‌షాపు సభ్యులు దాదాపు 400 మంది శ్రీ సంతోష్ సింగ్ నాయకత్వంలో వివిధ కాలనీలు తిరిగి ప్రధాని 20 అంశాల కార్యక్రమాన్ని, కుటుంబ నియంత్రణ ప్రాధాన్యతను వివరించారు.

ఈ సందర్భంగా ఇక్కడి ఆంధ్రఉన్నత పాఠశాలవారు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు.

రు. ఒకలక్షా, 37 వేల రుణాల పంపిణీ

పిడుగురాళ్ళ స్టేట్ బ్యాంకుచే

పిడుగురాళ్ళ, నవంబర్ 24

పల్నాడు తాలూకా, పిడుగురాళ్ళ పంచాయతీ సమితిలోని చిన అగ్రహారం, జూలకల్లుకు చెందిన షెడ్యూలు కులాలు, వెనుకబడిన తరగతులకు చెందినవారికి పిడుగురాళ్ళ స్టేట్ బ్యాంకివారిచే మంజూరు చేయబడిన లక్ష 37 వేల రూపాయల అప్పు పత్రాలు బండ్లు, ఎద్దులుకొనుగోలు నిమిత్తం గుంటూరులో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో కలెక్టరు శ్రీ అర్. కుప్పు రావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా శాఖామాత్యులు శ్రీ చేబ్రోలు హనుమయ్య పంపిణీ చేశారు.

వాతావరణ పరిశోధకుల, రైతులమధ్య సంబంధాలు

—రాష్ట్రపతి సూచన

న్యూఢిల్లీ, నవంబరు 26

వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికివాతావరణ పరిశోధకుల, రైతులమధ్య సన్నిహిత సంబంధాలు వుండాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అన్నారు.

భారత వాతావరణ పరిశోధకశాఖ నూతన భవనాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా విజ్ఞప్తి చేశారు

వ్యవసాయదారులు ప్రయోజనంపొందే విధంగా వాతావరణ సమాచారాన్ని వారికి అందచేయాలని సూచించారు.

వాతావరణ విషయాలను చాలా రోజులు ముందే కనిపెట్టే ఆధునిక పద్ధతులను రూపొందించాలని వాతావరణ పరిశోధకులకు విజ్ఞప్తి చేశారు.

వాతావరణ సమాచారాన్ని వ్యవసాయ రంగంలో ఒక పెట్టుబడిగా వినియోగించాలని కోరారు.

సర్కారియా కమిషన్ విచారణ వాయిదా

న్యూఢిల్లీ, నవంబరు 25

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి ఆయన అనుచరులపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి దర్యాప్తు కొనసాగిస్తున్నసర్కారియాకమిషన్ డిసెంబరు 1, 2 తేదీల నాటికి తన విచారణ కార్యక్రమాన్ని వాయిదా వేసింది. మొదట అనుకున్న ప్రకారం ఈ నెల 27, 28 తేదీలలో తిరిగి విచారణ ప్రారంభం కావలసివుంది. అయితే ఈ తేదీల నాటికి ఢిల్లీ చేరలేమంటూ సాక్షులు విజ్ఞప్తి చేసుకున్నందువల్ల విచారణను వాయిదా వేయవలసి వచ్చిందని కమిషన్ పత్రికా ప్రకటనలో తెలిపింది.

సహకార చట్టాలలో మార్పుల ఆవశ్యకత

కేంద్రమంత్రి శ్రీ మీర్ ఖాసిం ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 26

అభివృద్ధిచెందిన సహకారోద్యమ దశకు అనుగుణంగావుండేలా సహకారోద్యమ చట్టాలలో మార్పులు చేయవలసిన అవసరముందని కేంద్ర సహకార పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ సయ్యద్‌మీర్‌ఖాసిం నేడిక్కడ చెప్పారు.

మారిన,మారుతున్న పరిస్థితిలో సామాజిక ఆర్థికావసరాలకు అనుగుణంగా కాలం చెల్లిన సిద్ధాంతాలు భావాలకు స్వస్తిచెప్పి నూతన సూత్రాలను రూపొందించుకోవాలని ఆయన ఉద్ఘాటించారు.

సహకారోద్యమ సంప్రదింపుల సంఘం మూడవ సమావేశాన్ని ప్రారంభిస్తూ సహకార సంస్థల విజయం, పురోగతిలో సహకార, సాంకేతిక పరిజ్ఞానం ఒక నిర్ణాయక శక్తిగా రూపొందిందని శ్రీ మీర్ ఖాసిం అన్నారు.

దేశంలో సహకారోద్యమ అభివృద్ధిని ప్రస్తావిస్తూ చిన్న సంస్థలుగా ప్రారంభించబడిన సహకార సంస్థలు నేడు పెద్ద సంస్థలుగా పెరిగాయి. అభివృద్ధి చెందిన సహకారోద్యమ దశకు అనుగుణంగా కొన్ని విధానాలు సవరించవలసిన అవసర ముందని తేలింది అని ఆయన అన్నారు.

రాష్ట్రసహకార చట్టాలలో కొన్నిముఖ్యమైన ప్రొవిజన్‌లపై తమ మంత్రిత్వ శాఖ కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించిందని రాష్ట్ర ప్రభుత్వాల అధికారుల పరిశీలనకై వీటిని పంపటం జరిగిందని శ్రీ మీర్‌ఖాసిం చెప్పారు.

సహకార సంస్థలు ఆర్థికాభివృద్ధి సామాజిక పునరుజ్జీవన కృషిలో చురుకుగా, సమర్థవంతంగా పాల్గొనే అవకాశాన్ని 20 అంశాల ఆర్థిక కార్యక్రమం కల్పించిందని ఆయన అన్నారు.

ఒడగర పట్టణంలో ముగ్గురు మృతి

కోజికోడ్, నవంబర్ 25

ఇక్కడకు 60 కిలో మీటర్ల దూరానగల ఒడగర పట్నంలో హైటెన్షన్ వైర్లు తెగిపడి 30 సంవత్సరాల ఒక మహిళ, ఆమె ఇద్దరు కుమార్తెలు విద్యుద్ఘాతం వల్ల మరణించారు.

అయితే తల్లి ఎత్తుకొన్న 3 సంవత్సరాల బిడ్డను దూరంగా నెట్టివేయడంతో ఆ బిడ్డ చావు తప్పించుకొంది.

వారు రోడ్డున వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

సంగీత సమ్మేళన ప్రసారాలు

న్యూఢిల్లీ, నవంబరు 25

సంగీత ప్రియుల కొక శుభవార్త. యిటీవల 14 ఆకాశవాణి కేంద్రాలలో నిర్వహించిన సంగీత సమ్మేళన్ కచ్చేరీలను ఈనెల 27 వ తేదీనుంచి డిశంబరు 22వ వరకు ఆలిండియా రేడియోలో ప్రసారం చేస్తారు.

సుప్రసిద్ధులయిన 63 మంది కళాకారుల గాత్ర, వాయిద్య సంగీతాలను ప్రసారం చేస్తారు.

లండన్, నవంబరు 26

ఒమన్ ప్రాంతం నుంచి తమ సరిహద్దులోకి చొరబడిన ఇరాన్ యుద్ధ విమానాన్ని నేల కూలగొట్టామని దక్షిణ ఎమెన్ ప్రకటించింది.

ఒంగోలులో రెవిన్యూ బోర్డు సభ్యుని పర్యటన

ఒంగోలు, నవంబరు 26

తుపానువల్ల దెబ్బతిన్న పంటల పరిస్థితిని సమీక్షించే నిమిత్తం రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ కె. సుబ్రహ్మణ్యం యిటీవల యిక్కడికి వచ్చారు.

అనంతరం, జిల్లా కలెక్టర్ శ్రీ స్వామినాథన్‌తోను, జిల్లా అధికారులతోను ఆయన చర్చలు జరిపారు.

ఈ చర్చలలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ టి. నారాయణరెడ్డి, సబ్ కలెక్టర్ శ్రీపి. యస్. సంపత్, జిల్లా అధికారులు, వ్యవసాయ, నీటిపారుదలశాఖ అధికారులు పాల్గొన్నారు.

బుక్‌స్టాల్ ప్రారంభకులు,విశాలాంధ్రపబ్లిషింగ్‌హౌస్ మేనేజర్ శ్రీ పి.పి.సి. జోషీ(కుడి), ప్రథమంగా సాహిత్యాన్ని కొన్న జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ దొండపాటి వెంకయ్య, బుక్‌స్టాల్ యువ మేనేజర్ శ్రీ జి. ప్రసాదరావు తదితరులు

'ఖమ్మంలో విశాలాంధ్ర బుక్‌స్టాల్'ప్రారంభం

ఖమ్మం, నవంబరు 24

ఖమ్మం పట్టణంలో ఆర్.టి.సి. బస్సు స్టాండ్, "మార్క్సుభవన్" ప్రక్కన నూతనంగా నిర్మించబడిన "విశాలాంధ్ర బుక్ స్టాల్"ను యీనెల 22 వ తేదీన విజయవాడలోని విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్ మేనేజరు శ్రీ పి. పి. సి. జోషి ప్రారంభించారు. యీ సందర్భంలో జిల్లా కమ్యూనిస్టుసమితి సహాయకార్యదర్శి శ్రీ దొండపాటి వెంకయ్య తొలిసారిగా సాహిత్యాన్ని కొనుగోలుచేశారు. వారి వెంట డాక్టర్ వెంకటరెడ్డి (యం.బి. బి.ఎస్.) డాక్టర్ ఎస్. రామారావు (యం డి.) మొదలైన ప్రముఖులు ఖరీదు చేశారు. ఏదులాపురం గ్రామ పంచాయతీ తరపున సర్పంచ్ శ్రీ వెంపటి రామకోటయ్య రెండు వందల రూపాయల సాహిత్యాన్ని ఖరీదు జేశారు.

ప్రారంభోత్సవసభకు విశాలాంధ్రవిజ్ఞాన సమితి సభ్యులు, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

బుక్ స్టాల్ నిర్వాహకులు శ్రీ జి. రాఘవయ్య సభికులను ఆహ్వానిస్తూ తాను తలపెట్టిన యీ కృషికి తగిన ప్రోత్సాహాన్నివ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. బుక్ స్టాల్ నిర్వహణకు సహకరించిన జిల్లా కమ్యూనిస్టు పార్టీకి తన కృతజ్ఞతలు తెలిపారు.

ఇలాంటి బుక్ స్టాల్స్ అభివృద్ధిలోనికి రావాలని,దానిద్వారాఅభ్యుదయసాహిత్యాన్ని ప్రజల కందించుట ద్వారా నేడు దేశంలో తలెత్తిన మితవాద, మతవాద, ఫాసిస్టు శక్తుల కుతంత్రాలను వమ్ముచేయాలని, దీనికి ప్రజల ఆదరణ ఎంతేని అవుసరమని శ్రీ పి. పి. సి. జోషి, శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ రజబ్‌అలీ, డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ ఎస్. రామారావు, ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పారుపల్లి పుల్లయ్య, జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ టి. వి. చౌదరి, జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ కర్నాటి కృష్ణయ్య, శ్రీ పువ్వాడ నాగేశ్వరరావులు తమ సందేశాలిచ్చారు. (వి. పి.)

వెనుకబాటుతనం పోతేనే సోషలిస్టు సమాజ నిర్మాణం సాధ్యం

రాజమండ్రి తాలూకా కల్లుగీత కార్మిక సంఘ మహాసభలో సహకార మంత్రి ప్రసంగం

[విశాలాంధ్ర విలేకరి]

రాజమండ్రి, నవంబరు 25

శాసనాలలో, జి. ఓ లలో లోటుపాటులు వున్నపుడు ప్రభుత్వ దృష్టికి తేవడం అవసరం. ప్రభుత్వం వెనుకబడిన జాతుల పరిస్థితిని మెరుగుపరచడానికి పూనుకుంది. వెనుకబడిన పరిస్థితి తొలగిపోతేనే సోషలిస్టు సమాజ నిర్మాణానికి వీలవుతుంది. అని సహకార శాఖామంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు యీ నెల 20 తేదీ సాయంత్రం హోమియోపతి మెడికల్ కాలేజి ఆవరణలో జరిగిన రాజమండ్రి తాలూకా కల్లుగీత కార్మికసంఘ మహాసభలో మాట్లాడుతూ అన్నారు

సభకు జిల్లా గీత కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ దొమ్మేటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు శ్రీ కడుపూడి ప్రభాకరరావు మహాసభను ప్రారంభిస్తూ గీత కార్మికులు ఎదుర్కొనే సమస్యలను వివరించారు.

శ్రీ కొండేటి రామచంద్రరావు స్వాగతం చెప్పారు.

తాలూకా కల్లుగీత కార్మిక సంఘ పట్టణగౌడశెట్టిబలిజసంఘాలతరఫునమంత్రికి శ్రీ మార్గాని రామకృష్ణ మెమొరాండం సమర్పిస్తూ సొసైటీలలో చేరిన గ్రామాలన్నిటిలోను కలు అమ్ముకోనివ్వాలని, ఈత, తాడి చెట్లకి యింత కల్లుమాత్రమే గీయాలనే నిబంధనను తొలగించాలని, రైతుకే చెట్ల పన్ను స్వయంగా కట్టుకొనే విధానం ఏర్పరచాలని, ప్రతి సంవత్సరం పెంచుతున్న 5 శాతం రెంటల్సుపై పన్ను రద్దుపరచాలని ఈవృత్తిదారులకు యిండ్లస్థలాలు,వ్యవసాయ భూములు యిచ్చి వివిధ రకాల విద్యాసావకాశాలు, వ్యక్తిగత హామీలపై రుణసౌకర్యాలు కలిగించాలని కోరారు.

శ్రీయుతులు ఎం. వి. ఎస్. ప్రసాదరావు ఎం. ఎల్. ఎ, చల్లా అప్పారావు, మేడూరి సత్యనారాయణ, డా॥ వై. సన్యాసిరావు, ఎన్. వి. చౌదరి, వల్లు సూర్యనారాయణ, వి. అర్. వి. శ్రీరామారావు అడ్వొకేటు, గీత కార్మికులు ఎదుర్కొనే సమస్యలపై మాట్లాడి ప్రభుత్వం తక్షణ పరిష్కారానికి పూనుకోవాలన్నారు.

తమిళనాడులో పాలనా యంత్రాంగం ప్రక్షాళన

ప్రజల సహకారానికి విజ్ఞప్తి

కోయంబత్తూరు, నవంబర్ 25

తమిళనాడులో పరిపాలనా యంత్రాంగాన్ని పరిశుభ్రం చేయడానికి ప్రభుత్వంతో కాంగ్రెసువాదులు సహకరించాలని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ పిలుపు యిచ్చారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ వ్యక్తుల ప్రయోజనాలకై అధికారులను కలుసుకోనడం విరమించాలని డి యం కె. కార్యకర్తలు ఆ తప్పు చేయడంద్వారా పాలనాయంత్రాంగాన్ని చెడగొట్టారని ఆయన అన్నారు.

అవినీతిపాలైన డి యం. కె. మంత్రివర్గాన్ని తొలగించడం జరిగిందని తెలిపారు.

ఈ విషయంలో కాంగ్రెసు కార్యకర్తలు జాగ్రత్త వహించాలని, అయితే పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెసు కార్యకర్తలు పూనుకోవాల్సి వుందని అన్నారు.

అవినీతికర శక్తులను గుర్తించడానికి గ్రామ, తాలూకా స్థాయిల్లో చిత్తశుద్ధి కలిగిన యువకులతో నిఘా కమిటీలను ఏర్పరచాలని ఆయన సూచించారు.

మాజీ డి. యం. కె. ప్రభుత్వం అవినీతిని వ్యవస్థాగతం చేసిందని, ఖజానాను దివాళాతీయించి, రాష్ట్ర పురోగతిని వెనక్కు మళ్ళించిందని అన్నారు.

కనుక ఈ లోపాలను సరిదిద్దవలసిన బాధ్యత కాంగ్రెసుమీద వుందని, తద్వారా ప్రజల హృదయాల్లో విశ్వాసాన్ని నెలకొల్పాల్సి వుందని ఆయన అన్నారు.

అవినీతిని క్రిందినుండి గాక పై నుండి తొలగించాలని ఆయన తెలిపారు. కనుక ప్రభుత్వం ప్రస్తుతం అవినీతికర శక్తులను తొలగించడం పై నుండి ప్రారంభించడంలో నిమగ్నమై వుందని తెలిపారు.

వేరుశనగనూనె సప్లైకి పౌరసరఫరా సంస్థ ఖమ్మంశాఖ సంకల్పం

ఖమ్మం, నవంబరు 25

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపౌరసరఫరా సంస్థ, ఖమ్మంలోవున్న తమ శాఖద్వారా మార్కెట్టులో వేరుశనగ కాయ ఖరీదు చేస్తున్నది. అకాయను "టాకా" ఖమ్మం వారినుండి లీజుకు తీసుకొనబడిన మిల్లులో వర్కా చేయించి నూనె తీస్తున్నది. ప్రస్తుతం యీ కార్పొరేషన్ తాము తయారుచేసిన వేరుశనగ నూనెను, సూపర్‌బజార్‌లు, యితర సహకార వినిమయదారుల సంస్థలకు సరఫరా చేయటానికి సంకల్పించింది.

ఇప్పటివరకు కొత్తగూడెంలోని సింగరేణి కాలరీ సూపరు బజారు వారికి, గిరిజన కార్పొరేషన్ వారికి మరియు ఇతర సహకార డిపోలకు నూనె సప్లయి చేయబడుచున్నది ఇదికాక కందిపప్పు, మరియు పెసరపప్పుకూడ సప్లయిచేయబడుచున్నది.

ఇకమీదట రాష్ట్రంలోని అన్ని సహకార సంస్థలూ మరియు,సూపర్ బజార్ లకు వలయు నిత్యావసర వస్తువులు పెద్దఎత్తున అందచేయుటకు తగు చర్యలు గైకొనబడుచున్నవి.

శ్రీ కృష్ణంరాజుకు సన్మానం

హైదరాబాదు, నవంబరు 25

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలలో భాగంగా ఈనెల 11 న తిరుపతిలో కళానికేతన్ ఆధ్వర్యాన జరిగిన రాయలసీమ సాంస్కృతిక ఉత్సవాలలో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సహాయ కార్యదర్శి శ్రీ టి. కృష్ణంరాజును సన్మానించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ యం. శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

బడిగంటల తగ్గింపుపై వివిధ స్థాయిల్లో చర్చల తర్వాత నిర్ణయం

ఉపాధ్యాయ నాయకులకు విద్యామంత్రి హామీ

విజయవాడ, నవంబరు 26

పాఠశాలలో పని దినాలు, పని గంటల తగ్గింపుపై వివిధ స్థాయిలలో సంప్రదింపుల అనంతరం నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నిన్న ఇక్కడ తెలియచేశారు.

అస్సాంనుండి తిరిగి వస్తూ గెస్టుహౌస్‌లో విడిదిచేసిన శ్రీ మండలి వెంకటకృష్ణారావును ప్రదేశ్ టీచర్సు యూనియన్ తరపున శ్రీ శ్రీరామమూర్తి, శ్రీ యం. నారాయణరావు, ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ తరపున శ్రీ డి. సత్యనారాయణరాజు, శ్రీ పి.వి. సుబ్బారావులు కలుసుకుని యీ సమస్యపై చర్చించారు.

విద్యా స్థాయిని పెంపు చేయటం, విద్యార్థుల విద్యార్జన దృష్ట్యా పని గంటలు, దినాలు తగ్గించవలసిన అవసరాన్ని మంత్రి దృష్టికి ప్రతినిధివర్గం తీసుకొచ్చింది. విద్యాశాఖకు సంబంధించిన శాసన సభ్యుల సంప్రదింపుల కమిటీలోయీ విషయమై చర్చించిన తర్వాత ఉపాధ్యాయసంఘాలతోమాట్లాడ, విద్యాశాఖాధికారులతో కలసి ఈ సమస్యను పరిశీలించిన మీదట ఒక నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని శ్రీ మండలి తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలకు యీ పెంపుదల వర్తింప చేయాలని ప్రభుత్వం మొదటిలో భావించలేదని, అందువల్ల వాటిని ఈ పెంపుదలనుండి మినహాయించేవిషయం ప్రభుత్వ ఆలోచనలో వున్నదని మాత్రమే తాను ప్రస్తుతం చెప్పగలనని అయనన్నారు. అయితే 7,8,9,10 తరగతులకు సంబంధించి వెనుకబడిన విద్యార్థులకు సూపర్వైజరీస్టడీ వుండాలనేది విద్యాశాఖ అభిప్రాయం. దీనికి సంబంధించిన పాఠశాలల పనిదినాల పెంపు అమలు, రెండవ శనివారం శెలవు పునరుద్ధరణచేస్తే ఎలా వుంటుందనే అంశంతోపాటు వివిధ అంశాలను ఆలోచించవలసి వుంటుందని శ్రీ కృష్ణారావు అన్నారు.

పాఠశాల పని దినాలు, గంటలు పెంచినందువలన విద్యావిషయకంగాను, పరిపాలనా రీత్యాను అనేక కొత్త సమస్యలు ఏర్పడ్డాయని. అనుకొన్న ఫలితాలకు బదులు, వ్యతిరేక ఫలితాలు కలుగుతున్నాయని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మంత్రికి చెప్పారు. చిన్నవయస్కులయిన బాలబాలికలకు ప్రతిరోజూ సాయంత్రం జరిగే "సూపర్వైజరీ స్టడీ" అలసటను పెంచుతూ, మెదడును మొద్దు పర్చుతున్నదని ప్రతినిధివర్గం వివరించింది. అందువలన పూర్వపు పద్ధతినే ప్రవేశ పెట్టాలని కోరింది.

గ్రామీణ ప్రాంతాలలో పొరుగుగ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు, అలాగే సిటీ బస్సులలో వచ్చి పట్టణాలలోని విద్యార్థులకు పనిగంటలు పెంపు తీవ్ర అసౌకర్యాన్ని కలుగజేస్తున్నదని, దీనివలన పాఠశాలలో ఏర్పడిన తీవ్రఅసంతృప్తిని తొలగించవలసిన అవసరం వున్నదని ప్రతినిధివర్గం తెలియజేసింది.

పాఠశాల ప్రధానోపాధ్యాయుని అజమాయిషీలో ఉదయం, సాయంత్రం అరు పాఠ్యాంశాలలో ఉపాధ్యాయులచే ట్యూషన్ చెప్పించే పథకాన్ని శ్రీ యం. వి. రాజగోపాల్ లోగడ రూపొందించారని, యీ పథకాన్నిఉపాధ్యాయులసంఘాలతోడ్పాటుతో తల్లిదండ్రుల, విద్యార్థుల సహకారంతో అమలు పరిచే విషయాన్ని విద్యాశాఖ ఆలోచించవలసిన సమయం ఏర్పడిందని ప్రతినిధివర్గం తెలిపింది. ఈ పథకం ప్రకారం కొంత పారితోషికాన్ని ఉపాధ్యాయులకు యివ్వవలసి వుంటుంది.

కనీస కూలిరేట్ల అమలుకు కృషి

ముమ్మిడివరం ఏరియాలో

ముమ్మిడివరం, నవంబరు 25

తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం ఏరియాలో కనీస కూలిరేట్లు అమలు జరిపించుకునేందుకు దీక్షతో కృషి సాగిస్తున్నారు. వివిధ గ్రామాలలో వ్యవసాయ కార్మికుల సమావేశాలు జరిగాయి.

ఈనెల 11 న చింతలపూడిలో జరిగిన వ్యవసాయ కార్మిక సమావేశంలో శ్రీ నక్కా వెర్రియ్య, కె. కృష్ణారావులు కనీస కూలిరేట్ల అమలు జరిపించుకోవలసిన ఆవశ్యకతను వివరించారు.

12 వ తేదీన వల్లిపాలెం, రాజపాలెం గ్రామాలకు చెందిన వ్యవసాయ కార్మికుల సమావేశం శ్రీ డి. సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. శ్రీ వి. సత్యనారాయణ, శ్రీ యన్. వెర్రియ్యలు ప్రసంగిస్తూ సంఘ నిర్మాణాన్ని పటిష్టవంతం చేసుకొని కనీస కూలిరేట్లను అమలు జరిపించుకోవలసిందిగా ఉద్బోధించారు. 150 మంది హాజరైన ఈ సమావేశంలో ప్రాంతీయ కమిటీని ఏర్పరచటం జరిగింది.

బాలయోగిగుడి ఏరియా వ్యవసాయ కార్మికుల సమావేశంలో శ్రీ యస్. సత్యనారాయణ, యం. నారాయణమూర్తి ప్రసంగిస్తూ కనీస రేట్ల సాధనకు ఉద్యమించవలసిందిగా కోరారు.

అన్నమాచార్య ముఖద్వారం

తాళ్ళపాక గ్రామంలో

హైదరాబాదు, నవంబర్ 25

ప్రముఖ వాగ్గేయకారులు శ్రీ అన్నమాచార్య పేరిట ఆయన జన్మస్థలం తాళ్ళపాక గ్రామంలో నిర్మించిన అన్నమాచార్య ముఖద్వారానికి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం వి. కృష్ణారావు యిటీవల ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ అన్నమాచార్య రచనలను గురించి విస్తృత ప్రచారం సాగించాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం, అకాడమీలు ముఖ్యంగా టి. టి. డి. బోర్డు కృషి సల్పాలని, తాళ్ళపాకలో ప్రతి సంవత్సరం అన్నమాచార్య జయంతి ఉత్సవాలను నిర్వహించాలని కోరారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ బి. కృష్ణంరాజు అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ పి. యర్. సంజీవరెడ్డి శాసనసభ్యురాలు శ్రీమతి ప్రభావతమ్మకూడా ప్రసంగించారు.

శ్రీ వి. లక్ష్మణ స్వాగతం పలుకగా, శ్రీ బోలా వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు.

చిత్తూరులో రాష్ట్ర సంగీత ఉత్సవాలు

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ డిసెంబరు 16 నుండి 18 వరకు చిత్తూరు రామవిలాస సభ సహకారంతో రాష్ట్ర సంగీత ఉత్సవాలను నిర్వహిస్తున్నది.

ఈఉత్సవంలో ప్రముఖ సంగీత విద్వాంసులు పాల్గొనసున్నారు. ఈ సందర్భంగా ఒక గోష్ఠిగూడా నిర్వహించటం జరుగుతుంది. శ్రీ బాలమురళీకృష్ణకు ఈ గోష్ఠిలో గాన కళాప్రపూర్ణ బిరుదు ప్రదానం చేయబడుతుంది.

బొగ్గుగని కార్మికుల జీవన పరిస్థితుల మెరుగుకు చర్యలు

మార్గెంటా(అస్సాం), నవంబరు 26

బొగ్గుగని కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపరచడానికి త్వరలో విద్య, గృహ, నీటి, క్రీడా, వైద్య తదితర సౌకర్యాలు కల్పించబడతాయి.

గనుల కార్మికుల పరిస్థితిని ప్రత్యక్షంగా చూచుటకు దేశంలోని ఈశాన్య ప్రాంతమైన అస్సాం, బర్మా సరిహద్దులలో రెండురోజుల పాటు పర్యటించిన కేంద్ర ఇంధన శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ పై విషయాన్ని తెలిపారు.

అస్సాం సహజ వనరులను అధికంగా వినియోగంలోకి తేవడానికి మేనేజిమెంటు, కార్మికులమధ్య సమన్వయ పద్ధతి ఒక్క బొగ్గు గనుల విషయంలో నే గాకుండా తేయాకు, నూనె, అటవీ తదితరాల విషయంలో కూడా వుండాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలో బొగ్గు వినియోగదారులసంఖ్య తగినంతగా లేకపోవటం ఈశాన్య ప్రాంత బొగ్గు గనులలో ఉత్పత్తిని పెంచటానికి ఆటంకంగా వుందని అయన అన్నారు. దీనిని అధిగమించుటకు ఎక్కువగా పరిశ్రమలు పెట్టాలని, ప్రస్తుతం వున్న పరిశ్రమలు ఇంధనంగా బొగ్గును వినియోగించేటట్లు ప్రోత్సహించాల్సి వుందని అన్నారు.

అస్సాం బొగ్గు. సిమెంటు పరిశ్రమకు ఇటుకలు కాల్చడానికి అందుబాటులోవుందని అందుచేత స్థానిక పరిశ్రమలు ఎక్కువగా స్థానిక బొగ్గును వినియోగించేటట్లు చూడాలని అన్నారు.

అస్సాంలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో ఎక్కువ శాతం గంధకం వుండటం చేత పూర్తిగా వినియోగించుకోవటానికి ఆటంకంగా వుందని, ఈ ఇబ్బందిని అధిగమించుటకు సాంకేతికపరమైన పరిశోధన జరపాలని ఆయన కోరారు

బీహార్‌లో గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు

పాట్నా, నవంబరు 25

5 వ ప్రణాళికలో వచ్చే రెండు సంవత్సరాలలో గిరిజన ప్రాంతాలలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను రూపొందించటంలో బీహారు ప్రభుత్వం స్థానిక ప్రజలను సంప్రదించటానికి నిర్ణయించింది.

గిరిజన ప్రాంతాలకు సంబంధించిన రు. 224 కోట్ల ఉప ప్రణాళికను ప్రారంభించడంలో ప్రాధాన్యతపై చేపట్టనున్న సమగ్ర గిరిజన అభివృద్ధి పథకాల క్రింద ఆయా ప్రాంతాలలోని వనరులు, అవకాశాలను ప్రాజెక్టు అధికారుల సహాయంతో ఫీల్డు ఆఫీసర్లు అధ్యయనం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఇప్పటికే 14 ప్రాజెక్టు నివేదికల్లో 10 నివేదికలు వివిధ సంస్థలకు చెందిన సాంఘిక శాస్త్ర నిపుణులు సిద్ధం చేశారు

ఈ ఉప ప్రణాళికకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రు 14.05 కోట్లు కేటాయింపుకు ప్రతిపాదన జరిగింది. ఇందులో రాష్ట్ర ప్రణాళికనుండి రు. 38 62 కోట్లు, కేంద్రం నుంచి ప్రత్యేక సహాయం క్రింద అందే రు 5 43 కోట్లు వుంది.

ఉప ప్రణాళిక ప్రాంతంలో కొన్ని పెద్ద పరిశ్రమల ఏర్పాటును గుర్తించడం జరిగినప్పటికి, ప్రధానంగా వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

కొచ్చిన్, నవంబరు 26

1975-76 సంవత్సరంలో భారతదేశం సుగంధ ద్రవ్యాల ఎగుమతివల్ల రు. 70 కోట్ల విదేశీ మారకద్రవ్యం ఆర్జించింది.

పర్గి తాలూకా వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నిక

పర్గి, నవంబరు 26

హైద్రాబాద్‌జిల్లా పర్గి తాలూకా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శ్రీ కె వి. సుదర్శన్- డిప్యూటీ చైర్మన్‌గా శ్రీ ఆలూరు నర్సింలు ఎన్నుకోబడ్డారు.

పర్గి తాలూకాలో నూతనంగా ఏర్పాటు చేసిన గంజ్‌కి సంబంధించి ప్రభుత్వం నామినేట్ చేసిన సభ్యుల సమ్మతితో యీ ఎన్నికలు జరిగాయి.

స్థానిక శాసనసభ్యులు శ్రీ కె రాఘరెడ్డి వర్గానికి చెందిన శ్రీ వార్ల నర్సింలు, కాంగ్రెసు అభివృద్ధికాముకులకు చెందిన అభ్యర్థి శ్రీ కె వి. సుదర్శన్‌కుమధ్య పోటీజరిగింది. కమ్యూనిస్టుపార్టీ శ్రీసుదర్శన్‌నుబలపర్చింది.

తడికలపూడిలో స్టేట్‌బ్యాంకు బ్రాంచి

ఏలూరు, నవంబరు 26

రైతుల కడగండ్లు హృదయవిదారకంగా వున్నాయని, వారిని రక్షించగలిగింది పంటల భీమా పథకమేనని, తడికపూడిలో ఈనెల 19న జరిగిన స్టేట్‌బ్యాంకు బ్రాంచి ప్రారంభోత్సవ సభలో మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు అన్నారు.

రైతులు విద్యార్థులు, గ్రామస్తులు బ్యాంకు అభివృద్ధికి తోడ్పడుతూ, వారిచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు.

గ్రామస్తులు, రైతులు, కొంతమొత్తాన్ని బ్యాంకులో డిపాజిట్ చేశారు.

దీనికై శ్రద్ధ వహించిన స్టేటుబ్యాంకు ఏలూరు బ్రాంచి మేనేజరు శ్రీ డి. వి. నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాంకులో డిపాజిట్లువేసి, వ్యవసాయ వసూలకు రుణాలు తీసుకోవలసిందని శ్రీ నారాయణ కోరారు.

ఈ బ్రాంచి మేనేజరు శ్రీ విజయకుమార్ వందన సమర్పణ చేశారు.

ఏలూరులో హైదరాబాద్ స్టేట్ బ్యాంకు బ్రాంచి

ప్రధాని జన్మదినోత్సవం సందర్భంగా ఏలూరులో ఈనెల 19న స్టేట్‌బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ 337వ బ్రాంచి జిల్లా కలెక్టర్ శ్రీ జి. కె. రెడ్డిచే ప్రారంభోత్సవం చేయబడింది.

రీజినల్ మేనేజర్ శ్రీ వై. మాధవరావు స్వాగతం చెప్పారు. బ్రాంచి మేనేజరు శ్రీ వై. యస్. మూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

ఏలూరు పట్టణషాపు ఎంప్లాయీస్ జనరల్ బాడీ

ఏలూరు పట్టణ షాపు ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశం యిటీవల జరిగింది.

రాష్ట్ర నాయకులు శ్రీ పి. వాసుదేవరావు పర్యటన సందర్భంగా యీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశానికి శ్రీ ఎన్. వి. రాఘవులు అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు తదవర్తి రామారావు, మేకా మల్లిఖార్జున రావు, యిందూరి కోటేశ్వరరావు, మద్యాహ్నపు కృష్ణమూర్తి గుమాస్తాల జీవన పరిస్థితులు, సమస్యలపై మాట్లాడారు.

6 మాసాలు పనిచేసిన షాపు గుమస్తాను పనినుండి తీసివేసినట్లయితే య[illegible] గ్రాట్యుటీ యిప్పించాలని, కమీషన్ వ్యాపార సంస్థలలో పనిచేసే వారికి కనీస వేతనం నిర్ణయించాలని, గుమస్తాలకు నివేశన స్థలాలు మంజూరుచేసి, గృహ నిర్మాణానికై ఋణాలిప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. (వి.వి.)


స్టేషన్ దగ్గరైనా- దూరమైనా, మీడియం-వేవ్‌గాని, షార్ట్‌వేవ్‌గాని స్పష్టముగా దృఢముగా వినుటకు కొత్త మీడియంవేవ్ బ్యాండ్ విభజనగలిగిన 3 బ్యాండ్ల 7 ట్రాన్సిస్టర్లు గల
ఎల్లోరా
ట్రాన్సిస్టర్
పైలెట్ డీలక్స్
రు 147/- పన్నులతో సహా
Ellora Pilot Deluxe
ఎల్లోరా
ట్రాన్సిస్టర్లు మీ సొమ్మును ఆదా చేయును........
KRISHNA-



రేడియో

ఆదివారం - నవంబరు 28

శక 1898 *** మార్గశిర 7

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని; 6-10 భక్తిరంజని; 7-15 జానపదగేయాలు; 7.40 చిత్రసీమ; 8-30 ఎమ్. ఎల్. వసంతకుమారి గానం; 9-30 నగరవాణి, 9-45 ఈ మాసపు పాట. 9-50 చిత్రసీమ. ప్రసార సమాప్తి.

ప్రసారము II

12-00 వాతావరణ సూచన, 1-00 చిత్రసీమ. 2-10 బాలవినోదం 3-00 నాటకం, 4-00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5-30 లలిత సంగీతం; 5-45 టి. వి. సుబ్రహ్మణ్యం శాస్త్రి గానం; 6-55 మాటా-మంచీ. 7-15 ఇల్లు - వాకిలి; 8 00 మీరు కోరిన పాటలు, 8-40 వాద్యగోష్టి 12-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, దేశభక్తిగేయం; 6-15 భక్తిరంజని; 7-15 జానపదగేయాలు; 8-30 బొమ్మరిల్లు, 1-00 చిత్రతరంగిణి. 3-10 సిరికాకొలను చిన్నది- నాటకం; 4-10 ప్రసార సమాప్తి.

ప్రసారము II

5-30 ఎమ్. చంద్రశేఖరన్: వయులిన్, 5-45 హిందిపాఠం, 6-05 పొన్నా-పొడగ, 6-30 యువవాణి; 8-00 సరస వినోదిని 8.15 చైతన్య రథం, 8-30 వాద్యబృందం 9-15 అమరవాణి. 12-00 ప్రసారసమాప్తి.

మార్కెట్ ధరలు

విజయవాడ, నవంబరు 26

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 25-11-76 నాటి టోకు ధరలు (క్వింటాల్‌నకు పంచి ఖర్చులు, పన్నులు మినహా)

ధాన్యం		
	మసూరి	అక్కుళ్ళు
విజయవాడ	108-00	93-33
బియ్యం		
విజయవాడ	184-00	173-00
అపరాలు		
	కందులు	మినుములు
విజయవాడ	180-00	237-00
రాజమండ్రి	180-00	240-00
	పెసలు	శనగలు
విజయవాడ	142-00	150-00
రాజమండ్రి	140-00	—
వేరుశనగ		
	పప్పు	నూనె
విజయవాడ	—	725-00
నంద్యాల	305-00	680-00
ధనియాలు		
విజయవాడ		850-00
పసుపు		
	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	427-50	376-50
చింతపండు		
	1వ రకం	2వ రకం
విజయవాడ	465-00	410-00
కొబ్బరికాయలు		
(1000)	కొత్తవి	పాతవి
విజయవాడ	850-00	950-00

UPSC Advt. No. 48

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1 One Res Offcr (Elect Engg), Planning Commission *(Post temp & resvd for SC)* Pay Rs. 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 35 yrs EQ Deg in Elect Engg or eqv 3 yrs exp in handling problems relating to planning and/or design of power systems, power generation, transmission and distribution

2 One SSO-II, Armed Forces Medical College, Pune, Def Min *(Post temp, likely to continue indef & be made pmt eventually)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Pref below 30 yrs EQ. II Cl Master's Deg in Pharmacy, Pharmacology or Pharmacognosy or eqv 2 yrs professional or teaching exp

3. One Data Processing Offcr, DAVP, I & B Min *(Post temp, likely to continue indef)* Pay Rs 550-25-750-EB-30-900 Age Not exceeding 30 yrs EQ (i) Master s Deg in Statistics or in Maths or Economics or Commerce (with Statistics as a subject) or eqv. *Or* Deg with Maths or Statistics or Economics as a subject & post-grad Dip in Statistics awarded after 2 yrs trg in a recog Instn or eqv (ii) 2 yrs exp in Data Processing Work or Card Tabulation System incl design & implementing programmes for unit record equipment

4 One Sr Tech Asstt (Shipping), Agri & Irrig Min *(Post temp, likely to continue indef) (Resvd for SC, failing unresvd).* Pay Rs 550-25-750-EB-30-900. Age Not exceeding 30 yrs EQ Deg or eqv. 3 yrs exp in work relating to shipping, incl exp of chartering ships

5 Eight Sr Tech Asstts, Deptt of Company Affairs, Law Min *(Posts temp, likely to continue indef) (2 posts resvd for ST)* Pay Rs 550-25-750-EB-30-900 Age Not exceeding 30 yrs EQ *Chartered Accountant Or* M Com Deg (2nd Cl) or eqv *Or* B Com Deg (2nd Cl) & a Law Deg or eqv

6 Three Scientific Asstts (Chemical), National Test House, Supply & Rehab Min *(Posts pmt, apptt on temp basis)* Pay Rs 550-25-750-EB-30-900 Age Not exceeding 30 yrs EQ Master's Deg in Chemistry (Pure or Applied or Indstrl) or Deg in Chemical Engg or Chemical Tech or eqv

7 One Dy Asstt Dir Genl (BCG & V), DGHS, Health & F P. Min *(Post temp, likely to continue indef)* Pay Rs 1100-50-1500-EB-60-1800 plus NPA at the following rates 1 to 3 stages Rs 300, 4 to 6 stages Rs 350 7 to 9 stages Rs 400, 10 to 12 stages Rs 450, 13 to 14 stages Rs 500 p m Age Not exceeding 45 yrs EQ (i) A recog medical qual (ii) Post-grad quals in Pathology/Bacteriology/Microbiology viz M D (Path) M D (Path & Bact), M Sc. (Path), M Sc (Path & Bact), Ph D (Path & Bact), D Sc (Path & Bact), M D (Microb), M Sc. (Bact), Ph D (Microb), M Sc (Micro), D C P , D P B , D (Bact) or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality for post-grad Deg holders, and 5 yrs work in respon position connected with the speciality for post-grad Dip holders

8 One Dy Asstt Dir Genl (CH), DGHS, Health & F P Min *(Post temp, likely to continue indef & resvd for SC)* Pay & NPA Same as in item 7 above Age Not exceeding 50 yrs. EQ (i) A recog medical qual (ii) Post-grad quals in Public Health, i e M D with Public Health D Sc (Public Health), Dr P H , M P H , D.P H , D T M & H , L P H D I H , D T M or eqv (iii) 3 yrs work in respon position connected with the speciality for post-grad Deg holders & 5 yrs work in respon position connected with the speciality for post-grad Dip holders

9 Two Dy Superintending Archaeological Chemists, Archaeological Survey of India, Education & S W. Min *(Posts temp likely to continue indef) (1 post resvd for SC)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 35 yrs EQ II Cl Master s Deg in Physical/Inorganic Chemistry or eqv 3 yrs exp in the analysis of alloys, silicate & mortars & knowledge of insecticides, fumigants & plastics

10 One Jr Extension Methods Offcr, Dte of Plant Protection, Quarantine & Storage, Agri & Irrig Min *(Post temp, likely to continue on long term basis) (Resvd for ST)* Pay Rs. 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 40 yrs EQ Master's Deg in Agril Extension/Extension Education 3 yrs pract exp in preparation of extension teaching & communication materials with particula ref to Plant Protection

11 One Chief Inspector (Workshop), Extension Education Instt, Nilokheri, Agri & Irrig Min. *(Post pmt, apptt on temp basis) (Resvd for SC)* Pay Rs 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 Age Not exceeding 35 yrs EQ Deg in Agril Engg 2 yrs pract exp in the use, repair & mnfctr of small Agril implements & tools

12 Three Demonstration Offcrs/Sr Tech Asstts, Agri & Irrig Min *(Posts temp, likely to continue indef) (1 post resvd for SC)* Pay Rs 550-25-750-EB-30-900 Age Not exceeding 30 yrs EQ (i) Deg in Sc with Chemistry or Biochemistry or Nutrition or Home Sc or Physiology as one of the subjects or Deg in Agri or Food or Fruit Tech or eqv (ii) 3 yrs res or pract exp in Food Processing or Food Tech or exp in field & extension work relating to Nutrition, Fruit & Vegetable Preservation etc

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS FOR THE ABOVE POSTS IN UPSC OFFICE 27 12 1976 (10 1 1977 for candidates abroad, Andaman & Nicobar Islands & Lakshadweep)

★ For application forms, write Secretary, Union Public Service Commission, New Delhi-110011, with unstamped self-addressed envelope (23×10 cm) giving name of post, item & Advt No Application forms can also be obtained across the counter from (a) University Employment Bureaux, (b) Secretaries, State Public Service Commissions, (c) Officers of Union Territories of Andaman & Nicobar Islands, Port Blair Govt of Mizoram, Aizawl, Govt of Pondicherry, Pondicherry, Govt of Goa, Daman & Diu, Panaji, Asstt Employment Officer, Lakshadweep, Kavaratti, Arunachal Pradesh Administration Itanagar and (d) Station Directors, All India Radio, Simla, Leh, Port Blair Kohima Imphal, Agartala, Aizawl Passighat, Tezu, Tawang Silchar Jeypore, Panaji, Gauhati and Calicut These are also available at the Reception Counter of the U P S C

★ Age on 27 12 1976 (age concession for displaced persons SC, ST & Govt servants unless stated otherwise)

★ Qualifications relaxable for the above posts at Commission's discretion

★ Higher initial pay may be given according to qualifications

★ Fee in Indian Postal Orders for Rs 8 (Rs 2 for SC & ST) to be enclosed with application duly filled in Candidates abroad pay fee to Indian Embassy The fee should in no case be enclosed with request for application forms

ABBREVIATIONS **SC—Scheduled Castes ST—Scheduled Tribes, Resvd—Reserved EQ—Essential Qualifications**

NATIONAL DEFENCE ACADEMY EXAMINATION, MAY 1977

TO BE HELD FROM 24TH MAY, 1977

Admission requirements (a) *Age limits etc* —Unmarried male candidates born after 1st July, 1959 and before 2nd January 1962 only eligible (b) *Educational Qualifications*—Higher Secondary Examination or equivalent Candidates who have passed the 11th Class examination under the 10+2 pattern of School education are also eligible Details and forms obtainable from Secretary on payment of Rs 2 either by Money Order or by Crossed Indian Postal Orders payable to Secretary, Union Public Service Commission, at New Delhi General Post Office or cash payment at Union Public Service Commission counter *Requests for supply of application forms etc by post* must reach the office of the Commission before 10th January 1977 The forms may be had personally from the counter in the Commission's Office upto 17th January 1977 Forms also obtainable free from Army, Air Force and Naval authorities *Closing date* 17th January, 1977 (31st January, 1977 for candidates abroad)

COMBINED DEFENCE SERVICES EXAMINATION, MAY 1977

TO BE HELD FROM 5TH MAY, 1977

Notified on 13th November 1976
Closing date 3rd January 1977 (17th January 1977 for candidates abroad)

Details and forms for the above examination obtainable from Secretary on payment of Rs 2 either by M O or by Crossed Indian Postal Orders payable to Secretary, Union Public Service Commission at *New Delhi General Post Office* or on cash payment at Union Public Service Commission counter Requests for supply of application forms etc *by post* must reach the office of the Commission before 27th December, 1976 The forms may however be had *personally from the counter in the Commission s Office* upto 3rd January, 1977

COMBINED EXAMINATION (1977) FOR RECRUITMENT TO MEDICAL POSTS UNDER THE CENTRAL GOVERNMENT

TO BE HELD ON 18TH FEBRUARY, 1977

Notified on 16th October, 1976

It is clarified that candidates who have already passed the M B B S Examination but have yet to complete the compulsory rotating internship will be educationally eligible for admission to the examination On selection they will be appointed only if they have completed compulsory rotating internship Typed applications should be submitted on plain foolscap paper along with *requisite fee* of Rs 28 (Rs 7 for SC & ST) For details and form of application please see the Commission s Advertisement No 42 PART B published on 16 10 1976 *Closing date* extended to 6th December, 1976 (20th December 1976 for candidates abroad)

davp 560 (37)/76

బాలాజి గ్రూప్ బ్యాంకుచే పూర్తిగా గ్యారంటి చేయబడినవి
GS

మా బాలాజీ గ్రూప్‌లో నేడే చేరండి!

మీ సొమ్ము స్పెషల్ బోనసు క్రింద రు. 200 లతో తిరిగి వచ్చేవరకు లక్షలు గెలవండి!

ONE PRIZE Rs 2,00,000
TWO PRIZE Rs 1,00,000 లేదా రు.50,000 గెలవాలి

స్కీము ఎలా పనిచేస్తుందో చూడండి :

మీరు చెయ్యవలసిందంతా మొదటి నెల రు. 23/- తర్వాత 21 నెలలు రు. 19/- వంతున 23వ నెలలో రు 10/-మాత్రమే చందా చెల్లించడం. వెంటనే మీకు ఒక నెంబరున్న ప్యాసుబుక్కు అందుతుంది. అది స్కీము కాలం 50 నెలలు అమలులోవుంటుంది. మీ పెట్టుబడి రు.432/-మాత్రమే.

ఒక బహుమతి రూపాయులు 200000
రెండు బహుమతులు రూ 100000
ఒక బహుమతి రూ 50,000
రెండు బహుమతి రూ 250000
రెండు బహుమతులు రూ 18000
272 బహుమతులు
రూపాయులు 1000

మొత్తం బహుమతులు	15,00,000
మొత్తం అదనపు బోనసు	16,00,000
మొత్తం అడ్వాన్సు ఋణం	75,00,000
మొత్తం బహుమతుల సంఖ్య	61,000

ఇంకా ఇతర వివరాలకు మీకు చేరువలోని బ్రాంచి ఏజంట్లు—లేదా ఆంధ్రాబ్యాంక్ బ్రాంచీలో ఏదైనా లేదా గుజరాత్ సేవింగ్స్, 5-1-751, బ్యాంకువీధి న్యూ రాజమహల్ హోటల్ ఎదుట, కోఠి, టెలిఫోను 53706. హైదరాబాద్ 500001 ★ 1, గాంధినగర్, బీసెంట్ రోడ్, కోటవారిబిల్డింగ్ విజయవాడ-3 ★ డా. సుబేదార్స్ క్లినిక్ మేడమీద, గాంధి చౌక్, నిజామాబాద్. ★ 46-22-5, స్టేషన్ రోడ్డు, వైజాగ్-4. ★ 1-6-51, మార్కెట్ రోడ్డు, క్లాక్ టవర్ వద్ద, జగత్యాల, కరీంనగర్ జిల్లా.

బ్రాంచీలు

38-39, చంద్రలోక్ బిల్డింగ్, 111, సరోజినీదేవి రోడ్డు, కోరమాండల్ ఎదుట, సికింద్రాబాద్-3 ★ అనంత్ లాడ్జి బిల్డింగ్, హనుమకొండ చౌరస్తా వరంగల్ జిల్లా. ★ 3199, సుభాష్ రోడ్డు సంతోష్ స్వీట్సు ఎదుట, సికిందరాబాద్-3 ★ 3-4-577, బోర్డు ఆఫ్ రెవిన్యూ (ఎక్సైజు) ఎదుట, నారాయణగూడ, హైదరాబాద్-29, ఫోను 34405 ★ 3-8 27, షా బజార్, మహబూబ్‌నగర్ ★ జయప్రద ఏజన్సీ, మెయిన్ రోడ్డు, రాజమండ్రి-3. ★ దయాల్ అండ్ కో ఏలూరు, ★ భవానీ ట్రేడర్స్, ట్రంక్ రోడ్డు, నెల్లూరు. ★ హెచ్ ఓ. కల్బాదేవి రోడ్డు, బొంబాయి. 400002.

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : స. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004. R, No. 1138/57